శ్రీ

వసుమతి

(ఐదంకముల నాటకము.

ఇది

షేక్స్పియర్ మహాకవిచే రచియింపఁబడిన

మర్చెంటు ఆఫ్ "వెన్నిసు" నుండి

ఆచంట సూర్యనారాయణ రాజుచే

నాంధ్రీకరింపఁబడెనది.

శ్రీ మనోరమ ముద్రాక్షరశాల

రాజమహేంద్రవరము.

1908.

వెల ౧ అ[illegible]లు.

పీఠిక.

శ్రీమద్భరతఖండమున సంస్కృతభాషలోఁ గొన్ని నాటకములను కావ్యముల
ను రచియించి శాశ్వతకీర్తిఁ జెందిన కాళిదాసువలె హూణదేశమున నాంగ్లేయభాషలోఁ
బెక్కునాటకముల రచియించి యఖండయశస్సాంద్రుఁడగు "షేక్స్పియర్" అను
మహాకవి రచియించిన "మర్చెంట్ ఆఫ్ వెనిస్" అను నాటకమునకు భాషాంతరీకర
ణము సర్వదేశముల విశేషప్రఖ్యాతిఁ గాంచిన యాకవినిగూర్చిగాని, యాతని
పాత్రానుగుణమగు గుణపోషణముగూర్చి గాని, మఱియేవిషయమందుగాని విస్తరించి
వ్రాయఁ బనిలేదు

అత్తిలిగ్రామమందున్న పాఠశాల వేసవికాల విశ్రాంతికై మూయఁబడునప్పుడు బా
లురుసేయు వైశాఖప్రజాసమయమున పురవాసులు వచ్చి గొనెనమందుట యాచార
ముకాఁగా నాన 1894 సం॥ మే నెలలో నట్లు మూయునప్పుడు బాలురచే నేదేని
నొక వినోదము సేయింపఁదలంచి యీనాటకమందలి నాలవయంకము తెలుఁగుబాసకు
మార్చి పురవాసులయెదుట నాడించితిని. నాటకమంతయును మార్చిన బాగుగనుం
డునని పెక్కుమంది యభిప్రాయము నొసఁగుటచేఁ గ్రంథమంతయు భాషాంతరీకరింపఁ
గడంగి యారేఁటనే ముగించితిని.

ఒక భాషలోని నాటకము వేఱొకభాషలోనికిఁ దెచ్చుట దుస్తరముగా, నా
టకమందుపయోగింపఁబడు కథలలోగాని, భాషలోగాని యేమాత్రమైన సంబంధము
లేని హూణభాషతో రచియింపఁబడిన నాటక మాంధ్రభాషలో రచియించుట మ
ఱింత దుర్లభమని యెఱిగియుఁ జిత్తచపలతచే నట్టికార్యము మానినాఁడను. ఆంధ్రభా
షలోనికి మార్చునప్పుడు దేశానుగుణముగ నాచారములు కథలు నెలకొల్పుటయు,
భాషానుగుణముగ నామములు పాత్రముల కుంచుటయును నుత్తమమని తలంచి, బ్రహ్మ॥
రావుబహాదర్ కందుకూరి వీరేశలింగముపంతులుగారు రచించిన కొన్ని తీసికొని కథ
చెప్పవలసినప్పుడు, మన పురాణములలోని సందర్భములకుఁ దగినవియే చెప్పుచు, అట్లు
వీలులేనివి విడుచుచు, నాంధ్రీకరించినాఁడను. ఇంకొకటి. నాంది మననాటకములలో
నున్నది కాని హూణనాటకములలో లేదు. మన దేశాచారములే నంతట నవలంబిం
చునప్పు డిందుమాత్ర మేల మానవలయునని తలంచి నాందిని చేర్చితినే కాని దీనివలన
నాటకమునకు మఱింత వన్నెవచ్చునని కాదు. అట్లు వన్నె వచ్చినదో రాలేదో తెలి
సికొనుటకు చదువరులే ప్రమాణము. కథనుమాత్ర మెచ్చటను మార్పలేదు. క్రిస్టియ
నులకు యూదులకు సరిపడవన్నియు కవి చెప్పగా, హిందువులకు బౌద్ధులకు నట్లిడి ట్లు
మార్చితిని. రెండవయంకములో దండ్రి కుమారులకు గొంచెము వేళాకోళము వ్రాసి
యుండఁగా బావమఱదులకని మార్చితిని. యంకములో వసుమతిని వివాహమాడవచ్చి


న తరుణనయనున్నాఁడు మంపసము లెంచుటలో తానుం గారవుపెట్టె గొఁడలంచి
నీసపుపెట్టె నీసడించుము "ఆమె శవముపైఁ గప్పు బట్ట" లని య[illegible] వచ్చునని, క
విడిచి బట్టలని స్వార్చితిని ఇట్లక్కడక్కడ మార్పులున్నను క[illegible] చెడకుండ నుంచి
న నాకు ప్రాంతభాషలో విశేషప్రజ్ఞ లేకుండుటను, ఈనాటకము నర్థముచేసికొ
నుటలోఁ బెక్కులోపము లుండవచ్చును వాని దెలిపినవారికి వందనము లిడుచు
నిందుండు వ్యాకరణాదిదోషముల మన్నింపఁ బండితోత్తములవేడుచు. నీనాటకక క
ను సంగ్రహముగాఁ దెలిపి యీ పీఠిక ముగింతును.

చార్వాకుఁడును సత్యకీర్తియు ఋణప్రదాతలు. చార్వాకుఁడు కతిపయరతుల
తోఁ బత్రము వ్రాయించుకొని యంతకతినముగానే సొమ్ము జమచేసికొనును. సత్య
కీర్తి పదయాత్రుఁడగుటచే చార్వాకుని వ్యవహారమున కాటంకము కలుగుచుండెను.
అందుచే నుభయులకును వివాద[illegible] సత్యకీర్తి సర్వస్వయోడలనుండి చేత దమ్మిడియైన
లేనిసమయమున నాతని ప్రాణమిత్రుఁడగు చంద్రమౌళి వసుమతిని వివాహమాడఁబో
వ నీతని బదులిమ్మని యడుగగాఁ దనయొద్ద ధనములేమిని చార్వాకునియొద్ద బదులు
చేయవలసివచ్చి మూఁడు నెలలవాయిదా దాటినయెడ సత్యకీర్తి తనగుండెలలో నేరు
మాంసము చార్వాకుఁడు కోసికొనుటకు పత్రము వ్రాసి [illegible] వేలమాడ లప్పుతె[illegible]
కొనెను. గ్రహచారవశమున గడువులోగా నోడలుచేరమి గడువుదాటుటచే నె
యిన నీతని ప్రాణముల గొనఁ జూచు చార్వాకుఁ డెంతసొమ్మయిన గైకొనక మాంసమే
కావలయునని పట్టుపట్టి దావా తెచ్చెను వసుమతి న్యాయవాదివేషముతో నా య[illegible]
నమునకు వచ్చి పత్రమే కావలెనుగాని సొమ్ము వద్దని చార్వాకునిచే ననిపించి ప[illegible]
కారము నెత్తురుచుక్క కారకుండఁ గోసికొమ్మని యుక్తి చెప్ప వాని యభిప్రాయము
సాగనిచ్చినది కాదు. తరువాత సత్యకీర్తి విడుదల చేయబడెను. వసుమతి న్యాయ
వాదిగా నున్నపుడు తనభర్తవద్ది గైకొనిన యుంగరమునడుఁ జమత్కారముగాఁ దగ
వులాడి తుదకు సంతోషముతో తానే న్యాయవాదినని తెల్పెను. సత్యకీర్తియోడలు
ను క్షేమముగా ఏడి రేవుచేరినవి. నాటకము సుఖముగా నంతమయినది. ముఖ్యకథ
యిది. ఈనాటకమును స్నేహముపురస్కరించుకొని నాసహపాఠియు మనోరమపత్రి
కాధిపతియు, ప్రఖ్యాతకవియునగు మహారాజశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహమూర్తిగారు
తమ నాటకముఖమున దీనిఁ బ్రచారించినందున కనేకవందనము లాచరించుచున్నాఁడను.

అరిలి
19[illegible] జూలై

ఇట్లు
ఆచంట సూర్యనారాయణరాజు.

ఈనాటకమున వచ్చు పాత్రములు



పురుషులు.


Antonio సత్యకీర్తి.
Bassanio చంద్రమౌళి—వసుమతీ భర్త.
Gratiano వసంతకుఁడు—చతురికాభర్త.
Salarino హారదత్తుఁడు.
Salanio చారుచిత్తుఁడు.
Lorenzo ప్రభాకరుఁడు—పద్మినీభర్త.
Sholock చార్వాకుఁడు.
Tubal వినయంధరుఁడు.
Launcelot Gobbo గోపాలదాసు.
Old Gobbo కృష్ణదాసు.

స్త్రీలు.



Portia వసుమతి.
Nerissa చతురిక—వసుమతి చెలికత్తె.
Jessica పద్మిని.

కథానుగుణముగా మఱికొందఱు వత్తురు.



శ్రీరస్తు.

వసుమతి.

The Merchant of Venice.

ప్రథమాంకము.

నాంది.

సూత్రధారుఁడు.—

ఉ. శ్రీలఁ జెలంగి నిక్కలుషచిత్తము గల్గి పరోపకారియై
శీలము మైత్రి భూతదయ చెన్నగు భక్తియు సత్యవాక్య స
త్పాలన గల్గు ధన్యునకు భద్రము సంగుచుఁ బ్రోవునిందిరా
లోలుఁడు కేశవుం డఖిలలోక నుతుండిడు మీకు సౌఖ్యముల్. 1

చ. పలువుర రాజనందనులు వశ్యము కాదని చూచుచుండఁగా
నలద్రుపదాత్మజాపరిణయంబునఁ బన్నిన మత్స్యయంత్రమున్
సులువుగ నూడగొట్టిన ఘనుండగు పాండవమధ్యము న్నుతూ
హలమునఁ గాంచు కృష్ణుఁ డనయంబిడు మీకు మస్త సౌఖ్యముల్. 2

తలంచిన కార్యములు భగవంతుని యనుగ్రహమున నే నెఱవేఱవలయును. (సభికులఁ జూచి) పూజ్యులగు సభాసదులారా! మీయందఱితో నేనొక విజ్ఞాపనముఁ జేసికొనుచున్నాను. నేఁటిరాత్రి నీసభాస్థలికిఁ దమ దర్శనముచే వన్నె తెచ్చిన సత్పురుషులగు తమకు వినోదముగా నుండుటకై యేదేనినొక్క నాటకప్రయోగమున కభ్యనుజ్ఞ నీయ వేడెదను. (పుష్పముల సభికులపై వెదజల్లును) (తెరలోధ్వని) (ఇంచుకసేపూరకుండి)

రే. వేఱుగ మాటలచేననుజ్ఞ నీయవలయునా ?

క. వేసములు వచ్చునెపుడం
చాసించుచు నుంట నాట కాలోకనకా
ర్యాసక్తులు మీచూపులె
మీసమ్మతిఁ దెల్పుచుండె మిక్కిలి ప్రీతిన్.

కావున నింక నాలస్యమేల? నటీ! చేయియూరకున్నను నొక్కసారి యిటరమ్ము

(అందెలచప్పుడు వినబడ నటి యొక్కడికో పోవును)

ఏమిది. నాపిలుపు వినియుం జేయు యనూనకొనక కాంబోలు నటి యెచ్చటికో యరుగుచున్నది లేక వినకయుండునా?

క. తొందరపని యుండిన వా
రందఱికిని లేని బధిర మబ్బునుగాదే!
అందెల చప్పుడు వినబడ
సుందరి నాపిలుపు వినియుం జోద్యముగం జనెన్.

ఇంకొకసారి పిలిచెదను—నటీ! యెంతతొందరపనియున్న నొక్కసారి మా విని పొమ్ము.

(నటి ప్రవేశించును)

నటి—ఆర్యపుత్రా! నమస్కారము. చేతిలోఁ గలిపినకుంకుమ యుండుటచే సుభద్రకు బొట్టుపెట్టి చక్కవచ్చితిని. ఆలస్యము మన్నింపుఁడు.

సూత్ర—ఏమీ? సుభద్రకు బొట్టెట్టి? ఏసుభద్ర?

నటి—నేటిరాత్రి సజ్జనోత్తములగు సభికుల కానందము కలుగుటకై నాటక దేని యాడవలయునని నిన్న సెలవిచ్చియు, మఱచితిరా? ఈనాటకమని నిర్ధారణచే వి, హృదయరంజకమగు భారతకథలలో ద్రౌపదీపరిణయమో సుభద్రాపరిణయ చూడఁబోదురని తదనుకూల పాత్రముల సిద్ధపఱచుచుంటిని.

సూత్ర—భారతకథలనే వినిపింపఁ దలంచితివా?

నటి—నాథా!

తే. గీ. కనఁదలంచినఁ గొడుకుఁ గనఁగవలయుఁ
దినఁదలంచిన గారెలఁ దినఁగవలయు
వినఁదలంచిన భారతమునే వినఁగవలయు
ననెడు లోకోక్తి మీ రెప్డు వినఁగ లేదె?

సూత్ర—వింటినిలే. కూఁతులుమాత్రము పుట్టి యల్లుండ్రచే బాధింపఁబడిన వాస్తుచేతను, ఇతర మధురాహారములుగాని, యితర కథలుగాని లేని కాలముల కల్పింపఁబడిన లోకోక్తి.

తే. గీ. విసిగియున్నారు వీరలు వినియువినియు
భారత కథలు రాములవారి కథలు

వినఁదగిన విని పించి వీరి మనసు
లెట్లు రంజిల నేర్తుమే ? యింతి నీవు 6

నటి—ఇపుడు సర్వప్రదేశములకు రాకపోకల కనుకూలముగ మార్గము లేర్పడి యుంటచే, మనదేశమందు రచియింపఁబడిన నాటకము లెక్కడనో యొకచోట వీరలు చూచియే యుందురు. కావున నింక వీరు వినినది కననిది పరదేశనాటక మాడవలయు. పరదేశముల నాటకము లెక్కడ ?

సూత్ర—ఇంతీ ! నీ వేమియు నెఱుంగవు.

చ. తెలివినిఁగల్గువారు మనదేశములోనె యుందురంచు వా
రలె జనులెల్ల మెచ్చఁదగు గ్రంథములన్ రచియింపఁజాలువా
రలనుచు నెంచఁబోకుము ధరన్ తెలి వొక్కరి సొమ్ముకాదు సూ
కలికిరొ ! యెల్లదేశములఁ గ్రాలుచునుంద్రు కవీశపండితుల్. 7

హూణులదేశంబగు శ్వేతద్వీపమందు మనలోఁ గాళిదాసువలె ప్రఖ్యాతిఁగాంచిన "షేక్స్పియర్" అను నొక మహాకవి యెన్నియో నాటకముల హూణభాషను రచియించియుండెను. అందొకటి నేడు ప్రయోగింతమని యభిలాష.

నటి—సరే. తలంచిన పని సుకరముగా నెఱవేఱెడి !

తే. గీ. బదులనెలకొల్పి హూణుల భాష సెప్ప
చున్న వేయికొక్కఁడు నేర్చియుండునేమొ
గాన ఫల మొక్కఁటూడిన మానుకొన్న
నిద్రమానక వీరిట నిలువనేల ? 8

సూత్ర—నటీ. ఆ చిక్కు లేదు. అత్తిలిపురవాసి యగు "ఆనంట సూర్యనారాయణరాజు"చే నాంధ్రభాషలో "వసుమతి" యను పేర వ్రాయఁబడిన తన్మహాకవి రచించిన వెనీసు వర్తకనాటకముఁ బ్రయోగింతము.

నటి—ఆనాటకము క్రొత్తది. ఇప్పుడే ప్రయోగింప నెట్లనువుపడును ?

సూత్ర—భోజ ముఖాంబుజ దర్శనమునఁ గవి ము వచ్చునట్లు గుణగ్రహణప్రవీణులగు నీసజ్జనులఁ గాంచినంతనే మనవారి కా మక్కులు రాకపోవు.

నటి—ఇదివఱకే యాలస్యమైనది. తిరిగి పాత్రములను సిద్ధముచేయు నారంభించిన నీకాలవిలంబన కీ సభవారోర్తురా ?

సూత్ర—ఆ యిబ్బంది లేదు. ఇదివఱకే పాత్రములు సిద్ధమయినవి.

నటి—ధర్మరాజు, అర్జునుఁడు, సుభద్ర మొదలగు కొన్ని ముఖ్యపాత్రములను

కొన్ని చిల్లరవేసములును సిద్ధమయినవి.

సూత్ర—నాటకమారంభించుట కాపాత్రములు చాలును. ఆచారానుసారము గా సకలర్తురాజమని పేరొందిన వసంతఋతు వర్ణన మొనరింపుము.

నటి—సీ. మారుతుండనుదొంగ మావిగుత్తులచేత మంత్రించిపైఁజల్లు మత్తుమందు
కోర్కె లతిశయింపఁ గుసుమంబు దరిఁజేర సరళమైయుండి దాపరుషమగును
మారశాసనమును మన్నించుచు గృహస్థులాటకుఁ జేతురు యాత్నములను
వరపద్మినీప్రభాకరుల చెల్మికి లోకమపహసించుగతి చెట్లలరుఁబూల

తే. గీ. సంతసంబయ్యెడు వసంతసమయ మప్పుడు
వసుమతి ధరించు మార్పానవాలు పెట్టి
సత్యకీర్తినిఁ జెందిన చంద్రమౌళి
కైన శక్యంబుగాకుండు టద్భుతంబు. 9

సూత్ర—ఋతువర్ణనమను మిషను నాడఁబోవు నాటక కథ సూచించితివి. ఇది యే జయసూచకము. ధర్మరాజును సత్యకీర్తిగాను, అర్జునుని చంద్రమౌళిగాను, సుభద్రను వసుమతిగాను రమ్మనుము పొమ్ము.

నటి—నాథా ఒక్కమాట—ధర్మరాజేనాటకములోనయిన శృంగారవీరరసముల జోలికి బోడుగదా—ఈనాట—

సూత్ర—సత్యకీర్తి యా ధర్మరాజే. త్వరగా రప్పింపుము.

(నటి నిష్క్రమించును).

సూత్ర—(చూచి) అదిగో ధర్మరాజువలెలు సత్యకీర్తి మిత్రులతో వచ్చుచున్నాడు. నేఁబోయి కొదువపాత్రములు సిద్ధముచేసెద.

(నిష్క్రమించును).



శ్రీరస్తు.

వసుమతి.

ప్రథమాంకము.

రంగము ౧.

[సత్యకీర్తి—హరదత్తుఁడు—చారుదత్తుఁడు ప్రవేశించుచున్నారు].

సత్య—నిశ్చయముగ నేనేల చింతగానుంటినో తెలియదు.

ఉ. ఇంతటిచింత కేమి కత మేగతి నాకుఁ దటస్థమైనదో
స్వాంతములోన నెట్లు పొడఁబాఱెనో దాని స్వభావమేదియో
యింతయు నే నెఱుంగవలె నెంతొ ప్రయాసముమీఁద గాని యా
వంతయు నన్ను నే నెఱుఁగనంతటి మూఢుఁడనైతి నక్కటా. 1

హర—ఇపుడు నీధ్యానమంతయు సముద్రముపై నడయాడుచున్నది. సముద్రాధిదేవతలో యన నొప్పు నీయోడల వైభవమేమని చెప్పుదును ?

చ. అలలులు గొప్పవారిఁ గని యర్ఘ్యపుమన్ననఁ జూపఁ దవ్వుగాఁ
దొలఁగి నమస్కరించుగతిఁ దోరపుచాపలనొప్పు నీదునా
కలకెదురైన దోనె లాడికంబునవంగి సలాముచేసి వ
ట్లఱెదు వీచికాచయ మహాంబుధిఁ బొర్లుచుండి పోవుచున్. 2

చారు—అయ్యా! నామాట నమ్ముఁడు. నేనే నోడవ్యాపారము చేయుచుంటిని నాధ్యాన మెల్లపుడు సముద్రముమీఁదనే యుండి కనఁబడినచోట్ల గడ్డిపరకపతఁబుచ్చుకొని గాలి యేదిక్కుగా వీచుచున్నదో గ్రహించుచు, దేశపటములలో వులు, రక్షణస్థానములు, మార్గములు మొదలగునవి చూచుచు, భయనిదానమగు ప్రస్థలమును చూచునపుడెంతో విచారమొందుదును.

హర—ఓడవ్యాపారము నేనును చేయుచుంటిని కావున

తే. గీ. వేడిచారు చల్లపడంగ విసరునపుడు
జలధిపైనెట్టి పెనుగాలి సంభవించి

కొండ కేతకీకర్ణికాగ్ర మంటుచు
వణకెదను చలిజ్వరమే వెస వచ్చినట్లు 3

తే. గీ. ఇసుకలోఁ గాయకోనినొక యెంతొ యొఱఁగఁ
గొనవడుముకంటెఁ గ్రిందొచఁ దన సమూఢిఁ
గాంచుటకు వ్రాలె నను నూహ కలుఁగుకతన
నిసుక గడియారమును జూచి నిచ్చగింప. 4

తే. గీ. గుడి శిలామంటపముఁ జూచెఁ గొండతగిలి
యోడ పగిలి పరిమళ వస్తూత్కరంబు
జలము పాలయి పట్టువస్త్రంబులెల్లఁ
గవలికిని గట్టఁబెట్టిన వడుపు తోఁచు 5

ఇంతెందుకు ? క్షణము నిక్షేపము — క్షణము విక్షేపము. ఇట్టనుకొందమని యనుకొంటినా ? అట్టి యుపద్రవమే తటస్థించిన విచారింపవలదునా ? ఇంకఁ జెప్పకుము. నిజముగా సత్యకీర్తి తనసామగ్రికే విచారముగా నున్నాఁడు నే నెఱుఁగుదును.

సత్య — అదికాదు నామాటనమ్ముము.

మ. ఒకచేనొకను నమ్మలేదు మఱి నాకున్నట్టి వాణిజ్య మం
తయు రేవొక్కటె కాదు నాదు ధనమంతం జేర్చి యీయేఁటి వ
ర్తకమందే సరిపుచ్చలేదుగద చింతం గూర్పఁగా లేదు వ
ర్తకమార్గానికి నే గృతజ్ఞుఁడను మద్వాక్యంబుల న్నమ్ముఁడీ. 6

నా సామగ్రికై యావంతయుఁ జింతలేదు

చారు.— అట్లయిన నీకుఁ గామవిచారమే మో.

సత్య — ఛీ, ఛీ.

చారు — కామబాధచేతను కానియెడల నీవు సంతోషముగా లేవు కావున విచారముగా నుంటివని కొనవలయును ఇట్లైనవ్వుచు, త్రుళ్లుచు, సంతోషముగా నున్నపుడు విచారముగా లేవని తలంపవలయును ఆహా! సృష్టిలోఁ జిత్రమగు జనులున్నారుగదా! ద్విముఖుండగు నగ్నిహోత్రసాక్షిగాఁ జెప్పెదను. కొందఱెల్లపుడు కనులమోడ్చి యుపాంగము "ఈఁ" యనఁగానే చిలుకలవలె నోరుతెఱతురు. మఱి కొందఱు మిరపకాయ పలకమూఁజిన వారివలె ముఖములుపెట్టుకొని భీష్ముఁడంతటి వాఁడు మెచ్చుకొను హాస్యమునకైనను చిఱునవ్వుగనైనఁ బలువిప్పరు.

(చంద్రప్రభా, వసంతకుఁడు, ప్రభాకరుఁడు ప్రవేశించుచున్నారు)

చారు.—నీప్రియబంధువగు చంద్రమౌళి, వసంతక ప్రభాకరులతో వచ్చుచున్నాఁడు ఇంక నీకు మంచి సహవాసమున్నది కావున మేము పోయివత్తుము.

హర.—నీప్రియతములగు మిత్రులు రానియెడల నీకు సంతోషము కలుఁగువఱకు నేనే యుండువాఁడను.

సత్య.—నాకు మీరును ప్రియతములే. మీకేదో పనియుండునోపు. దానిని సందు చేసికొని వెళ్లుచున్నారని తలంచెదను.

హర.—ఆర్యులారా! మీకు వందనములు.

చంద్ర.—ఆర్యులారా! మనము తిరిగి యెప్పుడు సంతోషముగాఁ బ్రొద్దుపుత్తము. మీరు బొత్తుగాఁ గ్రొత్తవారగుచున్నారు. అలాగున నుండుట న్యాయమా?

హర.—తీఱికయున్నపుడు దర్శనము జేసెదము.

(హారదత్తుఁడు చారుదత్తుఁడు నిష్క్రమింతురు.)

ప్రభా.—చంద్రమౌళీప్రభూ! మీరు సత్యకీర్తిని గలిసికొంటిరి. కావున నింక మే మిద్దఱముకూడఁ బోయెదము భోజనమున కెక్కడఁ జేరవలయునో మఱువకుఁడు.

చంద్ర.—సరే. మంచిది.

వసం.—సత్యకీర్తీ

తే. గీ. కానుపింతువు స్వస్థతలేనియట్లు
లావరింతువు జనవాక్య మధికముగను
వెరవునన్ కొసరి కొసరి చేరరాదు
దానిలోననె నష్టంబు తెలుచుగలుఁగు.   7

మిత్రమా! నీకుచాల మాఱితివి నమ్ము నామాట.

సత్య.—వసంతకా! లోకము నెట్లు చూడవలయునో యట్లే చూచుచుంటిని

తే. గీ. పెద్ద రంగస్థలంబు పృథ్వీతలంబు
వేషధారులు జనులెల్ల విసువులేక
యెవని కథయెట్టిదైన విన్పింపవలయు
వ్యసనకరమైన కథనాకు వంతువచ్చె.   8

వసం.—అట్లయిన నేను విదూషకుండ నయ్యెదను. నా ముఖము ముడుతలుపడి నను నవ్వనట్టు లౌనదు. చింతను చెంతఁ జేరనీయక పోయిగఁదిని త్రాగితిరిగెదను.

తే. గీ. ఒడల బలముండి జనుఁడూర కుండ నేల
రాతఁ జెక్కిన తాత విగ్రహమువోలె
మేలుకొనియుఁగన్నూసి కామినులు లేని
గోడుపడ నేల చిఱచిఱ లాడుచుండి. 9

సత్యకీర్తీ! నీపయి నాకుం కుప్రేమ కొలఁదిఁ జెప్పుచుంటిని. వినుము- లోకములో గొందఱు నీటినిలకడచేత. బాకుడుపట్టిన చెఱువువలె ముఖవర్ణములు మార్చి లోకులు తమ్ముబుద్ధిమంతులనియు, వివేక మహితులనియు, గాంభీర్యశాలురనియు ననుకొనునట్లు మౌనము బూని ఁమాదృష్టి దివ్యదృష్టి (మేము చెప్పినదే వేదము.) మామాట కెవ్వరెదు రాడరాదని స్వోత్కర్ష ప్రకటించుకొనునట్లుందురు. మౌనము ధరియించి యుందురు కావున నట్టి ఖ్యాతి బడయుదురు కాని గ్రహచారవశమున వారెప్పుడయిన నోఁట తెఱచి మాటలాడిరేని కర్ణకఠోరముగనుండి గుట్టుబయల్పడి వట్టికుంఠలని వారి నందఱు నవ్వుదురు. ఈవిషయమై యింకొకసారి సాంతముగాఁ జెప్పెదను.

తే గీ చింతయను గాలమును వేసి, చిత్తమను జ
లాశయంబుగలంచుచు, నాశతోడ
జనుల మంచియభిప్రాయ మనెడు చేప
పట్టుటకు నింతశ్రమయేల పడెదవీవు 10

ప్రభాకరా! ఇంచుక సేపు సెలవుగైకొమ్ము. భోజనానంతరము నాహితోపదేశము ముగింతును

ప్రభా —భోజనసమయమువఱకు మిమ్మువిడిచెదను. వసంతకుఁడు మాటలాడు చుండుట నేను మాటాడ వీలుపడమిచే నాతఁ డభివర్ణించిన మూగ మతిమంతులలో నొక్కడను కావలసివచ్చినది.

వసంత —ఇంకరెండేండ్లు నాతో సహవాసము చేసితివేని నీమాటధ్వని నీకే వినబడకపోవును.

సత్య —మంచిది పోయిరండు. ఇందు చేతనయిన నేను వక్తనయ్యెద

వసంత —మంచిమాట చెప్పితివి. మౌనము నోరులేని పశువులకే తగును.

(వసంతక ప్రభాకరులు నిష్క్రమింతురు.

సత్య.—ఇందు యుక్తి యేమయిన గలదా.

చంద్ర.—ధర్మపురిలో నీతనికంటె వ్యర్థాలాపములాడెడి వాడింకొకఁడు లేఁడు.

తే. గీ. ప్రాల్లు రెండుగంపలు దినమెల్లవెతకి
రెండుగింజలఁ గనిపెట్టు రీతి రెండు
యుక్తు లుండునేమో వీనియుక్తులెల్లఁ
దగవిమర్శింప, శ్రమకును దగనిఫలము. 11

సత్య — మంచిది. నీవు రహస్యయాత్రనేసి నేత్రోత్సవము చేసికొనఁదలఁచిన యాకాంతాలలామ యెవ్వతె? నేడు తెల్పెదనంటివిగదా !

చంద్ర.— సత్యకీర్తి ! ఘనుఁడనని యనిపించుకొనుటకై దంభముగా వెచ్చించి నాయాస్తితో నాపరపతి యంతయుఁ జెడఁగొట్టుకొనిన యంశము నీవెఱుంగనిది కాదు ఇప్పటికిని నాకాబుద్ధి మఱలకున్నది అప్పు డధికవ్యయము చేసి యప్పులపాలై యిప్పుడు వానినుండి యెట్లు గౌరవముగా విముక్తుఁడ నగుదునాయని చింతించుచుందును. సత్యకీర్తి ! నీకు ప్రేమయు ధనమును సరిగా ఋణపడియుంటిని. నీకు నాపై నుండు ప్రేమ మూలముననే నాకు ఋణవిమోచనము కలిగి, మనోరథసిద్ధిలభించి నాభారము తగ్గునని నమ్మకము గలదు.

సత్య — నాప్రియమయిన చంద్రమౌళీ!

తే. గీ. సంగతేదియో నీవు చెప్పంగదయ్య
యదియు నీవలె నే గౌరవార్హమయిన
దానికైనాదు ధనము సాధనములెల్ల
ప్రాణమైనను వినియోగపఱుతునమ్ము. 12

చంద్ర — చ. పిన్నతనమందు నేను విలువిద్దను నేర్చుచు వేసినట్టి తూ
పును మఱలం గనుంగొనక పోయిన తోనె మఱొక్క బాణమున్
మునుపటిరీతినే పఱపి పోయినత్రోవను జాగరూకతం
గనియటకేగియుంటి దఱుచుగాఁ గనుచుండెడివాఁడ రెంటిని. 13

చిన్నతన మెంత నిష్కల్మషమైనదో నేను చెప్పఁబోవునదికూడ నంత నిష్కల్మషమైనదే కావున చిన్నతనపుటాట దృష్టాంతముగాఁ జెప్పితిని. నీవు మొదట నాకిచ్చినయప్పు మాఱువానివలెఁ బాడుచేసికొంటిని. పోయినబాణమునుఁ గనుంగొనుటకై తిరిగి బాణమును వేసినటు లీసారి నాకప్పిచ్చితివేని రెండుబాణములు కనుంగొనినట్లు రెండుఋణములు దీరు మార్గము లభింపవచ్చును. ఒకవేళ లభింపకపోయినను రెండవసారియిచ్చిన యప్పుతీర్చి మొదటిదానికై యథాప్రకారముగా ఋణపడియుందును.

సత్య — నన్ను నీవెఱింగియు నీయెడ నాకుఁగల ప్రేమనుఁ గూర్చి యిటుగాఁ

ప్పి కాంపిలంబన నేయుపలయునా ? నాసర్వస్వము నీకిచ్చెదనో యీయనో యని నీవు పడు సందేహము, నాపన్నదంతయు నీవు పాడుచేయునప్పుడైనఁ బొందని విచారము కలిగించుచున్నది. నేను చేయఁదగిన దేదయినఁ గలదని నీకుఁ దోఁచునెడల స్పష్టముగాఁ జెప్పుము.

చంద్ర—లయగ్రాహి.—ఇందిరకుఁ బుత్త్రిక యనందగు ధనాఢ్యు యొక
సుందరి మహేంద్రపురియందుఁ దనరారన్
అందమనుమాట కిదు నందమున యోగ్యగుణ
బృందముల నీతపలెఁ బొందెను యశంబిం
దిందిరములట్లు చెలువొందు కురులందమగ
నిందు నిభ ఫాలతలమందు నటియించున్
సుందరి వచింపకయె ముందుఁ గనుసన్నలను
నందనువు వార్తలను సందికొనియుంటిన్. 14

చ. వసుమతి పేర నొప్పెసగు వారిజనేత్రనుఁ బెండ్లియాడ నల్
దెసలను నుండి చాలఁ బ్రతీతినిఁ గాంచిన కాముకోత్తముల్
వెసఁజను దెంచుచుండురల భీమతనూజనుఁ గోరుచున్ దివౌ
కసపతి దిక్ప్పాలకులు గాటపుఁ బ్రీతిని వచ్చినట్లుగన్ 15

తే. గీ. పోటిగ నొకనితో సరిపోవునన్ని
సాధనంబులు నాకున్న సత్యకీర్తి
నళినకనేత్ర పాణిగ్రహణంబుఁ జేసి
సదియములేక నే భాగ్యశాలినౌదు. 16

సత్య—మిత్రమా !

ఉ. ఓడలనుంట నీకుఁ దెలియుంగద నాదగు భాగ్యమంతే నీ
వేడినసొమ్ము చేతఁ గనుపించదు నాసరుకైన లేదిఁటన్
జేడెకు నిన్ మహేంద్రపురిఁ జేర్పఁగ నాపరపత్తెమెంచి యీ
వీడున నెంతసొమ్మెట లభించునొ తెమ్మది నేను తీర్చెదన్. 17

నాచేతనగుసహాయము చేసెద. సొమ్మెక్కడలభించిననుసరే. నాకాసందేహము లేదు నా కొఱకనిగాని నా నమ్మకమునీఁదఁగాని తెచ్చుకొనుము తక్షణమే పోయి కసంగొనుము.

సత్యకీర్తి—చంద్రమౌళి నిష్క్రమింతురు).

రంగము ౨

మహేంద్రపురి.

[వసుమతి—చతురిక ప్రవేశించుచున్నారు].

వసు—చతురికా—ఈమహాప్రపంచమునుం జూడఁగా నా యీయల్పజీవమున కు విసుగుపుట్టుచున్నది.

చతు—సఖీ ! నీకు సుఖములెన్నియున్నవో యన్నికష్టములు కలిగినపు డీమాట యనఁదగినది—ఈలోకములోఁ గొందఱు సమస్తము కలిఁగియున్నను ఏమియులేక పస్తుపడియుండు బీదలవలె వ్యాధిపీడితులగుచుందురు—కావున ధనవంతు లల్పాయుష్మంతులుగను, మధ్యస్థితిఁగలవారు దీర్ఘాయువులుగను నగుచుండుట తటస్థించుచున్నది—

వసు—మంచిమాట చక్కఁగా జెప్పితివి.

చతు—వానిననుసరించినచో మఱింత చక్కఁగానుండును.

చతు—మంచిమార్గముల ననుసరించుట వానినిఁ గనిపెట్టునంత సులభమగునేని చిన్నగుల్లపాటికి దివ్యస్థలములుగాను గుడిసెలు రాజభవనములుగాను మాఱియుండును ఒకనికిఁ జెప్పినట్లు తానుగూడ సంచరించువాఁడు దైవసమునుఁడు. మంచినీతులు నిరువదిమందికి నాయాసముగా బోధింపఁగలనుగాని వాని ననుసరించువారిలో నొకతెగానైన నుండలేను. శిరస్సుపైనుండి బుద్ధులుచెప్పవచ్చును కాని శిరస్సుదారి శిరస్సుది ఇంది యములదారి యింద్రియములది. కుందేటిఁబోలు యౌవనోన్మాదమున నింద్రియోద్రేకమునకా హితబోధలు—ఈవిచారణలో నాస్వయంవరప్రమేయ మేదియులేదుసుమీ. స్వయంవరమా ? అభాగ్యమునాకా ? ఇష్టపడినవాని వరించుటకును, నిష్టములేనివాని మానుటకును నాకు స్వాతంత్ర్యమేది ? మజ్జనకుని మరణశాసనము బ్రతికియున్న పుత్రికాభిప్రాయమును బంధించుచున్నది ఒకని నొననఁగూడదు. ఒకనికాదనరాదు. ఈస్థితి కష్టముకాదా ? చతురికా.

చతు—నీతండ్రి నిరంతరయోగ్యవర్తనుఁడు పుణ్యాత్ములకుఁ మరణసమయమున మంచియూహలు వొడముచుండును. కావున బంగారు, వెండి, సీసములతో మూడుమందసములఁ జేయించి యొక సంకేత మేర్పఱచియున్నాడు ఆమహాత్ముని యభిమత మెఱింగినవాఁడే నిన్ను వరించును. నీవు నిజముగా బ్రేమించిన యాతనిగాని మఱొక్కనికా సంకేత మెఱుకపడదు. సరేకాని యిదివఱకుఁ నిన్నుఁగోరివచ్చిన రా

జపుత్రవరులలో నెవనిపై నీవలపున్నదో చెప్పుము

వసు—వచ్చినవారిని పేరుపేరువరుసను చెప్పుము. నీవు చెప్పుచుండ నేను వర్ణించుచుందును. వాయభివర్ణనమే నాయనురాగము తెల్పును.

చతు—మొదట నేపాళదేశాధీశ పుత్రుండు.

వసు—ఆపడుచుగుజ్జుపిల్లా? ఆయనకెల్లప్పుడు తనగుఱ్ఱమునుగూర్చిన ప్రసంగమే. తనగుఱ్ఱమునకుఁ దానే లాడముకట్టగలనని ప్రతిష్ఠగాఁ జెప్పుకొనును.

చతు—పాటలీపుత్రాధిపతియో?

వసు—వానిముఖము తుమ్మెలలోఁ బ్రొద్దుగ్రుంకినట్లు మటమటలాడుచుండి "నన్నుఁ బెండ్లాడనియెడల నింకెవనినో" యని చెప్పునట్లుండును. చిత్రకథలన్నియు నిజమునవైన నవ్వఁడు. ఇంతయౌవనదశలోనే తగనిచింత పీడింపఁగా నింకఁ బెద్దవాఁడయినపిదప దీర్ఘవిచారములో మునుంగునని తోఁచుచున్నది. వీనిచే మంగళసూత్రము కట్టించుకొనుటకంటె యముని (మృత్యువు) చే మానిసిపురిఁ గట్టించుకొనుట మేలు. వీడు నన్ను వరింపకుండ నీశ్వరుఁడు నను రక్షించుగాక.

చతు—పాంచాలాధీశునిఁగూర్చి యేమందువు.

వసు—ఈశ్వరుఁడాతని నరునిగా సృష్టించెనుగాన నట్లేయనుకొననిమ్ము. ఆక్షేపించుట పాపమని నిశ్చయముగా నెఱుంగుదును. ఆతనిగుఱ్ఱము నేపాళాధీశుని గుఱ్ఱమునకంటె మంచిది. పాటలీపుత్రాధిపుని ముఖముకంటె మఱింత మటమటలాడుచుండును. మనుష్యునిగా నెన్నఁబడకపోయినను ప్రతివానికుండు దుర్లక్షణములయు మాత్ర మమరియున్నవి. పి కయుబచినఁ బిచ్చెత్తియాడును. తననీడపై కొనును. ఈతనిఁ బెండ్లాడిన నిరువది మందినిఁ గట్టుకొన్నట్లు. అతఁడు నన్ను వద్దనినఁ బ్రతికిపోదును. వెఱ్ఱివలపుచే మోహించినను నేనువరింపను.

చతు—యౌవనవంతుఁడగు శ్వేతద్వీపాధిపతి కేమి చెప్పెదవు?

వసు—నే నాయనకేమియుఁ జెప్పనని నీవెఱుంగుదువు. ఏమన నామాటలాయనకును, నాతనిమాటలు నాకును దెలియవు. ఆతనికి సంస్కృతము, హిందూస్థాని, తెలుఁగుభాషలురావు. ఒక్కడబ్బిత్తయిన హూణభాష నాకురాదని నీవే ప్రమాణము చేసి చెప్పఁగలవు. అతఁడు సుందరుఁడేకాని విగ్రహములతో నెట్లుమాటలాడ వీలగును? ఆయనవేష మెంతవికారముగా నున్నది! తనయంగీ మహారాష్ట్రదేశములోను, కట్టుపంచ మధురలోను, తలపాగ చెన్నపురిలోను కొని యన్నిదేశముల మరియాదలను అలవరించుకొనెను.

చతు—అతఁడు పొరుగువానిఁగూర్చి యేమనితలంతువు ?

వసు—పొరుగువారికుండవలసిన ధర్మమీతనియందుఁ గలదు. వెనుక శ్వేతద్వీపవాసునిచే నొక లెంపకాయ తిని తనకు శక్తిగలిగినపుడు తీర్చెదననెను. పరాసు వాఁడొకఁడు సాహాయ్యముగాఁ (జామీను) రాఁగా వాఁడు కూడ నట్లే దెబ్బతినెను

చతు—సౌరాష్ట్రాధిపతికి మేనల్లుఁడు. ఏమనియెదవు ?

వసు—అతఁ డుదయమునుల మాత్రమే స్మారకము తెలిసియుండును. అప్పుడే యుపహాస్యముగా నుండును. మధ్యాహ్నమునఁ దప్పత్రాగియుండును. ఇంక నప్పుడు చెప్పెడిదేమి ? అతఁడు మంచిగా నున్నపుడే మనుష్యుఁ డనిపించుకొనఁదగఁడు అతఁడు చెడుగానున్నపుడు మృగమే మృగమైననుమేలే. గ్రహచారవశమున నీతన్నిఁ బెండ్లాడవలసినంత ప్రాణగండమువచ్చినను తప్పించుకొందును

చతు—ఈతఁడు సరియైన పెట్టె నేరుకొన్నపుడుకూడ నీ వితనిఁ బెండ్లియాడినచో నీతండ్రి యాజ్ఞ తప్పినట్లు కాదా ?

వసు—కాఁబట్టి యిట్టి వారికి జడిసి తప్పుపెట్టెపై నొకగాజుగిన్నెలో మంచిసారఁ బోసియుంచుమని నిన్ను వేడుచుంటిని. అతఁడు త్రాగుబోతగుటచే నీవు పెట్టిన మచ్చునుబట్టి తప్పు దాని నెంచుకొనును. మద్యపాయిలఁ దప్పించుకొనుటకై యేమియునఁ జేసెదను.

చతు—వీరలలో నెవ్వని వివాహమాడవలసివచ్చునోయని భయంపడకుము. నీ జనకుఁ డేర్పఱిచిన పెట్టెలవిధము గాక నీపెండ్లికి మఱియొకపద్ధతి నేర్పఱుపనియెడల వారు తమతోవను తాము పోయెదమనియు, నిన్నుఁ గోరఁదలంపమనియు నాతోఁ జెప్పిరి.

వసు—నాతండ్రి యభిప్రాయానుసారముగా నాకు వివాహము కానియెడల నేనెంతవృద్ధురాలనగుదాఁక జీవించినను కన్యాత్వముననే మరణింతును. ఈ కాముకతతికిట్టి వివేకము కలుగుట సంతోషాస్పదమే. వారిదర్శనము నాకు లభింపలేదుగదా యను చింత వారిలో నొక్కనిఁగూర్చియైన నాకులేదు. వారందఱు దైవానుగ్రహమున సుఖముగాఁ దమయిండ్లు సేరుదురుగాక !

చతు—ప్రియసఖీ దేవీ ! నీజనకుఁడు జీవించియున్నపుడు సూరతముఁడును, పండితుఁడును నగు ధర్మపురివాస్తవ్యుఁ డొకఁ డొకరాజుతో వచ్చిన యంశము నీకు జ్ఞాపకమున్నదా ?

సు—ఔనౌను. ఆయనపేరు చంద్రమౌళి కానోపు.

చతు—సఖీ! అవివేకిని నగు నా దృష్టిపథమునఁబడిన వారిలో నాతఁడే సుందరాంగిని వివాహమాడ దగినవాఁడు.

వసు—ఆయన జ్ఞాపకమున్నారు నీస్తుతి కతఁడు పాత్రమయినట్లుగూడ జ్ఞాపకము కలదు.

(తెరలోధ్వని సేవకుఁడు ప్రవేశించును)

ఏమిరా! ఏమిసమాచారము?

సేవ—దేవీ! నలుగురు మీయొద్ద సెలవుఁ గైకొన వేచియున్నారు. మాళవేశుఁడీరాత్రి యిటకువచ్చునని యొక దూత చెప్పినాఁడు.

వసు—ఆనలుగురకు సెలవిచ్చినట్లే యీయొదవవానిఁగూడఁ బంపఁగలిగితినేని నాతనిరాక నాకానందజనకమే. అతఁడు పిశాచాకారము దాల్చినను, తాపసివలె సాధుహృదయము కలిగినవో నన్ను భార్యగాఁ జేసికొనుటకంటె నన్ను మన్నించి విడిచిన బాగుగానుండునని తలంచెదను చతురికా రమ్ము—సేవకా నీవరుగుము—ఒక కాముకునిఁ బంపి తలుపు సేయఁగ మఱియొకండువచ్చి తలుపుగ్రుద్దుచుండును.

(అందఱునిష్క్రమింతురు)

రంగము 3.

ధర్మపురి—బజారు.

[చార్వాకుఁడు—చంద్రమౌళి ప్రవేశించుచున్నారు.]

చార్వా—మూడు వేలమాడలా? మంచిది.

చంద్ర—అవునయ్యా! మూడు నెలలకు.

చార్వా—మూడుమాసములకా—మంచిది.

చంద్ర—నేనిదివఱకుఁ జెప్పినట్లందుకు సత్యకీర్తి పూచీపడును.

చార్వా—సత్యకీర్తి పూచీపడునా? సరే.

చంద్ర—సొమ్మిచ్చి నన్ను సంతోషపెట్టెదవా? ఏమనియెదరు?

చార్వ—మూడు వేలమాడలు—మూడు నెలలవరకు—సత్యకీర్తి పూచీ.

చంద్ర—ఏమిచెప్పెదరు?

చార్వా—సత్యకీర్తి యోగ్యుఁడే.

చంద్ర—అందుకు వ్యతిరేకముగా నేమయిన వింటిరా?

చార్వా—లేదు. లేదు. లేదు. సత్యకీర్తి పూచీపడుటకు దగినవాఁడను నా యభిప్రాయమని మీకుఁ దెలియుట కాతఁడు యోగ్యుఁడని చెప్పితిని—ఇప్పుడాతని ధనమంతయు సంశయాధీనమయి యున్నది. ఒకయోడ త్రిపురమునకును, వేఱొక టి పశ్చిమద్వీపములకును బంపియుండెను—మూడవది వేఱొకచోటికిని నాల్గవది శ్వేతద్వీపమునకుఁ బంపఁబడినదని బాజారులో తెలిసినది. ఇట్లోడలపై నాతని సర్వస్వమును నానాసీమలకుఁ బంపియుండెను. ఓడలు బల్లచెక్కలే. నావికులు మనుష్యమాత్రులే. స్థలమూషికములు జలమూషికములుగూడఁ గలవు. మెట్టదొంగలు నీటిదొంగలు కలరు. నీటిదొంగలనఁగా నోడదొంగలని నాయభిప్రాయము ఇదిగాక నీటిచేతను, గాలిచేతను, కొండలచేతనుగూడ నుపద్రవములు కలుగవచ్చును. అయినను ఆతఁడు పూచీపడ దగినవాఁడు. మూడువేలమాడలు—ఆతఁడు పత్రము వ్రాయుననుకొనెద.

చంద్ర—వ్రాయునని నిశ్చయించుకొనుఁడు.

చార్వా—అలాగుననే నిశ్చయించుకొనెదను. స్థిరపఱచుకొనుటకై తిరిగి యాలోచించుకొనియెదను. నేను సత్యకీర్తితో మాటలాడవచ్చునా?

చంద్ర—మీ రంగీకరించిరేని మాతోఁ గలిసి భోజనము చేయవచ్చును

చార్వా—మాంసపురుచి తెలియుటకా? మీమతకర్తలు పేర్కొనిన వరాహమూర్తిమాంసము తినుటకా? మీతో బేరమాడెదను—మీకమ్మెదను—మీతో మాటలాడెదను—మీతోఁ దిరిగెదను. ఇట్టివి మఱేమయిన జేతును కాని మీతో భుజింపను, మీతో త్రాగను—మీతో ప్రార్థింపను—బజారువార్త లేమిటి—అవచ్చుచున్నవారెవ్వరు?

చంద్ర—ఈయన సత్యకీర్తిగారు!

చార్వా—(తనలో) వీఁడిచ్చకములాడు సుంకరివలె నేలాగుకనుపించుచున్నాఁడో! వీఁడు హిందువుగనుక నాకుం గిట్టదు. పైగా వడ్డిలేకుండ సొమ్ము బదులిచ్చి ధర్మపురిలో మావంటివారి బేరము చెడగొట్టుచుండుటచే మఱింతగిట్టదు—

మ. ననునేఁ జేసెడు బేరములందలఁచి నా న్యాయార్జితార్థంబు వ
డ్డని పేర్వెట్టుచు నాపణంబునను బేహారుల్ వినందిట్టు పా
వనమై యొప్పెడు నాకులంబనిన నేవంబొందు వీనిక్ బురా
తనమౌ నాపగదీఱ గ్రమింగెదను చేతక్ జిక్కుటల్ గల్గినన్. 18

వీని విడిచిన మాతెగను శపించినట్లే.

చంద్ర—చార్వాకా వినుచున్నావా ? !

చార్వా—నాయొద్ద నెంతదస్తు నిలువయున్నదో చూచుకొనుచున్నాను. నా జ్ఞాపకముంబట్టి యిప్పుడింత గొప్పమొత్తము మూడువేలమాడలు సిద్ధముగా లేనని తోంచెను. ఐననేమి. మాకోష్టునియొద్దఁ జేబగులు తెచ్చి పూర్చెదను. అయితే ఆగం డి ఎన్నినెలలకు మీరు కోరిన షరతు ? (సత్యకీర్తిం జూచి, ఓహో సత్యకీర్తి గారా ? మీకు నూరేండ్లాయుస్సు. నోటిలోమాట నోటిలోనుండఁగానే వచ్చితిరి. (ఇంతవఱకు మిమ్ముఁగూర్చియే మాటలాడుకొనుచుంటిమి),

సత్య—చార్వాకా !

క. వడ్డికి నప్పిచ్చుటయును

వడ్డికి నేఁ దెచ్చు టింతవఱకు నెఱుంగఁ

× దొడ్డచెలికాని తీరని

సడ్డుఁ దీర్పంగవిడుతు శపథంబిపుడున్.

(చంద్రవహాళితో) నీకెంతకావలయునో చెప్పితివా ?

చార్వా—అహా ! మూడువేలమాడలు—

సత్య—మూఁడు నెలలకు.

చార్వా—మఱచితిని, మీరు చెప్పినట్లు మూడుమాసములే. సరే పత్రము మాట యేమిటి ? వడ్డికి నప్పిచ్చుటగాని తెచ్చుటగాని లేదని మీరు సెలవిచ్చినట్లున్నారు—

సత్య—నేనన్న ట్లుచేయుము.

చార్వా—శ్రీకృష్ణుఁడు పశువుల కాపరి యయ్యెను. దేవకీదేవి పన్నిన పన్నాగముచే కృష్ణుఁడు యశోదాపుత్రుఁ డయ్యెను.

సత్య—ఆతనిఁగూర్చియెందుకు? ఆతఁ డేమయిన వడ్డి పుచ్చుకొనెనా ?

చార్వా—లేదు. వ పుచ్చుకొనలేదు. ప్రత్యక్షముగాలేదు మంచిపశువులనెల్ల తాను వశపఱుచుకొనుట మొదలగు నాతడు చేసిన పనులను తలంపుము ఈ లాగుననే యాదవులలో వృద్ధిఁబొందెను. చౌర్యమూలమునగాక మఱెట్లు భాగ్యవంతుఁడయినను నదృష్టమే.

సత్య—దేవాంశసంభూతుఁడయిన యమ్మహాత్ముని కవి యన్నియు చిద్విలాసము

× దొ చెలికాని యక్కఱ

య పడన్ దప్పవలసె నాచారంబున్. పాఠాంతరము.

ఈ వడ్డి మంచిదని స్థాపించుట కిది చెప్పితివా యేమి? నీ వెండి బంగారములు పశు
ఫలగునా?

చార్వా—అది నేను చెప్పలేను నా సొమ్ము సొమ్మయినట్లు భావించి త్వరగా
తెంకనలంటును కాని అయ్యా నా మాట వినుఁడు—

సత్య—చంద్రమౌళీ ఇది కనిపెట్టుము—

తే. గీ. మంచిదని తనపని సమర్థింపఁ గోరుట
శ్రుతి ప్రమాణంబు దురాత్ముఁ డొసఁగు
ముఖమునందు విషపుచుక్కఁ బూనియుండి
పరగుచుండును వాఁడ త్రిపండువలెను. 20

దురాత్ముని బాహ్యవేష మెంత చక్కగానుండునో?

చార్వా—మూడు వేలమాడలా! గొప్పమొత్తమే. సంవత్సరములో మూడు నెల
లా? సరే. వడ్డి యేలాగు?

సత్య—చార్వాకా! మాకు బదులిచ్చి మమ్ము విధేయులఁగా జేసెదవా?

చార్వా—అయ్యా! సత్యకీర్తిగారూ!!

తే. గీ. మీరు నా సొమ్ము నా వడ్డి పేరుగుచ్చి
పలుమారు నను దూషించిరా పణమునకును
నోర్మితోఁ దిట్ల నన్నింటిని కోర్చియుంటి
శాంతమే భూషణంబు మా జాతి కగుట.

క. అడిచిపడి నాస్తికుడ! యని
మెడ కొట్టి కెడి కుక్కయనుచు మీ రంటిరి తూ
పొడిచితి రంగీపై నా
విడిముడిఁ దోఁచుగతి వాడిపెంచితి ననిగా. 22

ఇపుడు నా సహాయము మీకుఁ గావలసియున్నట్లు తోఁచుచున్నది. ఇపుడు
మీరు నాదగ్గఱకు వచ్చి "చార్వాకా! మాకు సొమ్ము కావలయు" నని యడుగుచు
న్నారు. నా ముఖముపై నుమిసి, యిల్లుదాటిన కుక్కనుఁ దన్నినట్లు తన్ని యిపుడు
సొమ్ము బదులడుగుచుంటిరి మీ కేమి చెప్పవలయును? కుక్కదగ్గర సొమ్ముండునా
కుక్క మూడు వేలమాడలు బదులీయఁగలదా? యని మీ కిపుడు నేను చెప్పఁగూ
డదా? లేక నేను మీ పాదాక్రాంతుఁడనై మిక్కిలి వినయముతో మెల్లని స్వర
ముతోను మీ బానిసవలె.

తే. గీ. చిన్న సౌమ్యవారమునఁ మాపాపె దినాయు
ఒక్కనాఁడు నన్ దన్ని రెంకొక్కనాఁడు
శ్వానమంటికి యిట్టి సౌజన్యమువకు
బదులొసంగెదనని చెప్పవలయునయ్య ? 23

సత్య—చార్వాకా!

ఉ. అప్పుడెకాదు నిన్ను నిప్పుడైనను నట్టులె పిల్చి దన్నెదన్
తుప్పున నుమ్మివైచెద బదుల్ దయచేయఁగ నెంచితేని నీ
వప్పుడు వైరకిచ్చుగతి నాప్తునకిచ్చెదు రీతివద్దు సు
మ్మెప్పుడు గొద్దుసొమ్ము ఋణమిచ్చియు మిత్రుఁడు గోరె వడ్డికిన్. 24
వాయిదానాటికిఁ దీర్చనివో నిర్దయుండవై దండుగ గైకొమ్ము.

చార్వా—అయ్యయ్యో! మీకప్పుడే యెంతకోపము వచ్చినది? మీరు వెనుక నాకుఁ జేసిన పరాభవములన్నియు మఱచిపోయి మీతో స్నేహముఁ జేసికొని మీ యవసరములు కనిపెట్టి మీకు వడ్డిలేకుండ బదులీయఁ దలంచియుండఁగాఁ నా మాట వినిపింపకొనరు. ఇది నేను చేయఁదలఁచిన సదుపాయము—

చంద్ర—ఇది యనుగ్రహమే.

చార్వా—నేను చూపెడి సదుపాయమేమనఁగా—సత్యకీర్తిగారూ? మీరొక్కరే వినోదార్థ మొక పత్రము వ్రాసి యొక వ్రాతగాని కడకేగి సంతకముచేసి ముద్ర వేసి యిండు. అందేమియుండవలెననఁగా—

తే. గీ. స్వఋచుకొన్న ఈమున ఋణధనములు
గడువునాటికిఁ జల్లింపఁ బడక యున్న
మీరు కోరుచోటను నా శరీరమందు
మంచి దిత్తు దండుగ శేరు మాంసమనుచు. 25

సత్య—అట్టిపత్రము వ్రాసి యిచ్చెదనుగానఁ దృప్తిఁబొందుము. బౌద్ధునకు జేయయున్నదని చెప్పెదను—

చంద్ర—మిత్రమా! నా యక్కఱ తీరకపోయినను నిమ్ముకాని నాకొఱకై యిట్టి పత్రము వ్రాయకుము.

సత్య—ఎందుకయ్యా భయము. గడువు దాటనీయను. ఈ పత్రము విలువకు రెండింతలు సొమ్ము రెండుమాసములలో నాకు రాఁగలదు. అప్పటికి వాయిదా యింక నొక మాసముండును.

చార్వా—ఆహా బుద్ధగురూ! ఈ హిందువు లెంత సంశయాత్ములు! తాము వ్యవహరించెడు జాడనుబట్టి యితరులను సందేహించుచుందురు. అయ్యా దయచేసి యొకటి చెప్పుఁడు. వాయిదా దాటిన నాకు వచ్చెడిలాభ మేమిటి? ఒక్కసేరు నరమాంసము నా సొమ్మునకుఁజాలునా? పుచ్చుకొందమన్నను మేఁకమాంసమా, గొఱ్ఱెమాంసమా? ఎద్దుదా! నాకేమిలాభము ఆయన దయ సంపాదించుటకై యీస్నేహముఁ జూపించితిని. మీకంగీకారమా సరే? లేకున్నపోనిండు. నన్నింక నెపపెట్టకుఁడు

సత్య—చార్వాకా! సరే. ఈ పత్రము వ్రాసియిచ్చెదను—

చార్వా—అట్లయిన మీరు తత్క్షణమే వ్రాతగానినిఁ గలిసికొని యీవినోదపత్రముయొక్క పద్ధతి చెప్పుఁడు. నే నొక దుబారిబంటున కిల్లప్పగించి వచ్చితినిగాన దాన్ని జూచి సొమ్ము సంచిలో వేసి తెచ్చెదను. ఇప్పుడేవచ్చుచున్నాను—

(అని నిష్క్రమించును.)

సత్య—మంచియూధుఁడా! పోయి రమ్ము—ఈతఁడు హిందువు కాఁగలఁడు; అతఁడు దయావంతుఁ డగుచున్నాఁడు.

ఇంద్ర—మాటలు తీపి, లోన విషము నాకిష్టములేదు.

సత్య—రావయ్యా! ఇందులో భయము లేదు, గడు వింక నొక నెలయున్న దనఁగా నా యోడలు రాఁగలవు.

(నిష్క్రమింతురు).

ఇతి ఆచంట సూర్యనారాయణరాజుచే నాంధ్రీకరింపఁబడిన వసుమతి

(మెర్చెంటు అఫ్ వెనీస్) యను నాటకమందలి

ప్రథమాంకము.



ద్వితీయాంకము.

రంగము ౧—మహేంద్రపురి.

[తూర్యఘోషములతో మాళవదేశాధీశుఁడును, వసుమతియు, చతురిక ప్రవేశించుచున్నారు].

మాళవ—కాంతారత్నమా ?

తే. గీ. సూర్యుఁ డుష్ణప్రదేశ వాసుల కనుగ్ర
హించి నట్టి నీలాంబర మీమె యనఁగ
నెగడు నా యీనకీరంపు నీల కాంతిఁ
జూచి నన్నేవగింపకు సుందరాంగి.

క. తరుణికి నెచ్చటె మంచును
కురుగదో యా యుత్తర భువిఁ గల పురుషునిన్
తరుణీ ! రక్తము నీవే
యెఱగాం బోరదము వీరు నెవ్వఁడో తెలియుఁగా.

ప్రియురాలా ? నా యీమేని కాంతిఁ జూచి పోటుమానుసుతే భీతిఁ జెందెదరు. మా దేశమందలి గొప్ప యింటి కన్యకామణు లీకాంతికే నన్ను మోహింతురు. నేను నిజము చెప్పుచున్నాను. నమ్ముము ప్రియసతీ ! నీ మనసు హరించుటకుఁగాదేని నే నీవర్ణమును మార్పఁదలంపను.

వసు—రాజా ! కంటి కింపయినంతమాత్రమున వరించుదానను కాను. నాయిష్టానుసారముగా వరునిఁ గోరుటకు నాకు స్వాతంత్ర్యము లేదు. నే నిదివఱకే తమతో మనవి చేసితిని. నా తండ్రి తన బుద్ధివిశేష చే నొక నిర్బంధములో నన్నుంచి యా నిర్బంధము దాటిన వానినే నేను వివాహమాడవలయునని నిర్ణయింపనియెడల ప్రసి పురుషుఁడవగు నీకును నన్ను మోహించి వచ్చిన తక్కిన కాముకులతోఁ బాటు చానంత యవకాశము కలిగియుండెడిదే.

మాళవ—ఆమాటనైనఁ బలికితివి. దయయు గాదా ? పెట్టెలకడకు నన్నుఁ

గాని పొమ్ము. నా యదృష్ట మెట్లున్నదో ప్రయత్నించి చూచెదను. పాండ్యదేశాధిపతిని జయించి శూరసేను సుల్తానును ముమ్మారు గెలిచి యున్న యీచంద్రహాసముతోడుగాఁ జెప్పెదను

చ. కొలకొలఁ జూచి భీతి నిడు క్రూరపు భీతిలఁ జేసి చూడుమో
ధరగల శైరస్థులకు శౌర్యముఁ గూర్తునో! లాగి తెత్తునో
వెలువడ పాలు త్రావు పులి పిల్లల నాకట బొబ్బరింపఁగా
జరి గికరింతునో నిను బలంపను రాలిగఁ జేసి కొంటినేఁ.

ఆహా కాలగతి! ఎలతి యలంతిచే నోడింపఁ బడనిచ్చున జీవనము నలుగురు పురుషులనిచే నోడింపఁ బడెను గదా. నేను దురదృష్టముచేఁ దప్పు పెట్టె నెంచుకొని యయోగ్యునకు మంచి పెట్టె విడిచి విచారముతో గతింతునేమో?

వసు—మీ యదృష్టమునుఁ బట్టి యున్నది. పెట్టె నెంచుటకై ప్రయత్నమయినఁ జొత్తుగా మానుఁడు. లేదా పెట్టె నెంచుటకు ముందుగా తప్పు పెట్టె నెంచినయెడల నింక వివాహముఁ జేసికొన మానుదునని ప్రమాణము చేయుఁడు. బాగుగా నాలోచించుకొనుఁడు

మాళవ—అట్లు వివాహము చేసికొనను. పెట్టెల కడకుఁ గొనిపొమ్ము.

వసు—అట్లయిన ముందు దేవాలయమునకుఁ దయచేయుఁడు. భోజన మయిన పిదపఁ బెట్టెల నెంచు పని జరుగును.

మాళవ—నలుగురిలో భాగ్యశాలి నగుదునో నిర్భాగ్యుఁడ నగుదునో యదృష్టము బట్టియుండును.

(అందఱు నిష్క్రమింతురు)

రంగము ౩

ధర్మపురి—వీధి.

[గోపాలదాసు ప్రవేశించుచున్నాఁడు]

గోపాల—నిశ్చయముగా నా యంతరాత్మ యీ యూధుని సేవ విడిచి పొమ్మని బోధించుచున్నది. నన్నుఁ బట్టిన శని నా చెవికడ "దాసూ! గోపాలదాసూ! మంచిగోపాలా! మంచిదాసూ! మంచిగోపాలదాసూ! నీ కాళ్ల నుపయోగించుము పారిపో" యని చెప్పును. నా యంతరాత్మ "వద్దు వద్దు యోగ్యుఁడవు గోపాలా పరికించుమీ యోగ్యుఁడైన దాసూ పరికించుమీ. యోగ్యుఁడయిన గోపాలదాసూ

పాఱిపోదము. పాఱిపోవుట మంచిది కాదని బుద్ధి దెచ్చుకొమ్మ"ని చెప్పును. నన్నుఁ బట్టిన శని మిగుల ధైర్యవంతమయినది. అది "ధైర్యము తెచ్చుకొని పాఱిపొమ్మని చెప్పును. నా యంతరాత్మ కంఠమున వ్రేలాడుచు "మర్యాదవంతుఁడగు మిత్రుఁడా గోపాలదాసూ!" అని పిలుచును. మర్యాదవంతురాలి కుమారుఁడా యనఁదగినది. ఏలననగా నా తండ్రియొద్దఁ గొంచెము మెతక గుణము కలదు. అది యాయనకు నభిరుచి. నా యంతరాత్మ "గోపాలా! పోకుమీ" యని చెప్పును. శని పొమ్మని చెప్పును. వద్దని యంతరాత్మ చెప్పును. అంతరాత్మ చెప్పునంత సేపు నీయోచన బాగుగా నున్నదని చెప్పుదును. శని చెప్పినంతకాల మదియే బాగుగా నున్నదని తోఁచును. అంతరాత్మ చెప్పినట్లు విన నెంచితినేని ప్రత్యక్షరాక్షసుఁడగు బౌద్ధుని సేవఁ జేయవలెను. నన్నావహించిన శని చెప్పినట్లు బౌద్ధుని సేవ విడిచి మరియాద దక్కించుకొని పాఱిపోవలయును. నిజముగా బౌద్ధుఁడు పిశాచావతారమే. నాయంతరాత్మ వద్దని చెప్పినను అది కఠినాంతరాత్మ. నా శనియే మంచి యుపదేశ మిచ్చును ఓ శనీ! నీవు చెప్పినట్లు నేను పాఱిపోయెదను.

[ఒక తట్ట తలపైఁ బెట్టుకొని యొక ముదుసలి కృష్ణదాసు ప్రవేశించుచున్నాఁడు]

కృష్ణ—అబ్బాయిగారూ! దయచేసి బౌద్ధుని యింటికిఁ ద్రోవ చూపెదరా?

గోపా—(తనలో) దైవమా! ఈతఁడు నాకు ప్రియుఁడగు బావమఱది. ఈయన యంధుఁడగుటచే నన్నెఱుఁగడు. ఈతనిఁ జెవులు పట్టుక యాడించెద.

కృష్ణ— ఆర్యా! బౌద్ధుని యింటికిఁ ద్రోవఁ జూపెదరా?

గోపా—తిన్నగా కుడిచేతిప్రక్క తిరిగి, యాపై మళుపులో, నెడమకు తిరిగి, యాపై మళుపులో నేప్రక్కకుఁ దిరుగక వంకరగా బౌద్ధుని యింటికిఁ బొమ్ము.

కృష్ణ—అయ్యో భగవంతుఁడా! ఈత్రోవ తెలియదే. ఆబౌద్ధునికడ నుండెడు గోపాలునిఁ దమ రెఱుఁగుదురేమో చెప్పఁగలరా?

గోపాల—ఆర్యుఁడగు గోపాలదాసుగారిని గుఱించియేనా? (తనలో) నాచమత్కారము చూడు. ని న్నేడిపించెద. (ప్రకాశముగా) కుఱ్ఱవాఁడగు గోపాలదాసుగారిని గుఱించియేనా?

కృష్ణ—ఆతని గారన నక్కరలేదు. ఒక బీదవాని కొడుకు. ఆతని తండ్రి బీదవాఁడయినను మరియాద గలవాఁడని చె చున్నాను. దేవుని ధర్మమున బాగుగా జీవింపఁ గలవాఁడు.

గోపాల—అతని తండ్రి యెట్టివాఁడైన నేమి. ఇప్పుడు చిన్నవాఁడగు గోపాలదాసుగారిని గురించి మాటలాడుచుంటిమి.

కృష్ణ—ప్రభువుగారి స్నేహితుఁడైన గోపాలదాసు.

గోపా—కాఁబట్టియే గోపాలదాసుగారిని గూర్చియేనా మాటలాడుచున్నారు?

కృష్ణ—తమ కనుగ్రహ మున్నయెడల గోపాలదాసుని గురించియే.

గోపా—అందుచేతనే గోపాలదాసుగారు, ఆయన నీకుఁ దలపెట్టకుము ఏమంటిరేని. ఆపడుచు కుఱ్ఱవాఁడు గ్రహచారవశమున, విధివశమున వాని దౌర్భాగ్య దేవతమూలమునఁ బంచత్వ మొందినాఁడు. అలాగనినచో మీకుఁ దెలియదేమో స్వర్గమున కేగినాఁడు

కృష్ణ—అయ్యో! భగవంతుఁ డంతటి విరుద్ధము చేయకుండుగాక! యీనా వృద్ధాప్యములో నాతఁడే యాధారము ఊతకఱ్ఱ

గోపా—నే నొక చేతికఱ్ఱవలెను, నిట్రాటవలెను, ఊతకఱ్ఱవలె నుంటినా? నన్నెఱుఁగుదురా?

కృష్ణ—ఈదిన మెంత దుర్దినము. అయ్యా తమ్ము నే నెఱుఁగను నాకుఱ్ఱవాఁడు (దేవుఁడు వాని రక్షించుగాక) జీవించియున్నాడో లేదో దయచేసి సెలవియ్యండి.

గోపా—అయ్యా! మీరు నన్నెఱుఁగరా?

కృష్ణ—గ్రహచారము. నే నంధుఁడను నేను మిమ్మెఱుఁగను.

గోపా—నీకుఁ గన్ను లున్నను నన్నుఁ దెలిసికొనక పోవచ్చును తనవాని గనుంగొను వాఁ డెంత వివేకి? నీ కుఱ్ఱవాని వార్త చెప్పెద నన్ను గ్రహింపుము నిజము దాగదు. పుట్టుట దాగినను గిట్టుట దాగదు. హత్య యంతకంటె దాగదు కాని తుదకు నిజము దాగదు.

కృష్ణ.—నాయనా! ఆగండి దయచేసి చెప్పండి. మీరు గోపాలదాసుగారని నానమ్మకము.

గోపా.—ఇంక వేళాకోళము కట్టిపెట్టెదను. నన్ను దీవింపుము. నేనే నీబావమఱఁదిని. త్రికాలములయందును నేను నీ బావమఱఁదినే.

కృష్ణు—నేను నమ్మజాలను.

గోపా.—అలాగయిన నే నేమిచేయుదును. బొద్దుని సేవకుఁడను. నేనే మీబావ

ముందిది. నీభార్య సీత మా అప్పగారు.

కృష్ణ.—అవును దానిపేరు సీత. ఆలాగయిన నీవే నాబావమఱఁదివేమో. (అని కౌగలించుకొని) నీకెంత గడ్డమున్నదిరా? నాగుఱ్ఱపు తోఁకకంటె పెద్దది.

గోపా.—నీగుఱ్ఱపుతోఁక సమకను బెరుగున్నదేమో. నేను వెనుకఁజూచినపుడు నాగడ్డముకంటె పెద్దతోఁక దానికిఁగలదు

కృష్ణ.—నీవెంత చిక్కిపోతివి! నీవు నీయజమానునకు పాదికగా నున్నదా? ఆయనకొక బహుమతి తెచ్చితిని.

గోపా.—చాలులే. నేనాతని కొలువు చాలించుకొని దేశాలు తెగించి పోవ నిశ్చయించితిని నాయజమానుఁడు నిజముగా బౌద్ధుఁడే అతని కాకానుక? ఒక్కయుఁడి త్రాటినిమ్ము వానిసేవలోఁ గరువుకొట్టిపోతిని. నాయెముకలు నీవు లెక్కపెట్టవచ్చును. బావా! నీవు వచ్చితివని నాకెంతో సంతోషముగానున్నది. నీవు తెచ్చిన కానుక చంద్రమౌళిగారికిమ్ము ఆయన కొలువుకుదుర నిశ్చయించితిని ఆయన తన నౌకరులకు చక్కని దుస్తులిచ్చుచున్నాడు. ఆయన కొలువు దొరికనియెడల నింక దేశాలు తెగించిపోయెదను ఏమి నాయదృష్టము. ఆయన యీలాగుననే వచ్చుచున్నారు. ఆయనకే-బావా? ఇంక బౌద్ధుని నేఁజేసిన బౌద్ధుఁడేసరి.

(చంద్రమౌళి సేవకునితోను విజయునితోను ప్రవేశించును)

చంద్ర.—(సేవకునితో) నీ వాలాగునఁజేయుము. సాయంత్రము అయిదుగంటలకు మించకుండ వంట సిద్ధము చేయించుము. ఈయుత్తరము లెవ్వరివి వారి కిచ్చివేయుము బట్టలన్నియు మూటకట్టుము. వసంతకుని వేగముగా మాబసలోనికి రమ్మనుము.

(సేవకుఁడు నిష్క్రమించును.

గోపా.—బావా! ఆయనకే.

కృష్ణ.—ఈశ్వరుఁడు మీకు సుఖమనుగ్రహించుఁగాక,

(అని నమస్కరించును.)

చంద్ర.—చిరంజీవ! నాతో నీకేమిపని.

కృష్ణ.—ఈతఁడు నా బావమఱఁది. బీదకుఱ్ఱవాఁడు.

గోపా.— వకట్టువాఁడను కానండి. భాగ్యవంతుఁడయిన బౌద్ధుని సేవకుఁడను సంగతిని నాబావగారు మనవిచేయును.

కృష్ణ.—ఆర్యా! ఈతనికి సేవకవృత్తియం దభిలాషమెండు.

గోపా.—వెయ్యి మాటలేల నేను బౌద్ధుని కొలువుకుదిరియున్నాను నాయభి
లాష నా బావగారు చెప్పెదరు.

కృష్ణ —తమతో మనవిచేయఁగూడదు. అయినను క్షమియింపుఁడు. ఈతనికి
నీతని యజమానునకు తాత మనుముల వరుస యగుచున్నది. సవతిపోరు

గోపా.- అనోదంతా యెందుకు ? నిజ మేమనఁగా బౌద్ధుఁడు నన్ను పీడించు
చుండుటచేఁ గష్టముగానున్నది. పెద్దవాఁడు నా బావగారు పైసంగతి తమతో మనవి
చేయును.

కృష్ణ.—కొన్ని పాపురము తెలిసవారికిఁ గానకగాఁ దెచ్చినాను. నా కోరిక
యేమనఁగా-

గోపా.—అంతెందుకు ? అయ్యా ! ఆకోరిక నన్నుగఁ జెంపరే ఈయన నాకోరిక
వెల్లడిచేయును. అతఁ డయిననేమి ? నేనయిననేమి ? పెద్దవాఁడు బీదవాఁడు అం
నయే చెప్పును.

చంద్ర.—ఇద్దఱును మాటలాడక యొక్కరే యదేమో చెప్పుఁడు.

గోపా.— ప్రభువుగారి కొలువు కోరుచున్నాను.

కృష్ణ —సంగతి యంతయు నింతే.

చంద్ర —నేను నిన్నెఱుంగుదును. సరే అలాగే భాగ్యవంతుఁడగు బౌద్ధుని
కొలువువిడిచి బీదవాఁడనగు నాసేవ జేయ నంగీకరింతువేని నీయభిమతమే కానిమ్ము.
చార్వాకుఁడు నీవిషయమై నాతో నేడు మాటలాడినాఁడు.

గోపా.—ప్రాతిసామెత మీరును బౌద్ధుఁడును పంచుకొనిన ట్లున్నారు తమకు
దైవానుగ్రహము కలదు అతనికి ధనము కలదు.

చంద్ర —బాగుగాఁ జెప్పితివి. నీవును నీబావమఱదిని వెంటబెట్టుకొని బౌద్ధుని
కడ సెలవుగైకొని నాబసకురమ్ము. (సేవకునితో) ఓరీ ! ఈతనికి, నందతివలెఁ గాకుండ
మంచిదుస్తు కిమ్ము

గోపా —బావా ! ఇంకపద ! నాకుఁ గొలువుదొరకదా ! నాకు నాలుక లేదా
మంచిది (అరచేయిచూచి) నాపాటి యదృష్టవంతు డేడీ ? ఓఢ్రదేశపు పండితుని
వచ్చి గ్రంథముచూచి చెప్పువనుము నా కాయుర్దాయ రేఖ కదుచిన్నది. భార్యారేఖ
కూడచిన్నదే నాకుభార్యలు పదునైదుగురా ? ఇంతేనా పదునొకర్రు పూర్వసువాసి
నులు తొమ్మండుగురు కన్యలు. ఒక్కపురుషున కింతమందేయుండుట బాగుగా నున్నది

కాదు. మూఁడుజలగండములు. హంసతూలికా తల్పపుటంబు చేత నొకగండము. ఇఁకను చిన్న గండములుగలవు లక్ష్మి యొక కాంతయే యైనయెడల, నిన్ని నాకుఁగలిగి యందు కామెయోగ్యురాలే. బావారమ్ము. కన్నుమూయునంతలో బొద్దుని సెలవుగైకొని వచ్చెదను.

(గోపాలదాసు, కృష్ణదాసు నిష్క్రమింతురు.

చంద్ర—విజయా! ఇటుచూడుము. ఈసామ్ముతోఁ గావలసిన సామగ్రినికొని త్వరితముగారమ్ము ఈరాత్రి సామిత్రులకు విందు చేయఁదలంచితిని. త్వరగాపొమ్ము.

విజయ.—మంచిది. శక్తి లోపములేక చేసెదను.

(వసంతకుఁడు ప్రవేశించును)

వసంత.—చంద్రమౌళియెక్కడ ?

విజయ.—అదుగో. ఆలాగు వెళ్లుచున్నారు.

(విజయుఁడు నిష్క్రమించును.

వసంత —చంద్రమౌళీ !

చంద్ర —వసంతకుఁడా ?

వసంత —నాదొక కోరికగలదు.

చంద్ర —అది సెలవిచ్చెదను.

వసంత—నీవు కాదనరాదు నేను నీతో మహేంద్రపురికి వచ్చెదను.

చంద్ర—సరే, మంచిది. కాని యీమాటవినుము. నీవెప్పుడు మోటుగాను పరుషముగాను అడవిమానిసివలె మాటలాడుదువు. నీపద్ధతి కలవాటుపడిన మాకుఁ దప్పుగాఁదోఁచదుకాని నిన్నెఱుంగనివారు వేలుగఁజూతురు. కావున నీవు వాక్పారుష్యము మాని నమ్రతఁబూని శాంతముగానుండవలెను లేకున్న నిన్నుఁబట్టి నన్నుఁగూడ నట్లే యోచింతురు. ఆపయిని కార్యభంగముకాఁగలదు- (మనము వెళ్లున దత్తవారింటికి)

వసంత—చంద్రమౌళీ, విను నేను నమ్రతవహించి మరియాదగా మాటలాడెదను చీటికిమాటికి లేనిపోని యొట్లుపెట్టుకొనను భగవద్గీతలఁ జేఁబూని భక్తునివలెఁ గనంబడి ప్రార్థించునపుడు టోపీతోఁ గనులుమూసికొని "ఓం తత్సత్" ను పద ముపయోగించుచు మా సలమ్మను సంతోషపెట్టుటకై వేసిన వేషమువలె నాగరికతచూపెదను- ఇట్లు యనియెడల నింకమూందెన్నఁడు నన్ను నమ్మకుము,

చంద్ర—సరే, చూచెదముగదా-

వసం—కాని యీరాత్రిమాత్ర మట్లుండనుసుమీ, ఈరాత్రిసేయు నా చర్యను బట్టి నీవేమియు ననరాదు.

చంద్ర—సరే, వినోదముకొఱకే మిత్రులందఱుఁ జేరుచున్నారు గనుక నీసంతోషము కనుఁబఱుప నవ్వుచు త్రుళ్లుచు నుండుము- మంచిది, నాకుఁ గొంచెముపని యున్నది.

వసంత—నేను ప్రభాకరుఁడు మొదలగు వారికడకుఁ బోవలెను-రాత్రిభోజన సమయమున దర్శనము.

(నిష్క్రమింతురు.

రంగము 3.

చార్వాకుని యిల్లు.

[పద్మినియు-గోపాలదాసు ప్రవేశింతురు]

పద్మిని—ఓయీ! నీవు మాతండ్రిగారి కొలువు చాలించుకొనినందుకెంతో విచారముగా నున్నది మాయిల్లొక నరకకూపమువలె నున్నను, అట్లుతోఁపనీయక యేదో వినోదము చేసి సంతోష పెట్టుచుండెడివాఁడవు మంచిది గోపాలదాసూ! నీకు సుఖమగుగాక! ఈమాడఁగైకొమ్ము; నీక్రొత్తయజమాని యాధితిగా నేటిరాత్రి భోజనమునకు ప్రభాకరుఁడుగారు వత్తురు. ఆయన కీయుత్తరము రహస్యముగానిమ్ము నేను నీతో మాటలాడుట మాతండ్రి వినగోరను-

గోపా—అయ్యో! నేను చెప్పఁదలఁచినదాని నాకన్నీరే వెల్లడిచేయును. సుందరాంగీ! పద్మినీ! సెలవు తీసుకొనియెద. ఆఁడుదానివలె నాకు గన్నీరు వచ్చుచున్నది.

పద్మిని—గోపాలదాసూ? పోయిరమ్ము, అది యేమిపాపమోగాని నాతండ్రి కూఁతురనని చెప్పుకొనుటకు సిగ్గగుచున్నది. నే నాతని కుమార్తె నౌదునుగాక, ఆతని గుణములు చేష్టలు నాకుఁగిట్టవు ఓ ప్రభాకరా! నీబాసలు కార్యములుగాఁ బరిణమించినచో నాకీబాధవదలి నేను హిందువునై నీప్రియభార్య నయ్యెదను.

(నిష్క్రమింతురు.

రంగము ౪.

ధర్మపురి వీధి

[వసంతకుడు, ప్రభాకరుడు, హరదత్తుడు, చారుదత్తుడు ప్రవేశించుచున్నారు]

ప్రభా—భోజనసమయమందు మనము సన్నగాజారి మాబసలో మారువేషములు వేసికొని యొక్కగంటలోc దిరిగినత్తము.

వసం—మంచిసన్నాహము చేయలేదు.

హర—ఇప్పటి కింకను కాగడాపట్టువారినిc గుదర్చలేదు.

చారు—సన్నాహాలోపముండిన బాగుగానుండదు, సన్నాహమేమియు ... కావున మనము మారువేసములువేయ ... నుట యుత్తమము.

ప్రభా—ఇప్పుడు నాలుగు గంటలయినది, ఇంకను రెండుగంటల వ్యవధి యున్నది.

(గోపాలదాసు ఉత్తరముతోc బ్రవేశించును)

గోపాలదాసా! వార్తలేమి?

గో—మరియుత్తరముc జిత్తగించిన వార్తలు తెలియcలవు.

ప్రభా—ఉత్తరముపుచు కొ) ఈ వా నేనెఱుగుదును, చక్కనిదస్తూరీ! ఈ ... ముకంటను ఇది వ్రాసి హస్తము మతింతయుం ... నుండును;

సంశ—వం... వార్తలాయేమి?

గోపా—చిత్తము! సెలవుతీసుకొనియెద.

ప్రభా—ఎక్కడ కేగెదవు?

గోపా—నాప్రాంతయజమానుcడగుబొద్దులిc గ్రొత్తయజమానునిగారింట దు కాహలాయము సేయవలెను.

ప్రభా—ఇది బహుమతిగా గైకొమ్ము. తానువ్రా న ... త ... న హాస్యముగాc బ... c జెప్ప... పొమ్ము.

గోపా—చిత్తము. నిష్క్రమించును

ప్రభా—ఆరు లారా కాగడావాcడు ... కినా డు ను హో ండుగను సిద్ధముగానుందురా

మార—అందుకొఱకే యిప్పుడే వెళ్లెదను.

చారు—నేనును అట్లే చేసెదను.

ప్రభా—సరే, ఒకగంట పోయినతరువాత వసంతకుని బసలో నన్నుఁ గలిసి కొండు.

చారు—ఆలాగే.

(మారదత్త చారుదత్తులు నిష్క్రమింతురు)

వసం—ఆయుత్తరము పద్మిని వ్రాసినదికాదా ?

ప్రభా—అంతయును నీకు జెప్పెదను.

చ. జనకుని యింటనుండి దనుఁజయ్యన నేఁగొని పోవుపద్ధతిన్
దనచెయి జిక్కినట్టి నగ నాణెములన్ దనమూట వేసపుం
బనికను వైనభృత్యు జన స్త్రీగణంబు గ్రహించి యీమనుటల్
వనిత లిఖించెసుమ్మి ప్రియ ... దయ తర్కంబునన్.

సాధువర్తనయైన యామూఁకనుబట్టియే బాధ్యున కెప్పుడైనను సామర్థ్యముకలుగవలెను పతితుఁగు బాధుని కుమార్తెకగునను నేమోకాని లేకున్న నామెకెప్పుడును దురదృష్టము పట్టనేరదు, రమ్ము. నవుచుచు నుత్తరము చూతువుకాని. పద్మినియే నాకాగ దావాఁడునుమా ?

(నిష్క్రమింతురు.)

రంగము ౫.

చార్వాకుని యిల్లు.

[చార్వాకుఁడు-గోపాలదాసుఁ బ్రవేశింతురు.]

చార్వా—వృద్ధుఁడవగు నాకును చంద్రమౌళికిని గలభేదము నీవేకనిపెట్టగలవు. (తలుపుతట్టుచు అమ్మాయీ పద్మినీ ! (గోపాలదాసుతో) నాకంటెచిన్నదని నట్లింత మెక్కి తినరాదు. (తలుపుతట్టి) అమ్మాయీ ? పద్మినీ ! (గోపాలదాసుతో) గుఱ్ఱుపెట్టి నిద్రించుచు బట్టలుఁ జించుకొనరాదు. (తలుపుతట్టి) అమ్మాయీ ? పద్మినీ ! నేను పిలుచుచుంటి .

గోపా—అమ్మా పద్మినీ! (అని పిలచును)

చార్వా— వేల లిచెదవు ? నిన్ను పిలువమనలేదే.

గోపా—నీవెప్పుడు చెప్పించుకొననిది యేపని చేయ వలెకదా తమ రాక్షస సెలవిచ్చిరి. అందుచేత నిప్పుడు తమరు చెప్పకుండ నే పిలిచితిని.

(పద్మిని ప్రవేశించును)

పద్మి—పిలిచినారా ? యెందుకు ?

చార్వా—అమ్మాయీ ! పద్మినీ ! న రాత్రి యిందుకుఁ బిలిచినారు అఁగో తాళము చెవులు. వారు నన్నుఁ బ్రేమచేఁ బిలువలేదు. నన్ను బ్బ వేయుదురు: నేను పగచేత నేబోయి యా దూబజీ హిందువునకు వ్యయమెక్కువచేసెదను. అమ్మా పద్మిని ఇల్లుపదిలము. నాకక్కడికి వెళ్లుటయే యిష్టము లేదు.

క. ఎంచఁగ సాధనముఁచిన
సంచుల గతరాత్రి నేను స్వప్నములో న్
గాం తిఁ గావు నేదో
వం రాగ దటంచు వ్యసనముకలిగెన్.

గోపా—అయ్యా ద చేయుఁడు. నాయజమానుఁడుగారుతమరాకకు నిరీక్షించి యుందురు. త దిట్లు.

చారా —తగదిట్లు-నిజముగాఁ దిట్లు తిట్టును.

గోపా—వా రందఱొకచోఁజేరి యేదో పన్ను చున్నారు. వారు మారువేసములు వేసికొందురని నేనుచెప్పను. మీకుఁ గనుప నయెడల నాలుగేం క్రిందట (శా ణ మంగళవారము కార్తీక సోమవారమునాఁడు వచ్చినపుడు సాయంత్ర మూఁడు గం లవేళ నాముక్కునుండి నెత్తురుకాఱినది. అందుచేతనైయుండును.

చారా —ఏమీ మాఱువేసములా ? హోలీపండుగా యేమి ? పద్మినీ : వినుచున్నావుగదా.

చ. తలుపుల మూయవమ్మ మఱి తప్పెట తాళము చప్పుడైనచో
వడివడి నెక్కకమ్మ తలవాకిటపై కిటికీలపైకి వీ
ధులఁబడి వెఱ్ఱివేసములతోఁజను హిందులఁ దొంగిచూడ క
యుయ లువులు నాగృహంబు సొఱ ండగ మూ ము జా కంబులన్.

ఈదినంబున ందునకేగ బొత్తుగా చ లేము ్లైను. -ముందు దువుము వచ్చుచు టినని చెప్పను.

గోపా—నేను ముందుగఁ దజెదను-(పద్మితో) ఈతఁడెంత చెప్పిన చెప్పుఁగాక. కిటికీలోనుండి చూచుచుందుము.

సుందరాంగి చూచిమెచ్చు
హిందువిప్పుఁడిట్లు వచ్చు

(అని నిష్క్రమించును.)

చార్వా—ఆబానిసకొడు కేమి చెప్పుచున్నాఁడు ?

పద్మి—అమ్మా పోయివచ్చెద నన్నాఁడు-మఱేమియు లేదు.

చార్వా—వీఁడు మంచివాఁడే కాని తిండిపోతు. నత్తవలె నెమ్మదిగాఁ బని సేయును. అడవిపిల్లికంటె నెక్కువగాఁ బగలు నిద్రించును. ఇట్టిసోమరులు నాయింట నుండఁ దేరఁగనుక విడిచితిని. బదులు తెచ్చుకొనినసొమ్ము పాడుచేయుటలో సాహాయ్యపడుటకై వీని నప్పగించితిని. పద్మినీ ! లోపలికిఁ బొమ్ము. నేను త్వరగానే వచ్చెదను. నేనుచెప్పినట్లు తలుపులు వేసికొమ్ము బాగుగా బంధింపఁబడినది చక్కగా సాధింపఁబడు నను సామెత పొదుపుగలవారు మఱతురా ?

(నిష్క్రమించును.)

పద్మి—మంచిది, ఇంక నాయాస వదలుకొనుము. నాయదృష్టము పండినయెడల నింక నాకు దండ్రివిగావు నేను కూఁతురనుగాను.

(నిష్క్ర మించును.)

రంగము ౭.

(మాఱువేసములతో వసంతకుఁడు హరదత్తుఁడు ప్రవేశించుచున్నారు)

వసంత—ప్రభాకరుఁడు మనల నీయింటిదగ్గఱనే నిలువుమని కోరెను.

హర—ఆతఁ డాలస్యము చేసినాఁడు.

వసంత—కాముకులు నిర్ణీతసమయమునకు ముందే సాధారణముగాఁ గనిపెట్టి యుందురు- ఈతఁ డాలస్యము చేయుట య తమే.

హర—కాముకులు తమకార్యము భంగముకాకుండుటకై మన్మథుని చిలుక రథముకంటె పదిరె వేగముతో వచ్చి పరస్పరము కలియుటకు నెంతో యాతురతతో నుందురు- కా్యమయినపిదప నట్లుండరు.

వసంత—నిజమే.

క. విను మీభోజనము నకును
మును పాకలి యుండుఁగాని పూర్ణముగా భో
జనమైన పిదప సైతము
జనునకు నెట్లుండఁగలదు చక్కఁగ చెపుమా.

ఎన్నియో చిత్రనడకలు నేర్చినట్టిమ వానినన్నిటిని జూపి క్రమ్మఱఁ దొంటి జవ సత్త్వములతోఁ జూపఁగలదా ?

ఉ. అరయు దూబయై వలెనె యౌవనవంతుల పోల్కి యోడలున్
తోఁపు భూషణంబులనితోఁ జెడు చాపలతోడ మోహపుం
వారిధి వ చలాత్మయగు వార వధూటినిఁ బోలుగాలి యా
ధారము గా బయల్వెడలి దారిని దుర్వ్యయమున్ దుపాను పెన్
బానిఁ జిక్కి రూపుఁ జెడి బల్ శిథిలాకృతి తో రేవులన్
జేరదు గాని తొంటి జులనీటును గోటును నిల్వ నేర్చునే:

(ప్రభాకరుఁడు ప్రవేశించును)

హర—ప్రభాకరుఁడదుగో. ఈయంశము గూర్చి తరువాత మాటలాడుదము.

ప్రభా—ప్రియమిత్రులారా! నాకై చాలసేపు కనిపెట్టుకొనియున్నారు.

తే గీ. నన్నుఁ గూర్చి రీక్షించి యున్న మిమ్ము
నాపిన పనిగా నేనా లేదు
సతులకై మీరు దొంగవ ములు వేయు
నపుడు మీ కొఱకెట్లై నాగియుందు.

దిదియే నా మామ రి బాసుని యిల్లు. ఎవ్వరు లోపల ?

[కృష్ణవాని మముతో పద్మిని మేడపై నున్నట్లు ప్రవేశించును.

ప —మాటధ్వని పట్టి పో తిని కాని మఱింత నిశ్చయముగా తెలియఁగోరెద. ఎవ్వరు మీఱు ?

ప్రభా—నీ ప్రియుఁడగు ప్రభాకరుఁడు.

పద్మి—నిజముగా నా మనోహరుఁ యిన ప్రభాకరుఁడేనా ? నే నెవ్వరి నింతకంటెఁ బ్రేమింతును ? నేను న గుదునో కానో వు తప్పు మ యె ఱుంగుదురు ?

ప్రభా—నీవు నాదాన వగుట మన నెఱుఁగును దేవు డెఱుంగును.

పద్మి—ఇదిగో ఈపెట్టె నందికొనుము మనశ్రమమునఁ దగిన ఫల మిచ్చును, రాత్రి యగుటచే నాకు సంతోషముగా నున్నది నన్నానవాలు పట్టలేవు. నాపూలు వేసము నాకే సిగ్గు. కామమంథత్వ మిచ్చును. కావున కాముకులు తమ తప్పు లెఱుం గరు, ఆ శైలిత్రిగిరేని మన్మథుఁడే నావేసముఁ జూచి సిగ్గుపొందెడును.

ప్రభా—దిగిరమ్ము నీవే నాకు దారి చూపవలెను కాగడా పట్టుము

పద్మి—నా సిగ్గునకుఁ దోడు దీపముకూడ పట్టవలయునా ? నాసిగ్గే నన్ను నిజ ముగా బయలు పుచ్చుచున్నది దానికిఁ దోడు దీపము పట్టుట భేరికి జోకొట్టుటవంటి ది. నేను దాగి యుండవలెను

ప్రభా—ప్రియురాలా ! నీవే దాగియున్నావు నీ యందమగు బాలకుని వేష ముతోనే రమ్ము. చాల రాత్రియైనది చంద్రమౌళి విందునకుఁగని పెట్టుకొని యుండును

పద్మి—నుటికొంత ధనముఁ బుచ్చుకొని తలుపులు బిగించి యిప్పుడే వత్తును.

(మేడపై నిష్క్రమించును)

వసం—ఆమె బా కన్య కాదని నా నమ్మకము.

ప్రభా—ఆమెను హృదయపూర్వకముగా ప్రేమింపనియెడల నన్నుఁ బాపము చుట్టుకొనును.

చ, తెలివిఁ బ్రగల్భురాలుగద తెల్వి మెఱుఁగ్ బరికించి చూడఁగన్
ఉలన మనోహరాంగి గద నాకనులుఁ భ్రమియింపవేని ని
ష్కలుషపు ప్రేమఁ జూపినది కావున లిశ్యసనీయురాలెగా
నిలిపెద నట్టివాఁడనయి నిత్యము నామది నామె రూపముఁ.

[పద్మిని ప్రవేశించుచున్నది].

ఏమీ ! వచ్చితివా? ఆర్యులారా! పదండి, మనకై మిత్రులంపఱు వేచియుందురు

(ప్రభాకరుఁడు, పద్మిని. హారదత్తులు నిష్క్రమింతురు).

[సత్యకీర్తి ప్రవేశించును .

సత —ఎవ్వరక్కడ ?

త—సత్యకీర్తి గాదా ?

సత్య—ఛీ, ఛీ, వపంతకుఁడా ! తక్కినవార లేరీ, తొమ్మిది గంటలయినవి, మిత్రులంపఱు పెట్టుకొనియున్నారు. ఈరాత్రి పండుగ లేదు, గాలి యనుకూల

ముగా నున్నది గనుక చంద్రవశాళి యిప్పుడే బయలుదేఱును. మీనిమిత్త. మిరవది మందిని పంపితిని.

వసంత—పంపుగ లేకపోయిన పోనిమ్ము. ఈరాత్రి బయలుదేఱుటయే నాకు పరమసంతోషము.

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

రంగము ౭.

మహేంద్రపురి—వసుమతీ గృహము.

[తూర్యధ్వనులతో మాళవదేశాధీశుఁడు, విజయవర్మ పరివారము, వసుమతి ప్రవేశించుచున్నారు.

వసు—పెట్టెలను కప్పిన పుట్టము తీసి యాపెట్టెలు రాజకుమారునకుఁ జూపుచు తను రిప్పుడెంచుకొనుఁడు.

విజయ—(చూచి) మొదటిది బంగారపుది. దీనిపై నిట్లు వ్రాయఁబడియున్నది.

సురలతావృత్తము- నను మదిఁ గోరఁగ మనుజు లనేకుల్
మనములలోఁ గోరునది లభింపున్.

రెండవది వెండిది, దీనిపై నేమో వ్రాయఁబడి యున్నది.

చంద్రవదనావృత్తము—దీనిఁ బడయుంగఁ దాను తగి యుండున్
దాని ననుఁ గోరఁ మానవుఁడు పొందుఁ.

మూడవది సీసపు పెట్టె. మోటుతనముఁ జూపుచు నేమో చెప్పుచున్నది.

వసుధావృత్త—ననుఁ గోరినచోఁ దన కుండెడు దా
నిని దాచక తెంపున నీయవలెన్.

కాలతాముళీ. నే నెంచున సరైయె యెట్లు తెయును?

వసు—రాజకుమారా! ఇందొక దానిలో నావిగ్రహమున్నది. దా నెంచిన నేను నీదానను.

విజయ—ఈశ్వరుఁడు నాయోగ్యతకుఁ దోడ్పడును గాక! ఈపై వ్రాలందిగి చూచెదను. సపు పెట్టెపై నేమియున్నది

వసుధావృత్తము— ను గో చోఁ దన కుండెడు దా
దాఁచ తెంపు యవలెన్.

ఇచ్చివేయవలెనా ? ఎందుకు ? సీసమునకా ? దీనికి సాహసించి యిచ్చివేయ వలెనా ? ఈపేటిక బెదరించుచున్నది.

తే. గీ. మంచిలాభంబుఁ బొందంగ నెంచికొనుచు
నున్నదంతయుఁ దెగువతోఁ నొసగుచుండ్రు
పనికిమాలిన పయిపయి వన్నెలకును
పరువు లెత్తునె ? బంగారువంటి మనసు ?

కావున సీసమునకై సాహసించి నా కున్నదంతయు సమర్పించుకొనను. నిర్మలకాంతితో మెఱయు రజితపేటిక యేమి చెప్పుచున్నది ?

చంద్రవదనావృత్తము—దేనిఁ బడయంగన్ దాను తగియుండుకా
దా ననుగోరన్ మానవుఁడు పొందున్.

తన పాత్రతకుఁ దగినదా ? మాకవాధిపా ? యించుక యోచింపుము. నిష్పాక్షికముగా నీయోగ్యత విచారించుకొనుము.

ఉ. క్రిన్నన పక్షిపాతమునఁ గాక త్వదర్హత నెంచుకొమ్ము నీ
యెన్నికఁ జూచుకొన్నయెడ నెంతకునైననుఁ జాలుఁ గాని యీ
యన్నుల మిన్నకున్ దగిన యర్హత కల్గక పోవునేమొ యి
ట్లెన్నుచు సంశయించు టది హీనముగా నను జేనె యెంచుమో.

నా కేది తగునో దానినే కదా బడయుదును. ఆ కాంతామణియే నాకుఁ దగును.

తే. గీ. ఘన కులీనతచేత భాగ్యంబుచేత
శిష్టగుణసంపదలచేత శీ[illegible] చేత
వి యన్నింటి మించెదు ప్రేమచేత
నువిద మిన్నకు నేనె యర్హుండ నగుదు.

ఈపెట్టెను గోరకుండ నింకఁ బైకేల పోవలయు ? అయినను సువర్ణపేటిక యింతకంటె నేమి చెప్పునో చూచెదను.

సురలతావృత్తము- నను మది గోరన్ మనుజు లనేకుల్
మనములలోఁ గోరునది లభించుకా.

కాంతామణినే లోకులందఱు గోఱుదురు.

సీ. ధార[illegible] లి నవతారమొందిన దేవతాకన్య యననొప్పు తరుణి నెలమి
ముద్దాడ గోరుచు మ్రొగుచుండిరి నృపకాముకుల్ పుడమి నల్గడలనుండి

కనులపండువుగాంగఁ గాంతామణినిఁ గాంచఁ బ్రఖ్యాతివడసిన రాజపుత్ర
వరుల రాకల ఘోరవమ్ము లెడాగలు రమణీయ రాజమార్గంబు లయ్యె
స్వర్ణముఖంబున నుమియంగఁ జడల నోరయు
నూర్మి కాశీకరము లొప్పునుదధి యడ్డు
గామి దాని కాలువవలెఁ గడచు చుండి
కాంతకై వత్తురు విదేశ కాముకులును.

ఈమె దివ్యపట మీ మూటిలో దేనిలోనో గలదు. అది సీసపుపెట్టెలో నుండునా ? అట్లు తలఁచుట చాల నీచపు టూహ. ఈమె కట్టి విడిచిన బట్టలయిన నందుంచఁ దగదు. మేలిమిబంగారుకంటెఁ బసిరెట్లు విలువతగ్గిన వెండిపెట్టెలో నామె పట ముండునా ? శుద్ధ పాపపు తలంపు. అట్టిదివ్యసుందరీ రత్నము బంగారమునకుఁ ద న దానిలో నుంచఁబడదు పూర్వము శ్వేతద్వీపమందు నాణెములందు దేవతాకనా రూపము బంగారుపైఁ జెక్కఁబడినది. ఈదేవతాకాంత విగ్రహముకూడ బంగారు నుండకపోదు దీని తాళ మిమ్ము. దీని నెంచితిని. నా యదృష్టమెట్లున్నదో.

వసు—రాజకుమారా! అదిగో తాళముచెవి. నాపట ముందుండినను నే నీదాననే

(విజయవర్మ బంగారుపెట్టె తెరచును)

విజయ—అయ్యో ! దైవమా ! ఇందేమి యున్నది. పీనుగు తలయున్నది. అందు కూన నేత్రావయవమం దేమో వ్రాయంబడి యున్నది. అది యేమో చదివెదను?

సీ ఎన్నిసారులు నీవు విన్నావు మెఱయుచుండిన దెల్ల పసిడికాదనుచుఁ జెప్ప
పలువురు తమ జీవములె యమ్మియున్నారు నారూపు చూచి యానందమొంద
పసిఁడి పూతలచేత భాసిల్లుచుండు గోపురములఁ దలుచుగా యిరవులుండు
నీ ధైర్య మున్నంత బా యుండిన వయువంబు నిండు యౌవనంబు
యోచనము చాల క్షమె యొనర నేని
నొందకుందు విటువంటి యుత్తరంబు
నీవు తలఁచిన పని యెల్ల నీ గా
వేగ నీ పురి కింక నీ వేగ యు

నిజముగా నీక్లుకాఱినది శ్రమవ్య మైనది. తాపమా ! ఇం ఁ మ్ము. శైత మా రమ్ము. వసుమతీ! సెలవు. వ్యసనక మగు సెలవు గైకొనుటకు మ సెలు విచారముగా నున్నది. ఓడిపోయినవా రిట్లే వెడలెదరు. (అని నిష్క్ర మి చును)

వసుమతి—చల్లగా వదలినాడు. తెలుసు కేయుము. ఈసన్నము గలవా రందఱు నన్ను నిల్లే రెంతురుగాక !

(అందఱు నిష్క్రమింతురు)

రంగము ౨.

ధర్మపురి—వీధి.

[హారదత్తుఁడు చారదత్తుఁడు ప్రవేశించుచున్నారు].

హార—చంద్రమౌళి యోడ నెక్కి ప్రయాణము చేయునపుడు చూచితిని. వసంతకుఁడు వెంబడించెను కాని వారి యోడలోఁ బ్రభాకరుఁడు లేఁడు నిశ్చయము

చారు—దురాత్ముఁడగు బాలుఁడు తన బుడిబుడి యేడ్పులతో రాజుగారితోం జెప్పుకొనెను. చంద్రమౌళి యోడను వెతకుటకై రాజుగారు తానితో వెడలిరి.

హార—వారాలస్యము చేసిరి. వారి రాకకు ముందే యోడ వెడలెను. ప్రభాకరుఁడు తన ప్రియసఖి యగు పత్నితో నొక చిన్నపడవలో వెళ్ళుచుండఁగాఁ జూచినట్లు రాజుగారి కెరోతెలియఁజేసిరి. ఇటియుకాక చంద్రమౌళి వెళ్ళు యోడలోఁ బ్రభాకరుఁడు లేడని సత్యకీర్తి నమ్మకము పుట్టఁజలికెను

చారు—వీధులఁబడి శెట్టిశెట్టి కూతలతో నంత యొడలు తెలియక వింతగను అవకరముగాను పలువిధముల కుక్కవలె నేడ్చెడి బొద్దుశెట్టి వాని నిదివఱకెక్కడనుఁ జూడలేదు "నాకూఁతురు! అయ్యో నా మాడలు! ఆయ్యో నాకూఁతురు! ...దువుని తగులుకొనిపోయినది అయ్యో నా హిందూమాడలు. న్యాయ మేది ? ...ట్టి మెక్కడ ? నా సొమ్ము! నా కూఁతురు ! ఒక మూట కట్టిన సంచి ! రెండు ...ంచులు ! ఆ తను రెట్టింపు నా కుమార్తె తీసికొనిపోయినది. నగలు రెండురత్నములు రెండు మేలుజాతి వజ్రములు నా కుమార్తె యెత్తుకొని పోయినది. న్యాయము కనిపెట్టుఁడు నా కూఁతురును కనుగొనుఁడు. ఆమె రత్నములను ధరించియున్నది. అయ్యో నా మాడలు" అని పలువిధముల నఱచుచుఁ దిరుగుచున్నాఁడు.

హార—అవునవును. ఈ ధర్మపురిలో బాలురందఱు వారి వెంటఁబడి "వాని ...జములు వాని కూఁతురు వాని మాడలు" అని యెగతాళి చేయుచున్నారు

చారు—ఉత్తముఁడగు సత్యకీర్తి గడువు దినము నాటికి బాకినిఁ దీర్చవలెను లేనియె... నిందుకు బొద్దుఁడు క్రూరము చూపును.

హార—చక్కఁగా జ్ఞాపకము చేసితివి. నిన్న నే నొక వరాసువానితో మాట

లాడుచుండఁగా మనదేశపు టోడ యొకటి మిక్కిలి విలువగల సరకుతో శ్వేతద్వీపమునకును తమ దేశమునకు నడుమనున్న సముద్రపు పాయలోఁబోయినదని చెప్పినాడు. అతఁడా సంగతి చెప్పఁగానే సత్యకీర్తి దేమో యని తోఁచినది ఆతనిది కాకుండుఁగాక యని రహస్యముగా నీశ్వరుని వేడితిని.

చారు—నీవు వినిన యంశము సత్యకీర్తితోఁ జెప్పుట యుత్తమము. కాని హఠాత్తుగాఁ జెప్పకుము. గుండె పగులునేమో!

మ—ఆతనికంటె దయాళువింక నీలోకములోఁ బుట్టంబోఁడు. చంద్రమౌళి త్యకీర్తి యి దొరుల విడుచునప్పుడు చూచితిని చంద్రమౌళి తాను సాధ్యమగునంత వేగముగా చ్చెదనని చెప్పఁగానే త్యకీర్తి "అట్లు సేయకుము- నాకొఱకై నీకారము చెఁగొట్టు కొనకుము చంద్రమౌళీ! కార్యము జయించువఱకు నిశ్చలచిత్తముతోఁ బనిసేయుము. మోహావేశమగు నీ మనసులో నేను బొద్దుని వా సియిచ్చిన పత్రపు సం తి నీ తలఁపునఁ బాఱనీయకుము. ఎల్లప్పుడు ంతోషముగానుడుము కామ ంత్రములో నామెను మచ్చిక జేసికొనుటకై నీబు ని బాగుగా వి యోగపఱుపుము" అని చెప్పను.

చ. కనులకు బాష్పబిందువులు గ్రమ్మఁగ మిత్రునిఁ జూడలే మై
మునుఁ బె కుక మ ల్చకొ పొంగెడి దుఃఖము నా కొంచుఁ బే
ర్మినిఁ జెయి వెన్క కున్ బఱ మి ని జేతిని జేయి వేసి పం
పెను తన మిత్రునిన్ మిగుల వింతగ గొప్పవిచార మొందుచున్.

చారు—సత కీ యాతని నిమిత్తమే యీప్రపంచమునుఁ బ్రేమించినట్లు తోఁచెడిని. మ మిత్ర డతివేగముగాఁ బోయి యాతని మ సునంద విచా మును మన వేడుక మాటలచేత బోగొట్టుదము రమ్ము.

హర—అలాగుననే చేయుదము

రంగము ౫.

మహేంద్రపురి—వసుమతీ గ హము.

[పరిచారికతో చతురిక ప్రవే ంచును.

చతు—తొ పడు త్వర డు. నిన్ను వేడెద త్వరితముగా దె (ము కాశ్మీరదేశాధిప ప్రమాణము ని పెట్టె నెంచ దయచే చున్నాను.

(తెరలో తూర్యధ్వనులు).

[కాశ్మీరాధిపతి, వసుమతి, అనుచరులు ప్రవేశింతురు]

వసు—రాజకుమారా ! అదిగో పెట్టెలఁ జిత్తగింపుఁడు నా పటమున్న మంద సమును వరించిరేని మనవివాహమహోత్సవము జరుగఁగలదు తమరుతప్పినయెడల మహారాజా ! మాఱుపలుకక యిక్కడనుండి వెంటనే వెళ్లిపోవలసివచ్చును.

కాశ్మీ—కాంతామణీ ! మూఁడు విధులననుసరింపఁ బ్రయాణము చేసితిని.

ఉ. ఎంచిన పెట్టెయేదో మతి యొక్కరికెప్పుడు చెప్పకుంటకన్
ఎంచఁగ రాని దెంచిన మదెప్పుడు నేను వివాహమాడ య
త్నించుట మానివేయుట కదృష్ట విహీనతఁ దప్పపెట్టె నే
నెంచిన వెంటనే పురికి నేగఁ బ్రయాణము చేసివచ్చితిన్.

వసు—వ్యర్థురాలనగు నాకొఱకై యిట్టి దారుణప్రమాణములఁ జేసి వచ్చుచున్నారు.

కాశ్మీ—నేను సిద్ధముగానున్నాను భాగ్యదేవత నామనోరథం బీడేర్పఁగాక. స్వర్ణపేటిక, రజితమందసము, నీచమగు సప్పపెట్టెయునా ?

వసుధావృత్తము. ననుఁగోరినచోఁ, దనకుండెడు దా
నిని దాఁచక తెం, పున నీయవలెన్.

సాహసించి యిచ్చివేయుటకు నీ వింతకుఁ బెట్టె మంచి రూపముతోనున్న బాగుగానుండును. బంగారుపెట్టె యేమిచెప్పుచున్నది ? చూడనిమ్ము

సురలతావృత్తము. ననుమదిఁగోరన్, మనుజులనేకుల్
మనములలోఁ గో, రునది లభించున్.

అనేకులు గోరునదా ? ఆ యనేకులనఁగా !

ఉ. గాలికి నెండవానలకు గుల్లు నుపద్రవ మూహసేయఁగాఁ
జాలక బైట గోడపయి చప్పున గూడును కట్టు పిచ్చుకం
బోలెను గంటికింపాఁగు పూతమెఱుంగులఁ జూచి భ్రాంతులై
బేలతనంబుచూపు నవివేకి జనంబులె యేమొ చూడఁగన్.

అట్టి —మూర్ఖులతో-సముఁడనై సాధారణులవలె పామరుఁడనై యనేకను కోరు దానిని నేనుకోరను. ఇంక రజిత మందసమా ? నీపై నేమివ్రాయఁబడి యున్నదో యొక్కసారి చూడనిమ్ము.

చంద్రవదనావృత్తము దేనిఁబడయఁగన్, తానదగియుండున్
దానినను గోరన్; మానవుఁడు పొందున్.

మిక్కిలి చక్కఁగాఁ జెప్పఁబడినది.

క. తన యర్హత లేకీరీ
తిని నరమాత్రుండు భాగ్యదేవతను మహిన్
గనుగప్పి లేని భాగ్యము
ఘనతను దెచ్చుక చరింపఁ గలుగును చెప్పుమా.

లేని యర్హత నెవ్వఁడును తెచ్చుకొనకుండుఁగాక. ఆహా! కిరుసులు సత్పదవుల్యా, ఉద్యోగములు మొదలగు వానియందు మోసమే లేకుండిన నెంతయోగ్యముగానుండును? నిజమయిన యర్హునికే మరియాదయున్న నెంతో యుక్తముగానుండును. అట్లయిన శిరోవేష్టనము లేని వారెందఱు దానిధరింతురు? అధికారము సాగించు వారెందఱు సాగింపఁబడుదురు? ఇప్పుడు ఘనులమని తిరుగువారిలో నెందఱు హీనులుగానుందురు? కాలవశముచే నిపుడు బొత్తుగా గౌరవములేక యొదిగి యుండు వారెందఱు మాననీయులగుదురు? మఱి నే దీని నెంచుకొనియెద

చంద్రవదనావృత్తము. దేనిఁబడయఁగన్, తానదగియుండున్
దానినను గోరన్, మానవుఁడు పొందున్.

నేను తగినవాడనని తలంచెదను నితాలమిన్ను నాయదృష్ట మెట్లున్నదో చూచెదను.

వసు—అందుఁ గనిపించుదాని కింత యాలస్యమేల?

కాశ్మీ—(పెట్టెత్తిసి యాశ్చర్యముతో) ఇందేమిగలదు. ఏదో వ్రాసినదానినిఁ జూపుచుఁ గన్నుల కిలించు పిచ్చివానితల. దానిఁజదివెదను. కాశ్మీరాధిపా! నీకును వసుమతికి నెంత వ్యత్యాసమున్నది? నాకోరికలకు నాయర్హతలకు నెంత భేదమున్నది?

చంద్రవదనావృత్తము దేనిఁబడయంగన్, తానుతగియుండున్
దానినను గోరన్, మానవుఁడు పొందున్.

నేనే మతిహీనపు తలకంటె మతిదేని దగియుంనా? ఓయీ నాబహుమతి? నాయోగ్యత యింతేనా?

వసు—వేషము సేయుటయు, విచారణ సేయుటయు విరసభావముగల

ప్పి వ్వేయుపనలు.

శాస్త్రి—ఇందేమియున్నది ?

సీ. ఏడుకాకలఁదీఱి యిదిపరి శుభ్రమై, యొసఁగుచుండినదీతి నెప్పటికిని
పొరబాటు పడకుండ నరలు వివేకంబు, నిష్కల్మషంబౌచు నెగడుచుండు
నీడలఁగాంచి మహానువారికి నెప్డు చూడనీవలవంటి సుఖమెగలుగు
తగనిక్షేపము వేసి క్షేంతల, నెఱుఁగుదు నట్లుండె నిదియుఁగూడ
పజ్జకునుఁ జేర్చుకొనుమిచ్చ వ సతిని
నీదు తలఁచందు నేనెప్డు నిలచియుండు
నీవు తలఁచిన పనియంత నీళ్లుగారె
శీఘ్రముగఁ బురికిని దయచేయవయ

నేనిక్కడ నిలిచినకొలఁది బుద్ధిహీనుఁడనే. ఒక్క తెలివిమాలిన తలతోఁ గాంతను వరింప వచ్చి యట్టి రెండుతలలతోఁ జిక్కఁబోవుచున్నాను. వసుమతీరత్నమా ? పోయివచ్చెద. నాప్రమాణ మనుసరించి సహించి యుండెదను.

(నిష్క్రమించును)

వసు—దీపమునై వ్రాలవచ్చిన మిడతవలె నీ రాకుమారుఁ డాశాభంగమొందెను మహాబలుఁ డంతు లందఱు అతిబలశాలి యన్నివిధములఁ జెడినట్లు నేతురు.

చలు—వివాహమరణములు విధివశములనుమాటమెత వృథాగాదు.

వసు—చతురికా రమ్ము. తెలవేయుము.

[దూత ప్రవేశించును]

దూత—అమ్మగారెక్కడ ?

వసు—ఎందు కయ్యగారు ?

దూత—ఎవ్వరో ప్రభువుగారు దయచేయుచున్నారని యొకదూత ధర్మపురినుండి ద్వారముకడ నిలిచియున్నాఁడు. అతఁడు తనప్రియవాక్యములతో మంచికానుకలు తెచ్చియున్నాఁడు. కాముకులకు రాయబారము నడుపుట యందంతటి సమర్థతల చతురుని నెక్కడఁ జూడలేదు.

తే. గీ. ప్రభువురాకఁ దెలుపు రాయబారికివి
గాంచ ముందువచ్చు వసంతకాల దివ్య

సంపదనుసూచనముసేయు చైత్ర దినము
కూడ నింతకి ముదమునుఁ గూర్పదయ్యె.

వసు—ఇంకవ ంపకము నీకాతఁడు బంధువుఁడు కాఁబోలు చీనను జేవ గల్పించి యి[illegible] పొగడుచున్నావు. చతురికా రమ్ము. అంత రమణీయముగా వచ్చు మన్మథుఁడంటు [illegible] గాంచఁ గాంక్షించుచుంటిని.

చతు—నీకంత యభిలాష కనచో వచ్చిన మన్మథుఁడు చంద్రమౌళియే యాగాక !

(అందఱు నిష్క్రమింతురు)

ఇది ఆచంట సూర్యనారాయణరాజుచే నాంధ్రీకరింపఁబడిన వసుమతి నాటకములో

ద్వితీయాంకము.



శ్రీరస్తు.

వ సు మ మ తి.



తృతీయాంకము.

రంగము ౧—ధర్మపురి—వీధి.

[హరదత్తుఁడు—చారుదత్తుఁడు ప్రవేశించుచున్నారు.]

చారు—బజారులో విశేషములేమి ?

హర—ఆఁడువారు సయితము చెప్పుకొనునట్లు పెక్కులోడ లుపద్రవకరముగా నాశనము పొందిన శ్వేతద్వీప సమీపమందున్న సముద్రపు పాయలో విశేష ధనముతో నున్న సత్య[కీ]ర్తి యోడయొకటి పోయినదన్న ప్రవాద మిప్పటివఱకు బద్ధమని యెవ్వరును కొనుచుండుటలేదు.

చారు—ఈప్రవాద మల్లమందు మిగిలిన ముసలిదాని మాటవలెఁగాని మూఁడవ మనుము మగఁడు [చ]చ్చినంతకే దేడ్చెడు నిల్లాలి బొ[ం]కు యేడ్పులవలెఁగాని కల్లమైపోయిన బాగుగానుండును నిజముగా బ్రావిడ ప్రాణాయామము కాకుండ టూకీగా నొకటి రెండుమాటలతో-యోగ్యుఁడయిన సత్యకీర్తి-మిక్కిలి మర్యాదవంతుఁడగు సత్యకీర్తి-అతని మరియాదను వర్ణించుటకు మాటలు లేవుకాని.

హర—వేగన[ము]గా తెమల్చుము.

చారు—నీ వేమందువు ? ఇంకఁ దెమల్చుట కేమున్నది ? ఓడ పోయినది.

హర—అతనికి గలుగు నష్టములలో నిదియే చివరది యగుఁగాక.

చారు—అడుగో చార్వాకుఁడు-ఆబౌద్ధపిశాచమువచ్చి యంతరాయము కల్గింప కుండ [మ]న నలకు ప్రసంగములకు శాంతిఁ జెప్పుదము.

[చారా[కు]ఁడు ప్రవేశించు చున్నాఁడు]

హోయి చా[ర్వా]కా ? వర్తకులలో వార్తలేమి ?

చార్వా—నాకూఁతురు తుఱ్ఱుమని త్రోవతీసిన సంగతి నీకుఁ దెలియదా. నీకం
టె మఱి యెవ్వరి కంత బాగుగాఁ దెలియదు.

హర—అది నిజమే. నీకూఁతురు తుఱ్ఱుమనుటకు టెక్కలను గుట్టియిచ్చిన
దని మాత్ర మెఱుంగుదును.

చారు—అతఁడు మాత్రము పిట్టకు టెక్కలు వచ్చిననని యెఱుఁగఁడా? టెక్క
లు వచ్చినతరువాత తల్లిని వి చి దానితోవను చూచుకొనదా ?

చా —నరకమునకు పోదా మఱి.

హర—దైవము కాక, దయ్యమే విచారణ చేసిన నాలాగే.

చార్వా నా రక్తమాంసములే న రిం నా ?

చారు— ముద్దా ! ఇంతకాల మంటి పెట్టుకొని యున్నాము. ఇంక సంబ
మ యెదిరించు చున్నావా ?

రా —నారక్తమాం ము లనఁగా నాకూఁతు ర మాట.

హర—మసిబొగ్గు కు ణిక మునకు నెంతయం రమో. మాంసమునకు దాని
మాంసమున కం యం ము. సా రణపు సారాయినకు, మంచి ట సారాయినకు
నెంత భేదమో నీ నెత్తురు కును దాని క్తమునకును అంత భేదము. దా కేమిగాని-సత్య
కీర్తికి ముద్రమందు ష్టము తగిలినసంగతి నీకేమయినఁ దె యునా ?

చార్వా—దిక్కుమాలిన వ్యవహారము వాఁడొకఁడు దాపురించినాఁడు. భికారులా
కోరు. దూ రి బాజారులోఁ దలయెత్తి తిరుగవెఱచును. కొన్నాళ్లు సంచి చంకక్రింద
బెట్టి గినాఁడు. అయి ది. తినఁబోయిన దిండిలేదు. అతఁడు వ్రాసియిచ్చిన
దస్తావేజు చూచుకొమ్మనుము. నేనేమో దురాశా పా కుఁడనఁట. ము నుఁ
జూచుకొమ్మనుము. తానేమో ధ ము కువ ం నప్పిచ్చు హిందువఁ . పత్రము
ంగ చూచు కొమ్మనుము.

హర—సరే. వాయిదా దాటిపోయి ను వని మాం ముఁ బుచ్చుకొనియె
దవా రేమి నీ మిలాభము ?

చారా — నా కేమిలాభమా ? వేసి చేపలఁ బట్టుకొ యెద. ఆ లి తీరక
యినను కొ ము తీఱదా న్న లు అవమా పఱిచినాఁడు. అయిదులక్షలు
నష్టము కలిగించినాఁడు. నా ష్టము వ్వులు-నా లాభములు-చూచి నేళాకో
ములు-నా వాండ్రన్న చో నసహ్యము. నా బ ముల డ్డు. నామితు దూరము

చేయుట నాశత్రువుల నెసికొల్పుట. ఇన్నింటికి నేమికారణము: నేను బౌద్ధుఁడనని బౌద్ధునికిమాత్రము కన్నులు లేవా! కాళ్లు లేవా! చేతులు లేవా! అవయవములు లేవా! ఆకారము లేదా! జ్ఞానము లేదా! అపేక్ష లేదా! హిందువులు తినెడి యన్నము తినఁడా? దెబ్బ తినినచో ఆనొప్పి లేదా? ఆరోగములు రావా? ఆమందులు కుదర్చవా? ఆయెండ కెండఁడా? ఆవానకుఁ దడియఁడా? మిమ్ముఁగోసిన నెత్తురు మమ్ముఁగోసిన నీళ్లను వచ్చునా? చక్కిలిగింతలకు మీకు నవ్వులు మాకు నేడ్పులునా? మీకు విషము విషమై మా కమృతమగునా? మీరపకారము చేసిన మే ముపకారము చేయవలయునా? అంతులో మిమ్ముఁబోలినచో నిందులోను మిమ్మే పోలె దము బౌద్ధుఁడు హిందువునకు హాని చేసినవాఁడు చూపు దయయేమి? అపకార మేనా? హిందువుఁడు బౌద్ధునికపకారముఁ జేసిన వీఁడేమి చేయవలసియుండును? అపకారమే మీరు నేర్పిన నేను చేయునది. మీబోధ వృథ చేసికొనక యుండినఁ దప్పుకాదా? అప్పడగనండి.

(సేవకుఁడు ప్రవేశించును.)

సేవ—ఆర్యులారా! మీతో సత్కీర్తిగారు మాటలాడఁదలంచి యింటికడ నున్నారు.

హర—ఆయన నిమిత్తమే యక్కడక్కడ తిరుగాడుచుంటిమి.

చారు—వీనికిఁ దోడింకొకఁడు వచ్చుచుండెను. వీరి కిద్దఱకుఁ దోడు శని బౌద్ధుఁడై రావలెను. అప్పుడు ముగ్గురినిఁ గూర్చెరా.

(హారదత్తుఁడు చారుదత్తుఁడు సేవకుఁడు నిష్క్రమింతురు)

(వినయంధరుఁడు ప్రవేశించును)

చార్వా—ఏమిరా? వినయంధరా? నవద్వీప వార్తలేమి? నాపుత్రిక కనుపించి నదా?

వినయం—ఆమెనుగూర్చి వినుటయే కాని చూడలేదు.

చార్వా—అక్కడ, అక్కడ తిరుగుచున్నది నాగపురిలో రెండువేల మాడలకుఁ గొన్న వజ్రముపోయినది మా జాతికింతటి దురదృష్ట మింతవఱకుఁ బట్టలేదు పట్టినట్లు తెలియలేదు. రెండువేల మాడ లందులో నష్టము ఇంకను విలువగల నగలో తనవస్తువులు ధరించి నాకాళ్లముందర చచ్చిపోయినను బాగుగా నుండెడిది, దానిని పాతిన

చోట నున్నను బాగుగా నుండెడిది. ఆ సొమ్ముసంగతి తెలియులేదు. దానిని వెతికించుట కెంతో సొమ్ము వమ్మైనది. నష్టముపై నష్టము. దొంగ ఎత్తుకునిపోయిన సొమ్ము వెతికించు టకు బైగా వ్యయము. తృప్తిలేదు పగ తీర్చు మార్గములేదు. దుఃఖ కష్టము కరిగిపోవు వాడలేదు. నాకే యీ నష్టమంతయు తగులవలయునా ? జీవచ్ఛవమునై యున్నాను. ఊపిరి విడుతునుగాని గాలి రాదు. ఏడ్చెదనుగాని కన్నీ రావు.

వినయం—మీకే కాదు. తగులకు కూడ నిరా ధ్యదశ పట్టినది. నవద్వీపములో విన్నాను సత్కీర్తిని.

చారా —ఏమి-ఏమి ఏమిటిది నిర్భాగ్య దశయేనా ?

వినయు —త్రిశరమాసం వచ్చుచున్న యోడ కొట్టుకొని పోయినదట.

చార్వా—దే నికి వందనములు. అదినిజమేనా ? అదిసత మేనా ?

వినయం—ఆకారినుం తప్పించుకొని వచ్చిన కొందఱి నావికులతో మాటలాడి

చార్వా—మంచివాండవురా ? మేలువార్త తే తివి ? ఎక్కడికి ? నవద్వీపము లోనా ?

వినయం—మీకుమార్తె యా నవ పములో నొ క రాత్రిలో నెనుబది మాడలు ర్చు చేసినదట.

చార్వా—ఆమాట బాణమువలె నాటినది. ఇంక నాసొమ్ము చూడను. ఒక్క మకామున నెనుబది మాడలు ఒక్క రాత్రి యెనుబదిమాడలు.

వి యం—సత్యకీర్తి బాకీదారులు నాతో నే యీధర్మపురికి వ . సత్యకీర్తి వాలా పోచాళ్ళయుని యన్నారు.

చా —నాకు స తోషముగానున్నది. నేను వా ని పీడించి పీడించి పిప్పిచేసి వేపుక నివేనె ను. పరమసతోషము.

వినయం—వారిలో నొక యొద్ద కొలిపుచ్చుకొని మీకూంతురొక యుంగర మిచ్చినదట. నాకుం జూపినాడు.

చారా —ఛీ! దానిజన్మము కాల నన్ను వు బాధ పెట్టుచున్నావు. నా వాహము కాకముందు తా లో గొ టి . ౖ కోతులనైనను దానినిత్తునా ?

వి నయ—పా స కీ యై యినది.

చారా —నిశ్చయమే వా ఎ ను. ఒకొక పక్షము చి తె తేటలు

గల స్వామివారి నొకని ముందే మాట్లాడి యుంచుము. వారు కోట దాటగానే వారినుండెలు తీయింతును. వారు ధర్మపురి దాటియుండినయెడల నేను కావలసినంత లాభము తీయుఁగలను. వినుచుంధరా? వెడలుము. నన్ను భజనమందిరములోఁ గలిసికొమ్ము. వెళ్లుము. భజనమందిరములో

(అందఱు నిష్క్రమింతురు)

రంగము ౩ — మహేంద్రపురి, వసుమతీ గృహము.

చంద్రమౌళి, వసంతకుఁడు, వసుమతి, చతురిక అనుచరులు [ప్రవేశింతురు]

వసు—ఆర్యా! నా ప్రార్థన మంగీకరించి తమ రొకటి రెండుదినములు పెండ్లి నెంచుకొనకుండ నాగియుండుఁడు. మీకు తప్పపెండ్లి నెంచితిరేని మీ సహవాసము వెంటనే విడువవలసి వచ్చును కావున తాళుఁడు. తమకును నాకును సంఘటన కలుగునని తోఁచుచున్నది. కాని యట్లూహ కలుగుటకు మోహము కారణము కాదు. మోహము కావున నసహ్యమనుకొందురేమో. నా యభిప్రాయము పూర్తిగాఁ దమకు బోధపడినదో లేదో (ముఖ్యముగ అభిప్రాయము సరిగా తెలిబుచ్చలేదు) మీరిప్పుడు పెండ్లి నెంచుకొనుటకు ముందుగా నొకటి రెండుమాసములు మీ రూరకుండుట నాకోరిక. సరియగు పెండ్లి నెంచుమార్గము నేను చెప్పఁగలను. గాని యట్లు చేసినచో ప్రమాణము తప్పినదాననగుదును. కావున నట్లెన్నఁడును చేయను. అలాగునఁ జెప్పకున్నచో మీరు సరియగు మంచను మెంచకపోదురేమో. అట్లు తప్పిపోయినయెడల ప్రతిజ్ఞోల్లంఘనము చేసి సరియయినది చెప్పలేక పోతినిగదా యను పాపపు తలంపున కెడమీయ వలసివచ్చును. మీదృష్టియం దేమి మహత్తున్నదో కాని నన్ను లొంగదీసికొనినది నన్ను భాగించినది. నాలో సగము మీది. తక్కినదికూడ మీదే కాని నా దనవలసి వచ్చుచున్నది. నాదన మీదే కావున నంతయు తమదే. హక్కుదారులు తమ హక్కు ననుభవించుటకు నడ్డపడు దుష్కాలము వచ్చినది. కావున నేను తమదాననైనను మీదాననుకాను. అలాగుననే తటస్థమయినచోఁ బాపమంతయు భాగ్యదేవత దేకాని నాది కాదు. మీతో ముచ్చటించుచుఁ గాలయాపనము సేయుట కింతవఱకుఁ జెప్పితిని. మీరెట్లయిన — మతి యోచకొనుఁడు.

చంద్ర—సహించుకొననిమ్ము. నా మనసు నూరియాడుచున్నది.

వసు—ఆర్యా. చంద్రమౌళీ! ఊరియాడుచున్నదా? అట్లయిన మీప్రేమకుఁ దోడు చేసిన ద్రోహ మొప్పుకొనుఁడు.

చంద్ర—నాప్రేమ వినియోగపడునో పడదో యను సందేహమునెడు ద్రోహము తప్ప మఱేమియు లేదు. నిప్పునకు నీటికి నెంతస్నేహమో నాప్రేమకు ద్రోహమునకు నంత చెలికారము

వసు—ఊరియాడుచుండి యేదయినఁ బలుక నితరులచే బలవంత పెట్టఁబడినట్లు మాటలాడుచున్నారని నాకు భయమగుచున్నది.

చంద్ర—ప్రాణదానము చేసిన నిజ మొప్పుకొనియెదను.

వసు—సరే. ఒప్పుకొనుఁడు

చంద్ర—నే నొప్పుకొ. నది ప్రేమయే. విడుల యగుటకు ననువైన మాటల నేర్పు బాధ యెంత సుకరమయిన నాయదృష్ట ... న్నదో పెట్టెలకడకుఁ గొని పొమ్ము,

వసు—అట్లయిన దయచేయుఁడు. (అని మంచముల(జూపి నాపటమా పేటికలలో నొకదానియందున్న. తనకు నాయఁడు జనగు ప్రేమయుండెనేని సరియయిన దానినే కనుగొందురు చతురికా! మీరందఱు ... మగానుండి యాయన యెంచునపుడు వాద్యముల వాయింపుఁడు అతఁడు తప్పిపోయినచో హంస గతించునపుడు చేసెడి గానమాయన పాడును దానికిఁ దోడు నాకప్రతిధ్వనులై యాయనకు జలసమాధి యేర్పఱచును అదృష్టవశమున జయించినచో నూతన కిరీటాధిపతికి రాజభక్తిగల జనులు నమస్కరించినప్పుడు మ్రోగు వాద్యములే యవి వరుఁడు నిద్రించుచుఁ గలకనుచుండ వివాహమునకై లేచుట కుపయోగించు మంగళధ్వనులే యవి. ఈ ...ఁడు మహాధైర్యముతోను, ...ర్యము నుమించు ప్రేమతోను వెళ్లుచున్నాఁడు. పూర్వము ... ప వివాహమునకు మత్స్యయంత్రము నిర్బంధముగా నున్నట్లు నాపెండ్లి కీమందసములు నిర్బంధములుగా నున్నవి. కా... నే ద్రౌపని. ఈతఁ డర్జునుఁడు. కావున అర్జునా దయచేయుము. సరియగు పెట్టెనెంచి నీవు బ్రతికి నన్ను బ్రతికింపుము. పెట్టె నెంచఁబోయెడి ...టె దూరముగానుండి చూచుచున్న నాకే భయము నగుచున్నది.

(చంద్రమౌళి పెట్టెలకడకేగి యాలోచించుచు

(చతురికాదులు పాడుదురు.)

ద్విపద. తనరంగ మోహంబు తలఁచి చూడంగ
మనసునఁ బుట్టునో మస్తకంబుననో
ఏరీతి బుట్టునో యెందు గల్గెడునో
యేరీతి చక్కఁగా వృ ౘెందెడునో.

ప్రత్యుత్తరము.

ద్విపద. కన్నులలోఁ బుట్టి కనులలోఁ బెఱఁగు
కన్నులలోనది క్రమముగా సమయు
భ్రాంతియంతయుఁ జూడ భ్రష్టమటంచు
గంతసంబున నీడె చాటంగ వలయు.

(నే పథ్యమున ధ్వనులు)

చంద్ర—కావున పైపూతలు నిజముగు పూతలా

తే గీ. భూమిపై మె ంగుల చేత మోసపోవు
కూరకును రుచి పోవు చేఁ ర్చినను
న్యాయవాది చక్క చర్చ నడిపె ని
దోషమయిన దోషంబుగాఁ దోఁచఁబడదు.

క. హీనంబగు మత దోషం
బైన నదోషముగఁ జేయ నాచార్యుండే
దోని మాభారతును న
వీన గాఁ జూపి గప్పి వేయును తెప్పన్.

ఎంతప శు మయిన దోషమయినను బాహ్యమునకు గొంత మంచి గుణమున్నట్లు కాన్పించును.

తే. గీ. లేని ధీరత్వ మెదలోనఁ బూని, వారి
ధైర్య మిసుక మెట్లవలెనె తనరుచుండ
బిఱికి వాండ్రెంప బున్నారు భీష్మునివలె
వీర వేషంబు దాలిచి వెలయువారు.

అల్పవారిని నిదా చినదో వారి దేహమున రక్తమునకు బదులు నీరేయుండి యీవీర వేషములకే నిజముగా వారు భయపడుదురు. ఇంకఁ జక్కదనమో? అల్లంకారప్ర

బరువుపుట్టి చక్కదనము విక్రయింపఁబడుచున్నది. (ఎన్ని యెక్కువ నగలు ధరించిన నంత యందమున్నట్లు తలంపఁబడును.) ఈయలంకారము లోకములో అద్భుతము కల్పించుచున్నది కాని యాయలంకారా ధారమునఁ దెచ్చుకొనిన యందము వ్యగ్రమై తన్ను ధరించినవారిని తనకంటె తేలిక చేయుచున్నది చక్కగ నుంగరములు తిరిగి గాలిలో చలించు కురులుకలిగి కొప్పుపెట్టుకొని యందముగ నుండెడి మనకొనవ్రా-కాకొప్పు సహజ శిరోజములు కావనియు పెరిక్కబడి తీర్చిన చంద్రుకలతోఁ జేసిన సవరముల సహాయమనియు నందరు తెలియుచుందురు ఉపద్రవ సముద్రమునకు పోసకర మగు నోడ్డు అలంకారమే. అలంకారము గ్రుడ్డికంటికిఁ గాటుక పెట్టినట్లుండును, కాలమాహాత్మ్యమునఁ గాలేఁది బుద్ధికుంతుల లోఁగదీసి కొనుటకుఁ బన్నినవలవంటిది. యీ యలంకారము కావున సువర్ణము దసమా! ముట్టినదెల్ల బంగారమే కావలయునని వరముచే తిను నన్నము కూడ బంగారమై మరణము సంప్రాప్తింపఁ జేయు బంగారమా నిన్ను గోరను. నా దౌర్భాగ్యమున నేక జంకరంబుల దొ సపలె దిరుగులాడు లలితమా నిన్ను నేను కోరను. ఇంక వెలవెలఁబోవు సీసమా ! నీవు చేయు వాగ్దానముకంటె నీవు పెట్టు భయము మెక్కువగానున్నది నీ సహజమే నిన్ను గోరికొనఁ బురికొల్పు చున్నది నిన్నెంచితిని సంతోషమే ఫలముగు గాక.

వసు—ఆహా ! సందేహముతోఁ గూడిన తలఁపులు. ఆశలేమి, వణకు గల్గించు భయము. మఱి యెవ్వరినయిన్ వివాహ మాడవలసి వ నో యను ననూయ మొదలగు గుణముల నన్నింటిని మోహము చెల్లాచెదరు చేయుచున్నది. ఓ మోహమా. ఇంత యాతురత తగ్గించుము. పట్టరాని సంతోష మొందకుము మితిమీఱు సంతోషము కలుగు సమయమయినను తగ్గింపుము. మితిమించిన ననుభవింప వీలుకలుగ దేమోయను భయమునన్నైనఁ ద ంపుము.

చంద్ర—ఇ దేమి దొరికినది ? పెట్టె యందు సుందరీ సుందరపటమే. (పట్టము చూచి)

చం. నిలకడలేక చిత్రగత నేత్రములే చలియించుచున్నవో
కలిత మనోహరా ప్రతిని గ చ గనుల్ మిఱు మిట్లుగొ జ
ల్పులు చలియించుచు , నుకొంటనో నే భ్రమియించుచుఁ ; ఈ
సలలిత చిత్రకారుని జంబు ం వ ।బహునాదగున్.
తే. గీ పలుకు పలుకన దేనియ లా చు
బలుకు చున్న - పెదవులు యఁబ ర్యె

నిట్టి ప్రియమగు మిత్రుల కట్టుపలుక్రి
చున్న విధమున వ్రాయుటే యుత్తమంబు.

ఈ చిత్రకారుడు సాలెపురువవలె నటించినాడు.

తే. గీ. వాటముగ జెల్లి కట్టిన గూటఁ బాద
మూను నీఁగలలాగున నుంగరములం
చుట్టుకొని కంటికింపైన సుదతికరుల
జిక్కువడియెడు పురుషుల చి ములను.

మ. ఒక నేత్రంబు ముగించి వంతనె తదీయోన్యమముఁజూచి వా
నికనల్ రెంకుస మిత్రిటున్ గొని యిఁకన్ జేయాడకుండుంగదా
వికచాంభోరుహ నేత్రరూపమును దా విన్నాణ మొప్పన్ విలే
ఖకుఁ డేరీతి ముగింపఁగాఁ గలిగెనో కల్గించు నాశ్చర మున్.

తే. గీ పలువిధమ్ముల నేఁ జేయు వర్ణనలను
పటపు సౌందర మున కెంత వాసిగలదో
పట్టి చూడ నం యెవాని పటమునరుసు
వసుమతీకాంత దివ రూపంబు కను.

వాభాగ ఫలిత మంతయు నిచ్చట వ్రాయఁబడినది.
పైడాబు పరికించి భ్రాంతిఁ జెందకయుండి చెలఁగి పెట్టెలను గెంచితివిగాన
నీయదృష్టముచేత నిజమైన పెట్టె గెంచితివయ్యా చూచి యెంచినవిధాన
ఈభాగ మునుఁబొంది యు ద్ద నిఁజెంది క్రొత్తభాగ ను పుగోరకయ
ఈమహా ష్టంబుచే ను స్సు నీకు గాఢసంతోషంబు గ గె నని
కోరు కొనిన భాగ్యంబు చే కూరినట్లు
ంకసి చితి వేని బల్ సంభ్రమమున
సతీ త్న మును —చి నెమ్మి ముచ్చ
టాడు కొనవయ్య ప్రీతి ముద్దాడుకొనుచు.

చక గా వ్రాయంబడినది. సుందరాం ! నీసమ్మతిఁ గొని ముద్దుఁగొనియెద (అని ముద్దిడు ముద్దిచ్చి నిన్నుఁ జేపట్టుటకై వచ్చియుంటిని. ఏదయిన బహుమానముఁ గొన యత్ని చు ని టిలో నొకనిఁజూచి జనులు తమ సంతోషముచేఁ గరతాళధ్వనులు చేయుచున్న వాఁడు సందేహియై తననిమి మే యిట్టిస తోషముఁ జూపు చుం

డిరో లేదోయని యనుమానించు వానివలెనే నిప్పుడు నాభాగ్యమును నమ్మలేకున్నాను నేను సరిగా జయమొందితి ననియు నీవు నన్నుఁ బ్రేమించితివ యని నాకు నమ్మకముఁ బుట్టఁ బలికినయెడల నా సందేహము తీరిపోవును.

వసు—ప్రియుఁడా! చంద్రమౌళీ! తమ రిచ్చుటనే నన్నుఁ జూచుచున్నారు ఇంతకంటె నధికము నే నేమియుఁ గోరను. కాని మీ కానందనము కలిగించుటకొఱకై యింతకంటె నెన్నియో మనుంగులెక్కువ యుందము గాను, భాగ్యవంతురాలిగను నుండి నబాగుగా నుండునని తలంచెద నే నెంత భాగ్యగుణరూపసంపదలఁ జెలఁగియున్నను తమ కడ నెందుకుఁ బనికిరాను, నే నధికవిద్యావంతురాలను గాను. ప్రపంచానుభవము లదా ను కాను. కాని లేబాగ్యమగుటచే మీ కడ నింక సుగుణసంపదలు నేర్చుకొ నుట క కాశము కలదు. నేర్చుకొనలే ంత మొగుతనము నాకు లేదు. కావున నీచేత నిదా ని ప్రభువునకును, అధిప కిని చ న కొనుడు. కను నా సర్వస్వము మ య నము ంతవఱకు నావశమందున్న యీ దివ భవనము, యీ దాసదాసీజనము ఈ దైశ్వర ఇంతటినుంచి తమ సొత్తుగా నీయుంగరముతో నప్పగించుచుంటిని తమ రీయుం రము విడువరాదు. పోగొట్టుకొనరాదు. ఇతరుల కిచ్చివేయరాదు. ఎప్పు డయిన నట్లు జరుగునెడల నంతటితో మన ప్రేమ యంతమే.

చంద్ర—కలభాషిణీ !

తే. గీ. నీ మధురవచో సనా స నిర్మలత
గలుగు నా ంద మధి నై గ్రాలుచున్న
ంత కాకున్న దానిలో గొం దైన
దెలుపుటకు మాటలేవియుఁ దెలియకుండె.

ప్రజాసమ్మ మః నేలు ప్రభువు మధురోపనా మిచ్చెనేని ప్రజలు సంతోషసం భ స్వాంతులై యేమి పలుకుటకును దోఁచని ందమున నాకేమియు దోపకున్నది. ఆ మూహములో నెవ్వ రేమి చె ఁదలంచినను ంతోషమేకదా. కోమలీ ! నీయుం గరము మెపుడు నాప్రేలి నెడబాయునో య .. చంద్రమౌళి గతించునని తలంపుము.

చతు—వధూవరులారా ! మీరుభయు లన్యోన్య ము రించిరి కావు మీదాం పత్య ము సుఖముగా వ వలయునని చెంతను దువారమగు మాప్రా న. మీకు సంతోష గాక. మీ దాంప త్య మభివర్ధిల్లుఁగాక.

వసంత—చంద్రమౌళిగారూ! అనుగారూ! మీ కోరునంతసంతోషము మీకుఁ

గలుగుఁగాక. మీ యవసరము లేకుండ మీకుఁ గావలసినంత సంతోషమున్నదని నా నమ్మకము. ఇంక మీ పరిణయముజరుగు శుభముహూర్తముననే నాకుఁగూడ వివాహమగుఁ గాక.

చంద్ర—నీకుఁగూడ కన్య యమరెనేని నీ వివాహముకూడ జరుగుట పరమ సమ్మతము.

వసం—చిత్తము. మ యనుగ్రహముచే నాకుఁ గూడ భార్య యమరినది. తమ వలెనే నేనును కన్యను వెతకితిని. మీరు వసుమతీకాంతనుఁ గోరగా మీ మిత్రుఁడనగు నేను ఆమె చెలికత్తెయగు చతురికను వరించితిని. ఇంక వాలస మేల. తమ యదృష్టము మందసములలో సరియైనది యెంచుటఁబట్టి యుండెను. నాకును అట్టి చిక్కు కలిగెను. ఆమెను వరించుటకు నెంతో చెమట యూడ్చవలసివచ్చినది. నాయందు ప్రేమ యదార్థమైనదని తెలుపుటకై నేను చేసిన శపథములతోను ఒట్లతోను ఇంటికప్పు నిండి యినది. వసుమతినిఁ దమరు వివాహమైనచో (చతురికనుఁజూపి) న న్నామె పెండ్లియాడును.

వసు—సఖీ! చతురికా? నిజమేనా?

చతు—సఖీ! నీకు సమ్మతమైనచో నిజమే.

చంద్ర—వసంతకా! నిజముగా నీ కన్యను వరించితివా?

వసం—నిజమే.

చంద్ర—మీ మీ వివాహముకూడ జరుగుటచే మావివాహమునకు మఱింతశోభ.

వసం—ఆ వచ్చువారెవరు? ఓహో ప్రభాకరుఁడు. అతని భార్యయునా? ఏమీ ధర్మపురిమిత్రుఁడు చారుదత్తుఁడు!

(ప్రభాకరుఁడు, పత్ని, చారుదత్తుడు ప్రవేశింతురు)

చంద్ర—ప్రభాకర చారుదత్తులు దయచేయుండి నాకు నూతనముగాఁ గలిగిన యధికారముచే నిక్కడ మిమ్ము మరియాదచేయుటకు వీలుపడినది. ప్రియసతీ! యసుమతిచే నాదేశమిత్రుల గౌరవించు చుంటిని.

వసు—నేను నట్లే చేసెదను మంచిదే. వారి కవశ్యము మరియాద చేయవలెను.

ప్రభా—అయ్యా! వందనములు. మీదర్శనము చేయుటకు నిక్కడకు రాలేదు. మార్గములో చారుదత్తుడు కలిసికొని నేనెం ప్రతిమాలినను వినక తనతో రమ్మని బలవంత పెట్టె.

చారు—నిజమే. అందుకు గారణము లేక పోలేదు. సత్య కీర్తిగారు కుశలమా?
(అని యుత్తరమిచ్చును)

చంద్ర—క్షేమమా నా ప్రియమిత్రునకు? ముందు చెప్పుము. తరువాత జాబు చూచెదనులే.

చారు—మనసు మాత్ర మెట్లున్నదో గాని పైకి జబ్బుగా లేదు. ఆతని మనసు సంతోషముగా నుండినఁగాని యూతఁడు క్షేమముగా నున్నట్లు చెప్పలేను. ఆతని స్థితి యంతయును జాబే యెఱింగించును.

(చంద్రమౌళి యుత్తరముఁ జూచి చూచుకొలఁది దీనత్వమూనును)

వసు—చతురికా? ఆమెను గౌరవింపుము. చారువత్తా నన్నుఁ గౌగలించుకొనుము. ధ పురి వార్త ఏమి? సత్యకీర్తి క్షేమమా? మా దుర్భరస్థితి సంగ్రహముగా యునకు సంతోష దాయకమగు నిశ్చలం ద.

చారు—సత్యకీర్తి పోగొట్టుకొను చక్కము సంపా ంచినప్పుడు.

వసు—(చంద్రమౌళిని(జూచి) ప్రియమిత్రుఁడె ఁడో గతించునంతటి దుర్వార్త గా యుత్తము చెప్పుచున్నది. నుకవే నాప్రియుని ము ము వాడఁబాఱినది. కపోయిన నంతటి ధైర్యశా మ తేదియును దూరఁజాలదు. ఏమిది? ఉత్తరము చూచుచున్న కొలఁది దుర్వా మతిం విచారప్ర మగుచున్నది. కాఁబోలు ప్రాణేశ్వరా? ఆ మునచి నందుకు త ంపుఁడు నేను మీయర్ధాంగిని వు నుత్తరము తె న ము సగము నాకుఁగూడఁ బంచిపెట్టుఁడు.

చంద్ర—తే. హా నే త! యో నా మ హారాంగి
క కే మమీఁద యం ఁ లిగిన
యప్రియంబు లోన న ప్రియ బు
లె వాక్యంబు ందు వా య ఁబ యె.

ప్రియురాలా! నేను మొదట ని ఁ గామించునపుడు మంచి వంశస్థుఁడనై యుంట తప్ప మఱియొ భాగ్యము లే ని మఱుఁగుపెట్ట తోఁ జెప్పియుంటిని గదా. నేను చెప్పినది వాస్తవమయినను మియు లేద చె ప్పట బాడాయికిఁ జెప్పిన . నాకేమియు లేన ద్దు, మియు లేనివా కంటె నధము దన చె యుండ వ నది! నాయువ రమును గడపుట క నా ప్రియమిత్రుఁ క శత్రుపుని డ నప్పుచేసి నాకిచ్చెను.

తే. గీ. ఇంక వ్రాసిన యంశంబు లెల్ల నేతు
గ్రస్తు లచ్చి గాయములుగా, కాకితంబు
ప్రాణసమమైన మిత్రు దేహంబుగాఁగ
నొప్పుచున్నది చూడ నీ యుత్తరంబు.

(చారుదత్తునితో) ఏమీ! అన్ని యోడలు నష్టమైపోయినవా? ఒక్కటైనను దరిచేర లేదా? వర్తక భయంకరమగు సముద్రమును గడచి త్రిపురము, శ్వేతద్వీపము మొదలుగాఁగల దేశములకేగిన యోడలలో నొకటియైనఁ జేరలేదా?

చారు—దేవా? ఒక్కటియయినను చేరలేదు. సరియే కదా? మీఁదుమిక్కిలి బొద్దున కీమునలసి సొమ్మిప్పుడిచ్చినను నాతండు పుచ్చుకొనఁడఁట.

క. మనుజుని చంపుట కొఱకై
మనుజాకారంబుఁ దాల్చి మాంసముఁదిన నా
మనపడు నిటువంటి మృగం
బును గనలేదు వినలేదు భూలోకమునన్.

రాత్రింబగళ్లు చార్వాకుఁడు మహారాజుగారి నాశ్రయించుచున్నాడు. పూర్వ న్యాయము జరుగని యెడల దేశములోఁ గష్టములన్నియు నిలుకడ చేయుచున్నాఁడు. మహారాజుగారు, వారి వ్యాపారము, మఱి యిప్పుడీ పండిత వర్తకుని కలిగియెంత ప్రతిమాలినను వస్తావేజునుఁబట్టి యాతనికి రావలసినది దుపవని పట్టుబట్టియున్నాఁడు.

పద్మి—నే నక్కడున్నపుడు నాతండ్రి వినయంధరాదులతో నా జాతివారితోను పలుకుచుండఁగా వింటిని. సత్యకీర్తి మాంసమే కాని సొమ్మును రవ్వ దిరిగి యిచ్చినను పుచ్చుకొనఁడఁట, ఆలాగు శపథము చేసెను. కష్టములుగాని మహారాజుగారి యాజ్ఞాది బలములుగాని యాటంక పెట్టనియెడ పాపము సత్యకీర్తిగారికి గట్టి చిక్కే వచ్చినది.

వసు—నీ ప్రియమిత్రుఁడా యింత చిక్కులలో నుండుట?

చంద్ర—క. ఘనుఁడు కరుణాంతరంగుం
డనవరత పరోపకారి యస్మన్మిత్రుం
డును మఱి యాదేశస్థుల
మనుపటి గౌరవము నిల్ప ముఖ్యుడే సఖియా?

అంత వాఁడు పురిలో లేడు సరే కదా లోకమందుండెనా? ఇప్పుడున్నాఁడా?
ందు జరె లఁడా

వసు- బోధుడ కెంత బాకీ.

చంద్ర—నానిమిత్తము మూడువేలమాడలు.

వసు—ఇంతేగదా ? అయివేలిచ్చి పత్రము రద్దుచేయించండి. పన్నెండు లేక అంతకు మూడురెట్లు కాని తమనిమిత్తము ప్రాణమిత్రుఁ డొక్క నెత్తురుచుక్క యయిన నష్టపోవుట న్యాయమా ? నా సొత్తును మీరు వినియోగించుటకుఁ దగిన యధికారము కలుగుటకై మొదట దేవాలయములో మన పరిణయోత్సవము జరిగి పిదప మీప్రియమిత్రునిఁ గాంచుటకై ధర్మపురికేగుఁడు. అస్వస్థతకల మనసుతో నెట్లు సుఖ పడగలరు ? అవసరమగు నెడల నిరువదిరెట్లు బంగారమిచ్చివేయుఁడు. అప్పుడే ప్రియమిత్రు ని బోడితెండు. అంతవఱకు జతురికయు నేనును భర్తలుకల వారమయ్యును వియోగదశ ననుభవింతుము. మిత్రుని గారంచి సంతోషముతోఁ రండు. మీరు ప్రియముగాఁ గొనఁబడిరి కావున ప్రియముగాఁ జూడవలెను. మీమిత్రుని జాబువినఁదు.

చం—(చదువుచున్నాడు) నాప్రియమిత్రుఁడా ? చంద్రమౌళీ !

మ. చెడిపోయెన్ తిరయె నోడలును దా న్ గార మున్ బొద్దుఁడు
గడువుందప్పె ఋణంబు దీర్చి బ్రతుకంగాలెను కాగి
ప్పుడు నాకబ్బిన ంతెచావ్లన ఋణంబుల్ దీరు నీప్రేమ ని
న్వడిరప్పింపక యున్న రావలదు నూ నాజాబుమూలంబునన్.

వసు ప్రియుఁడా ? త్వరగాఁ బను లం చక్కఁబెట్టి పొమ్ము.

చంద్ర—వనితా ! నీసమ్మతిఁగొని
చను చుంటి దలంచినపని జరిగెడువఱకున్
సుమూసి ద వో సు
నిలీఁజేన మ క్షణమూ వ్య ను సేయక్.

(అ లు నిష్క్రమింతురు

రంగము —ధ - - .

[బొర్వాకుఁడు, పారదత్తుఁడు, సత్యకీర్తి కారాగ పాధిపతి ప వే ంతురు]

బొర్వా—కారాగ పాధిపా ! వానిని జాగ్రత్తపెట్టుము—దయ యనునది

నాతో చెప్పకుము-వడ్డిలేకుండ నప్పిచ్చు తెలివితక్కువవాఁడీతని జాగ్రత్తపెట్టుము.

సత్యా—నీవు మంచివాఁడవు. చార్వాకా? నామాటవినుము.

చార్వా—నాపత్రమే నాకుఁ గావలయును అందుకు విరుద్ధముగా నీ వేమియు బలుకకుము. పత్రపుషరతుల ప్రకారము నడుచుటకు నేను శపథము చేసియున్నాను.

తే. గీ. చాలు లేపొమ్ము నీవు నిష్కారణముగ
కుక్కయని నన్ను తిట్టి నా వొక్కమొగిని
నీవు తిట్టిన విధమున నేను కుక్క
నౌదుగాన నాకోఱల నరసియుండుము.

మహారాజాగారు న్యాయము దయచేసెదరు. కారాగారాధిపా! ఆతని కోరిక ననుసరించి యాతని విడిచిపెట్టుట కాసించినట్లు తోఁచుచున్నది.

సత్యా—నా ప్రార్థనవిని నామాఁవిని చిత్తగింపుము.

చార్వా—నాపత్రమే నాకుఁ గావలయు. నీమనవి వినను. పత్రములో నున్నట్లు సేయక మానను. ఇంక నీవిషయమయి మాటలాడకుము. ఈ హిందువుల టక్కరి ప్రతిసేలునకు తలయూఁపి జాలిపడి కనికరించుటకు నేనంత గ్రుడ్డివానినిగాను. నావెంట బడకుము. నాతో మాటలాడకుము. నాపత్రమే నాకుగావలయు.

(అని నిష్క్రమించును)

వార—మనుజులతోఁగూడ సంచరించు కుక్కలలో నింత రాతిగుండెకల కుక్కయిదే.

సత్యా—వానినిఁ బోనిమ్ము. ఉపయోగములేని ప్రార్థనలతో నేనాతని వెంబడింపను. నాప్రాణముఁ దీయ తలంచినాఁడు. ఆకారణము నేనెఱుంగుదును. వెనుక వీని కఠినమగు వలలో దగుల్కొని నన్ను ప్రార్థించెడి వారి నెందఱినో కాపాడితిని కావున నాకీ కోపము.

వార—మహారాజాగారీ దావానుపట్టి పరిహారమిప్పింతురని నేనునమ్మను.

సత్యా—మహారాజుగారు చట్టమును తప్పింపలేరు. ఈ పట్టణములోని వర్తకలాభము అన్నిజాతులవారికిఁగల దుకాన నీదేశమునకు వచ్చిన యితరుల స్వేచ్ఛలు రక్షింపఁబడనిచో రాజ్యముయొక్క న్యాయమార్గమునకు భంగము రాఁగలదు. కావున నన్ను చవెళుము. నాకుఁ గలిగిన చింతచేతను నష్టములచేతను నాశరీరము కృశించియున్న. కాఁబట్టి రేపు నాఋణదాతకిచ్చుటకు సేరుమాంసమయిన నాయొ

డల నుండునో లేదో యని భయపడుచున్నాను. కారాగ హోధిపా! పదపద. నేను బుణముతీర్చుట భగవదనుగ్రహముచే చంద్రప్రాళి చూచెనేని నాకంతే చాలును. ఆ ఘన నేమయినను సరే. (అందఱు నిష్క్రమింతురు)

రంగము ౪—మహేంద్రపురి-వసుమతీగృహము.



సుమతి, చతురిక, ప్రభాకరుఁడు, పద్మిని, కంచుకి ప్రవేశింతురు]

ప్రభా—తే గీ ఎదుటఁజె స్తోత్రము చెంతువేమొ
స్నేహబద్ధ బుద్ధియౌ తనీదుఘ్నత
నీకునిస్తుల నిశ్చయముగ
జ్ఞానునకుఁ బాత్రమైనవి సఖి జాక్షి

నూతనముగా వరించిన భర్తను మిత్రుని ప్రాణ సంరక్షణార్థము పంపుటలోనే గుణము తేటతెల్లమయినది ఎట్టివంటి యోగ్యుని సంరక్షణార్థము నీభర్తను పంపితివో యెవనికొఱకు కట్టియోగ్యతఁ జూపితివో నీభర్త కాతఁడెట్టి ప్రాణమిత్రుఁడో యాతం నీకు దెలిసియున్నదో లసాధారణముగాఁ జూపుటయేయని తలంచుటకు బదులు వు చేసిన పనికెంతో గర్వముఁ బొందియుండుదువు.

వసు—ఉపకార మాచరించుట కెన్నఁడును ఆలోచింపను. ఇప్పుడాలోచించుచుండుటలేదు. వ్యక్తియాత్మ లోకటియయి స్నేహబంధములోఁ గాలము గడుపుదుమో యట్టివారల ధైర్యము, నడత, మర్యాదలు మొదలగునవి సమానములై యుండును నాయభర్త కాతఁడు ప్రాణమిత్రుఁడు కాన నాకును ప్రాణమిత్రుఁడే. ఆబాధ్ధుని కారత్వమునుండి త్యక్తిర్తినిఁ దప్పించుటకై నేను చేసి మిక్కిలి స్వల్పమే. దీనికి స్తోత్రమా? కావు దీని విషయమై ప్రశంసింపకుఁడు. నాపి యభర్త గి వచ్చు ఆకు నాయిల్లు నీకప్పగింతును. జాగ్రత్తగాఁ చూచుచుండుఁ. నేను చతురికా హితనై యొక హర్మ్యములందుండు మాభర్తలు తిరిగి వచ్చు అకు దేవుని ప్రార్థించుచుందును ఇక్కడికొక క్రోసు దూరమదున నొకమఠములో నుందుము. ఈ ర్థనను తిరస్కరింపర తలంచెద. అవసముగు ట్టి యీపని యి బెట్టినా

ప్రభా—అమ్మా! నా మనఃపూర్వకముగా మీయాజ్ఞల మన్నింతును.

వసు—నా నఫుకరులందఱు మిమ్మును పద్మినినిగూడ నెఱుంగుదురు కావున మీయాజ్ఞల మన్నింతురు. కావున నాకును నా భర్తకును బదులుగా మీరు వారినిఁ జూడుఁడు తిరిగి మేము వచ్చునఱకట్లు సేయుఁడు.

ప్రభా—మంచియూహలతో సుఖముగాఁ గాలము పుత్తురుగాక.

పద్మి—మీ కోరికలు సిద్ధించుఁగాక.

వసు—మీ రిట్లు కోరినందు కానందమయినది. మీకుగూడ నట్లే నాయాశీర్వాదము. పద్మినీ పోయిరమ్ము.

(పద్మినీప్రభాకరులు నిష్క్రమింతురు).

కంచుకీ ఇదివఱకు నీ వెంత మరియాదగలవాఁడవై విశ్వాసపాత్రుఁడ వయితివో యిఁక ముందుఁగూడ నట్లే యుండవలయు. నీ వీయుత్తరముఁ గైకొని నా[illegible] యనంత శీఘ్రగమనమున కాశాసురపురి కేగి నా బంధువు డగు వాచాటునిగారి కిచ్చి యాయన తిరిగి యిచ్చు నుత్తరమును దుసులను గ్రుచ్చుకొని [illegible]నో వేగముతో ధర్మపురికై పోవు రహదారిపడవలో కిఁ దెమ్ము. ఒక మూరుమూటా క పొమ్ము. నీ రాక నిరీక్షించుచుఁ బడవకడ కంటె ము దుగా నుందును.

కంచు—అమ్మగారూ నాధ మగునంత త్వరితముగాఁ బోయివత్తును.

(అని నిష్క్రమించును)

వసు—చతురికా! రమ్ము. ఇదివఱకు నీ కెఱుఁగని పని యొకటి కలదు. మన భర్తలు మనల నానవాలుపెట్టకుం వారినిఁ జూచె ము.

చతు—వారు మనలఁ జూచెదరా?

వసు—చతురికా! చూచెదరు కాని మాఱురూపములో మన మెవ్వరముకా వారలమే యని వా రనుకొందురు. మన ము యువకుల తె నాయువ్యాలగు పురుషవేషముల వేసినపుడు నేను కత్తి ధరించి యొయ్యావ డాబుగాఁ గనఁబడి సువయీ భరాస. నే నే మిగుల ధైర ముగా చకచకలాడునట్లు కా ంతువని పంతెము వేసెదను. బాలుఁడు పురుషుఁ డగు పుడు నూ కైను కంఠధ్వనితో మాటలాడెదను పురుషుం చంచు నొయ్యారముతో రెండడుగులు నడుతును. అందమగు యౌవనపురుషునివలె నాను సంగములఁ జేసెదను. మరియాదవంతులగు కన్యకామణులు నన్ను కామించిరని

యు నేను తిరస్కరింపఁగానే వారు మనోవ్యథతో దశమావస్థకు వచ్చిరనియు, వార ట్లు మోహింపకుండ నుండలేకపోయిరనియు, తరువాత పశ్చాత్తాపము కలిగి జాలితో వారికోరిక నంగీకరించినట్లు నటించగానే వారికిఁ బ్రాణము లేచివచ్చిన ట్లయినదని యు నబ ము లు పల్కెదను ఇట్లెన్నియో బాసలుచేసి యేడాదిక్రింద బడి నూసిన వానివలె గాసింతును. మాణవకులు సేయు వేలకొలఁది చమత్కారములు చిత్రములు నే నెఱుంగుదును. బండి మన కై ద్వారముకడ నిలిచియున్నది కావున బండి యెక్కి నేను చేయఁదలఁచిన పన్నాగమంతయు జెప్పెదను రమ్ము. త్వరపడుము. నే డిరువది మైళ్లు పె వలయును.

రంగము ౫.—ఉద్యానవనము.

[గోపాలదాసు—ప ్ని ప్రవేశింతురు

గోపాల—అపుడుగాని చూడు తండ్రిపాపములు పిల్లను చుట్టుకొనును. కాఁబ ట్టి నీకై నా కెంతో భయముగా నున్నదిసుమా. నే నెప్పుడు తో మాయమర్మము లు లేకుండ మాట్లాడుదును. కాఁబట్టి యిప్పుడు సంగతి చెప్పెదను. కులాసాగా నుండుము, నిజముగా నీవు పతితురాలవయితి వనుకొందును. నీకు మేలుసేయు నుపా యమున్నది కాని యదియును పా ప్రదమే.

ప ని—అది యేమి యుపాయమో. చెప్పుము. ప్రా ంతును.

గోపా—నీ తండ్రి నిన్నుఁ న లేదని నీవు బొద్దునికుమార్తెవు గావని తలంపుము.

పద్మిని—మి గు పాపపుతలంపు. అయి ను నాత పాపములు నన్నుఁ జుట్టు కొనవా ?

గోపా—అట్లయిన నీ తల్లిదండ్రు లుభయులచే నీవు పతితురాల వయితివని భ యమగుచున్నది. త డ్రినిఁ దలఁచిన చెంపపెట్టు. తల్లి ఁ ద చిన గోడపెట్టు. రెంటి కిఁజె రేవణవైతిని.

పద్మిని—నా భ నన్ను రక్షించును. న్న ందువుగా మార్చినాఁడు.

గోపా—నిజముగా నిందార్హుఁడే. కా లసినమంది హిం వు లిడివఁటుకే యు న్నారు. ఇఁలేవటుకు హాయిగా జీవించుచున్నారు. ఇంకను హిందువు , మార్చిన

మొద పందుల ధర హెచ్చును. అంపలు పందిపూంసభత్తు కలే మైనరొయెడల ఎంత సొ
మ్మిచ్చికొందమన్నను రొట్టై దొఱకుట దుర్లభమే.

(ప్రభాకరుఁడు ప్రవేశించును).

పద్మిని—గోపాలదాసూ ! నీవు పలికిన మాటలు నాభర్తతోఁ జెప్పెదను. ఆయ
నవచ్చుచున్నారు.

ప్రభా—గోపాలదాసూ ! నా భార్య నిట్లు మాలమాలలకుగాని పోయినచో
నేను సహింపనుసుమా.

పద్మిని—మీరందుకు భయపడకుఁడు మే మిద్దఱము తగవు లాడుచున్నాము.
నేను బౌద్ధుని పుత్రికను గనుక నాకు స్వర్గసుఖములేదని స్పష్టముగాఁ జెప్పుచున్నాఁ
డు. మీరును జనసమూహములో మంచివారు కారట, ఏలననగా బౌద్ధులను హిందు
వులగా మార్చినయెడల పందుల వెల హెచ్చుటకు కారకులగుదురట.

ప్రభా—కం. అసరసుఁ డీతఁడు విసువక

వస ద్రాగిన చిలుకలాగు వదరుం జూ స్త్రీ
బిసరుహముఖి యీతనితో
బొసగదు మాటాడ మౌనము వహించుట మేల్.

ఓయీ ! నీవు వెళ్లి వంటవారిని భోజనమునకు సిద్ధముగా నుండుమనుము.

గోపా—వారలు సి ముగా నున్నారు.

గోపా—వారలు సిద్ధముగా నున్నారు. వారి కాకల్లు గలవు.

ప్రభా—ఏమి తెలివి ! వంట సిద్ధము చేయుమనుము.

గోపా—అదియు నయినది. విస్తళ్లు వేయుట తరవాయి.

ప్రభా—నీవు వేసెదవా ?

గోపా—నేను వేయను. అది నాపని గాదు.

ప్రభా—ఒక టనిన వేఱొక టూహింతువు. నీ తెలివంతయు నిచ్చటనే యుప
యోగింపవలయునా ? తిన్నగా విను. మేము భోజనమునకు వచ్చుచున్నాము. వ ంచ
మని చె ము.

.. పా—విస్త వేసి వ ంతురు. తమరు దయచేయుట తమ చిత్తము.

(నిష్క్రమించుదు)

ప్రభా—ఏమిచక్కని తెలివి ? వీఁడు పట్టి మాటలపోగు. ఇంటువంటివాండ్రు తమ తికంటె నెక్కువగా నున్నట్లుండి ఎంతటిస్పష్టమయిన మాటనయిన విఱిచి మాఱు ము సేయువారి నెంపటినో యెఱుంగుదును. పద్మినీ ! ప్రాణేశ్వరీ ! వసుమతిని గూర్చి నీ యభిప్రాయ మేమి ?

పద్మిని—చెప్పవలయు ! చంద్రమౌళి ఋజుమార్గప్రవర్తకుఁ డైనయెడల వసుమతి తో సంసారము చేయుచు భూలోకస్వర్గ మనుభవింపఁగలఁడు ఆలాగున ననుభవింపఁ డేని నిఁక వాని కెన్నఁటికి స్వర్గసుఖమే దొఱకదు. దేవతలిద్దఱు చక్కని స్త్రీ నెంచఁ బందెము వేసినచో నొ తె వసుమతి. ఆమెలో సంపదను సరిపోవునని మ యేకా తామణిని దెచ్చినను, వసుమతితో సరిపోలుటకు నా కాంతకు నింక నేమియు సమకూ వలెను. వసుమతినిఁబోలు చక్కని కాంత నింక లోకమందు లేదు.

ప్రభా—ఆమె యెటువంటిభార్యయో నీకు నే నట్టి భ ను.

పద్మి—ఆవిషయమైకూడ నా యభిప్రాయ మటుగుడు.

ప్రభా—ఆలాగే. భోజనమునకు పద.

పద్మిని—ఆకలి వేయుచున్నను నిన్నొకసారి తి సేయనిమ్ము.

ప్రభా—ఇప్పుడువద్దు. భోజనసమయమునఁ జె ప్పకొందము. నీ వేమి చెప్పిన నక్కినవానితోబాటు జీర్ణము చేసికొనెద.

పద్మిని—మం . ఆ గే చెప్పెదను.

(నిష్క్రమింతురు.

ఇది ఆచంట సూర్యనారాయణరాజుచే నాంధ్రీకరింపఁబడిన

వసుమతీ నాటకములోని తృతీయాంకము.



శ్రీ రస్తు.

వ సు మ తి.



చతుర్థాంకము.

రంగము ౧—ధర్మపురి—సభాస్థానము.

మహారాజు, పరివారము, సత్యకీర్తి, చంద్రమౌళి, వసంతకుఁడు, హరదత్తుఁడు, చారుదత్తుఁడు, ప్రవేశింతురు].

రాజు—ఏమీ! సత్యకీర్తి యిక్కడున్నాఁడా ?

సత్య—ప్రభువువారి సెలవుప్రకారము సిద్ధముగా నున్నాఁడు.

రాజు—ఓయీ ! నిన్నుఁ జూచిన నెంతో విచారము కలుగుచున్నది.

తే. గీ. కోసి చూచిన నెడునే కోశమందు
దయయు దాక్షిణ్య మించుకంతయును లేని
* కఠినశత్రువు మూఢముష్కరున కీవు
బదులు చెప్ప గ వలసిన వాఁడవైతి ?

సత్య—మహాప్రభూ ఆతని క్రౌర్యముఁ దగ్గించుటకై దేవరవారెంతో శ్రమపడిరని వినియున్నాను.

తే. గీ. వాది పట్టిన పట్టును వదలకుంట
నన్నుఁ దప్పింపఁగాఁ జాలు న్యాయమైన
సాధనం బేమి లేకుంట శాంతమతిని
వాని క్రౌర్యకోపంబుల పాలఁ బడుదు.

రాజు—ఒకరు వెడలి యాబొద్ధుని రమ్మనుఁడు.

చారు—దేవా ! ద్వారముకడ సిద్ధముగా నున్నాఁడిదె వచ్చుచున్నాఁడు.

[చార్వాకుఁడు ప్రవేశించును].

రాజు—తొలఁగుఁడు. ఆతని కూర్చుండుట నిలువనిండు. ఓయీ చార్వాకా !

---

* జాతిగుండెకు ముష్కరారాతి కీవు అని పాఠాంతరము.

తే. గీ. ఇట్టికోపపద్ధతిఁ గడమట్టఁ జూపి
తుదకుఁ గ్రౌర్యంబు విడిచి యద్భుతముగాఁగ
నతని దయఁజూచి జాలిమై నాదరింతు
వనుచు లోకులతోఁ బాటు నాత్మఁదలఁతు.

సీ. కోటీశుఁడగు వర్తకునినైనఁ గ్రుంగించి నేలంటఁగొట్టంగఁ జాలియుండు
పెక్కులోనష్టమ్ము లొక్కమ్మడిని గల్గి ప్రతివాదియున్న దుర్గతిని జూడ
వజ్రకాఠిన్య స్వభావులై యుపకారమునుమాట కలనైన ననఁగరాని
ముష్కరక్రూరతురుష్క తార్తారుల రాతిగుండెలును కరఁగిపోవు
గాన మనుజ సామాన్యమౌ కరుణఁజూపి
పత్రమునుబట్టి నీవు రాఁబట్టఁ దలఁచు
వర్తకుని నేరుమాంసంబు వదిలిపెట్టి
బు ధనమ్మున గొంతఁ ద ంపవయ్య.

సర మగు నుత్తర మాసించి యుంటిమి సుమా బౌద్ధుఁడా!

చార్వా—నా యభిప్రాయ మిదివఱకే యేలినవారికి విశదపఱచుకొని యుంటిని. పత్రము గడువు మించుటచే నాకు రావలసిన పరిహారము విడువని శపథము చేసి యున్నాను వల్ల కాదందురేని మీరు చేసిన చట్టములకును మీరొసంగి స్వాతంత్ర్యములకును భంగము రాఁగ దు.

తే. గీ. మూఁడు వేల మాడలు నేను ... కొనక
నేరు నరమాంస శకలంబు గోరుటకును
హేతువేమని యడుగ నెరిఁగొ వినుఁడి
నరుని మాంసంబుఁ గొనుటయే నాకు హితము.

తమ సమాధానముఁ జెప్పినవాఁడ నయితినా ? నాయింట నెలుకల బాధ పడ లేక వానినిఁ బట్టుకొనువానికిఁ బది వేలమాడలం బహుమాన మిచ్చెదననుకొనుడు. అయి తేనేమి. మీకు సమాధానమయినా ? మట్టి తెఱచుకొని చ్చు పందినిఁ జూచిన నస హ్యపడువారు కొందఱు. పిల్లినిఁ జూచిన పిచ్చెత్తువారు కొందఱు. తిత్తి ఈమనఁ గానే కొందఱు వికక నవ్వుదురు. కావు మయు, నసూయయు, నిష్టము నసుస ంచి డును — తగినం కా ము ఉండును. పంది, తిత్తి వీనినిఁగూర్చి వా రారీతిఁ జే ట కేమి కా ణము లు వి? ఇ స్తువు నుఁ జూడఁ దనమనస్సున

కసహ్యము కలుగఁగాఁ దన్నితరులు చూచి యసహ్యించుకొనునప్పు డాసిగ్గు తప్పక యనుభవింపవలసినదే. అందుచేఁ గారణము చెప్పలేను చెప్పను. చిరకాలమునుండి నామనసులో నాటుకొనియున్న యొక విధమగు నసూయకొలఁది నేను వీనితో దండుగవ్యాజ్యము పాడుచున్నాను ఇంక మీకు సమాధానమైనదా ?

చంద్ర—ఓదయావిహీనా ! నీ క్రౌర్యప్రవాహము తెంచుట కిది సరియైన సుత్తరము కాదు.

చార్వా—నా యుత్తరములతో నిన్ను సమాధానము పెట్టఁగలిగిన ప్రశక్తి నాకు లేదు.

చంద్ర—తాము పేమించని వానినన్నిఁటినిఁ జంపివేయుదురా ?

చార్వా—చంపఁదలంపని వానిపై నసహ్యముండునా ?

చంద్ర—ప్రతి నేరము మొట్టమొ టనే యసహ్యమునకు హేతువు కాదు.

చార్వా—ఏమీ ! నీవు పాపముచే రెండుసారులు కరిపించుకొందువా ?

సత్య—మిత్రుఁడా ! నీవు బౌద్ధునితో మాటలాడుచుంటివి పని రోఱుంగము.

సీ. మున్నీటికడ కేగి పొంగిపడకుమంచుఁ జేయెత్తి యానతి సేయవచ్చు.
పిల్లకై గొఱ్ఱె నేడ్పింప నేమిటికంచు తోడేలితో వాదులాడవచ్చు.
పెనుగాలిలో నూఁగి నిసేయువద్దని రేపి ప్రమాకులను శాసింపవచ్చు.
ఇంక నీజగతిలో నెట్టి యసాధ్యంపు పనినైన సలుపంగవచ్చుఁగాని
బౌద్ధుని మనంబు మార్పంగ వశముగాదు.
వలదు మీ కింక వానితో వాదు లేల ?
వేగముగఁ దీర్పు నాపైన సాగనిండు
జైను నభిమతంబే కొనసాగనిండు.

చంద్ర—నీ మూడు వేలమాడల కివిగో యాఱువేలు.

చార్వా—తే. గీ. ఆఱువేల మాడలలోన నరయ నొకొక
నిష్క మాఱుభాగంబులై సెగడుచున్న
భాగ మొక మాడయైనను వలదు నాకు
పత్రిసాం దియ్యఁబడు ప్రతిఫలము తక్క.

రాజు— వెవ్వరికిఁ గరుణ చూపనిదే దానిని నీవు మాత్ర మొల్లాసింతువు.

చార్వా—తప్పు సేయనిదే తీర్పునకు నే నేల భయపడవలెను ? తమ రెంపతినో

బానిసవాండ్రను గాని వారిని మీగాడిదలవలెను, కుక్కలవలెను నీచమృగములలో నిరసించిరి. అందున నాగరికులు మీకు కొన్నాళ్ళు గనుక వారి సంపదనివిడిచి రాచ కుమార్తెలను వారికిచ్చి పెండ్లిండ్లు సేయరాదా? తమరు భుజించు మృష్టాన్నములతో వారినిం దృప్తిపఱుపరాదా? వారేల కష్టపడి పని చేయవలయును. అని నే నడిగిన రెండవ బానిసవాండ్రకు మా వాండ్రిని ఘటు ప్రత్యుత్తర మిత్తురు. అలాగుననే నే నీసేయు మాంస మెంతో ప్రియముగాం గొంటిని నాకుం గావలెను. మీ రిప్పించనియెడల మీచట్టపుల వలని ప్రయోజన మేమి? ధర్మపురి చట్టములలో ధర్మములేదు. తీర్పుకొఱకు వచ్చియుంటిని సెల విండు తీసికొందునా?

రాజు—వాగ్విజ్యములో సంహారనిమిత్తమై నేను వర్తమానము చేసిన న్యాయవాది వాచాలుండుగారు వచ్చునంతవరకు నాకుండు నధికారమునుబట్టి యిపుడీ సభ నిలుపు చేసెద.

హర—దేవా! కాకాసురపురమునుండి యా న్యాయవాది యిచ్చినయుత్తరము నొకండు వాకిట నిలిచియున్నాండు.

రాజు—వానిని రమ్మని యుత్తరము లిమ్ము.

చంద్ర—సత్యకీర్తి దిగులొందకుము,

చ. నీవు నన్నుగూర్చి నెత్తురుబొట్టొక్కటి। యైన విడువకుండ ననుగు విత్త।
ప్రమదమునను నాదురక్తంబు మాంసంబు। బొద్దుడిప్పుడిచటం బొందయగలండు

తే. గీ. సుగుణ మాసన్నమైనట్టు మ లోని
యంటు పులున్న గొఱ్ఱెగా నయితి నేను
మిగులం బండిన పండు భూమిపయింబడును
స కంబుగ నన్నిట్లు జావనిండు.

చంద్రమౌళీ నీవు బ్రతికియుండి నా సమాధిపై నన్నుంగూర్చి యుటకంటె ప్పుడు నా కుపకారము సేయలేవు.

(చంద్రిక గుమాస్తా వేషముతో ప్రవేశించును)

రాజు—కాకాసుర పురమునుండి వాచాలుండుగారు పంపినారా?

చతు—చిత్తము, వాచాలుండుగారు తమకు నమస్కరించినారు.

(ఉత్తరమిచ్చును)

చంద్ర—నీవేల యంత యాతురతతోం గత్తి నూఱుచున్నావు?

చార్వా—ఆ దివ్యాంగనోరు మాంసముఁ గోయుటకా.

వసంత—జోటిచన్నులపైఁ గాదుగాని నీ శిలాహృదయముపైఁ జూచుచున్నావు. నీ లోహమునకైనను తుదకు తలవరిగండ్రగొడ్డలికైనను నీ క్రౌర్యమున కున్నంత వాఁడి లేదు. ఏవిధమయిన ప్రార్థనలు నిన్నుఁ గరగింపలేవా?

చార్వా—నీ చేతను గాదు

వసంత—ఛీ! నీయాయువు మట్టము కానూ! పశుప్రాయుఁడా! శునకసమానా! నిన్నుఁ బుట్టించినందుకు దేవు నననలె.

సీ. నమ్మకమున్నవు నక్షత్రనుంచున్న లేదన్న నిప్పుడు నాకుఁ గలిగె
దొల్లి నీ దుష్టాత్మ తోడేలు దేహంబు చేరినా నరహింస చేయుకతన
నుతిదీయఁబడుచుండె నరిచోటనుండియే తలపాత్ర నీ తల్లి కడుపు వేరి
నీ దుష్టదేహంబులో దూరి యీరీతి మానవాకృతితోడ మహికి వచ్చె
కావున నెనీదు కోర్కెలాకలిని గొన్న
బుట్టి తోడేలి కోరిక లనుసరించి
నరుని రక్తమాంసంబుల నరయుచుండె
గాక యింకేది హేతువీ క్రౌర్యమునకు.

చార్వా—ఈమాటలవల్ల ఫలము ద్దు కాదుగదా? ఈ కంఠశోషణ మెందుకు? కుట్టివాఁడా? నీ యతివాగుడుతనము మాన్పఁజాలుసుము లేదన్న నాకుఁ దగ్గదు. ఇక్కడ నేను చల్పుముల బట్టి నిలిచితిని.

రాజు—చిన్నవాఁడును విద్వాంసుఁడును నైన నొక న్యాయవాది సభవారివలన గౌరవింపఁబడుటకై కోరి యీయుత్తరము వాచాలుఁడుగారు వ్రాసినారు. ఆయన వచ్చినారా?

చతు—ప్రభువువారి సెలవునకై నిరీక్షించుచు నావల నున్నారు.

రాజు—పరమసంతోషముతో మనఃపూర్వకముగా రానిత్తము. మీలో నిద్దఱు ముగ్గురేగి సగౌరవముగా వారిని తోడితెండు. ఈలోపల వాచాలుడుగారి యుత్తరము సభవారు విందురు. (చంద్రమౌళి వసంతకుఁడు నిష్క్రమింతురు.)

(గుమస్తా చదువుచున్నాఁడు) మహారాజా! ప్రభువువారి యుత్తరము నాకందునప్పటికి నేను దేహస్వాస్థ్యము లేకయుంటిని. కాని మీరు పంపిన సేవకుఁడు వచ్చుటకే హేలాపురినుండి నన్నుఁ జూచుట కొక న్యాయవాది వచ్చియున్నాఁడు.

ఆయన పేరు సముద్యజ్ఞుఁడు చార్వాక సత్యకీర్తులకు జరుగుచున్న వ్యాజ్యమునుగుఱించి యాయనతో ముచ్చటించితిని మే మనేక గ్రంథములఁ బరిశీలించి నాయభిప్రాయ మాయనకుఁ దెలియఁజేయుచున్నాను. ఆయభిప్రాయ మాతని ప్రజ్ఞావిశేషములచే బలవత్తమయి ప్రభువువారి కోరికప్రకారము నేను రాని లోపము నాతఁడు నివారింపఁ గలండు. ఆతని ప్రజ్ఞావిశేషములు తెలుపుటకు నాకు వశముగాదు. ఆతని చిన్నతన ముఁబట్టి చిన్నచూపు చూడకుందురని నా యాశయము. ఏలనన నంతటి పిన్నప్రాయ మున నంతటి బుద్ధిమంతుని నెక్కడను చూడలేదు. మీ యనుగ్రహానుసార మాయనను జూడగోరుచున్నాను. పిమ్మట నాతని తెలివితేటలు ప్రజ్ఞావిశేషంబులు తమకే తెల్లములు కాఁగలవు.

రాజు—విద్వాంసుఁడగు వాచాలుఁడుగారు వ్రాసినది విన్నారుగదా. ఆప్రకార మంగీకరించితిమి. ఆయన దయచేసినారా ?

(న్యాయవాదిరూపముతో వసుమ ప్రవేశించును).

దయచేయఁడి. వాచాలుఁడుగారు పంపఁగా దయచేసినారా ?

వసు—చిత్తము. దేవా ?

రాజు—మీరాక పరమసంతోషము. తమ స్థాన మలంకరింపుఁడు.

వసు—(కూర్చొనును)

రాజు—ప్రస్తుత మీన్యాయసభలో జరుగుచున్న వ్యాజ్యమునుగుఱించి మీ రెఱుంగుదురా ?

వసు—ఆవ్యవహారము పూర్తిగా నెఱుంగుదును. అర్థకుఁ డెవ్వఁడు? అబోద్ధుఁ డెవఁడు?

రాజు—సత్యకీర్తి, చార్వాకుఁడు ముందునిలువుఁడు.

వసు—నీవేనా చార్వాకుఁడు.

చారా—చార్వాకుఁడే నాపేరు.

వసు—నా జ్ఞానస్వభావము మిగుల వింతగానున్న నీవు పత్రము ననుసరించు నోసల దే ప్రపంచములు నిన్నాటంక పెట్టనేరవు. నీ వీతని బారిపడితివిగదా.

సత్య—ఆత డాలా గనుచున్నాఁడు.

వసు—పత్రమున కొప్పుకొనియెదవా ?

సత్య—నే నొప్పుకొనియెదను.

వసు—అట్లైనను నింక బాగుండే దయచూపవలెను.

చార్వా—నేనే నిర్బంధ మీఁద దయఁజూపవలయునో సెలవిండు.

వసు—సీ. అవనీతలంబుపై నాకాశమందుండి చల్లనివర్షంబు జాలునట్లు
సద్దయాగుణమది సహజమై తనరారు బలిమి నెవ్వారికిఁ బట్టువడదు
దాత్రప్రతిగ్రహీతల ధ[illegible] లను జేయుఁ నద్వితీయముశక్తి యందు [illegible]
మనుజేశునకును పెట్టని కిటమనుచు భయమహి మైహికప్రాభవముల
దంబుఁజూపెడు రాజదండంబుకంటె
ధరమహత్తరమగుచు మాన్యమాన్య
హృదయసింహాసనము నధిష్ఠించియుండు
నట్టిదయ పరమాత్ము కళ్యాణగుణము.
తే.గీ. న్యాయకాఠిన్యగుణము దయారసప్ర
భావమున మార్దవము పొందఁబడిన కొలఁది
మనుజులబలంబె చూడంగ మహితగతిని
దైవబలమును బోలును దనరుచుండు.

ఓయీ బొద్ధుఁడా ?

మ. వినుమీ నీవాదము నాయెడమైనదయినన్ వీక్షింపుమీ మోక్షమున్
దనదౌ ప్రతిజ్ఞనుఁ జేసి యందుట యసాధ్యంబై దయాసక్తశ
క్తును జెందంగను గోరి యీశ్వరకటాక్షంబెప్పుడా సంచెదున్
జనుఁడా నీతిగ్రహించి మేలొనరులకున్ గావించుచుండవలెన్.

ఓయీ! నీవాదముయొక్క న్యాయకాఠిన్యమును మార్దవపఱచుటకై యింతసేపుఁ [illegible] ప్పతిని నీవాదము నీవు విడువనియెడల నీదేశపు చట్టమునను సరించి యాన్యర్థమునిచ్చి దీర్పు చెప్పవలసివచ్చును.

చార్వా—నాకర్థముజాడి. నా బరువు నేను మోసేదను. నాపత్రపు గడువుదాటినపిదప నాకు రావలసినది దయచేయ వేడెదను.

వసు—అతఁడు సొమ్మిచ్చివేయలేఁడా ?

చంద్ర—ఇదిగో. ఈసభలో ప్రతివాదిపక్షమున నేను చెల్లించుచున్నాను. రెండింతలు [illegible] దను. చాలనియెడల బదిరెట్లు. ఈయనకున్న నాచేతుల నరికింపు[illegible] కొట్టించుడు ఇప్పటికిని చాలనియెడల నింకశక్షయే ప్రధానము గాఁ జూపు[illegible]

స్పష్టముగును కాఁబట్టి.

ఆ. వె. కొద్ది యత్రమమునఁ బె మే లొాడఁగొర్వ
మార్వవయ్య యొక్క మాట న్యాయ
శాస్త్రవిధుల నిపుడు శా_ యయ్యెడు నీ పి
శాచమునకు వక్ర చర్యలు గి.

వసు—అట్లు సేయవలసుపడదు.

తే. గీ. మహిని నిర్ణీత శాస్త్రంబు మార్ప నెవని
తరము? ముందుకు నిది యుదాహరణమగుచు
రాజ్యమునఁ దప్పు లెన్నైనఁ బ్రభవమొందుఁ
గాన నీదేశ శాస్త్రంబు కదపఁబడదు.

చార్వా—ధర్మదేవతయే తీర్పులనువచ్చినది. జముగా ధర్మదేవతయే. చిన్నవయసులో నెంతో తెలివిగల తీరఁరివయిన నిన్ను నే నెట్లు గౌరవింపఁగలను?

వసు— య్యా! ఒక పత్రముఁ జూడనిమ్ము.

చార్వా—పూజనీయుఁడవగు నో శాస్త్రవేద్ధి! ఇదిగోనండి.

(అని పత్రమిచ్చును)

వసు—(పత్రము చూచి) చార్వాకా! నీసొమ్ము కు మూడురెట్లిచ్చెదమనుచున్నారు, అదిగో.

చార్వా ఒట్టు ఒట్టు స్వామిసాక్షి! నా మన క్షి ర ముగా నడుచువాడువసు? ఈధర్మపురియఁ తయు ధారపో ను నడువను.

వసు—అ యిన నింకెందుకు?

తే. గీ. పు గడువు గాటిపైఁ బడియెఁగాన
న్యాయశాస్త్రం ప తి ననుసరించి
జైనునకు సత్యకీర్తి వ ంబుఁగొని
పేరుమాంసంబుఁ గొన నధికారమబ్బె.

చా- కా? కరుణాపుండవుగమ్ము. నీసొమ్మునకు మూడురెట్లుపుచ్చుకొని పత్రము రద్దుచేయ ననుమతింపు-.

చారా—పత్ర కారము ముట్టినపుడు.

చ. జ నుతిఁ న్న రి శాస్త్రమెఱింగి యుదా ముం గను

గొనియెడు ధర్మశాస్త్రమునకుం బెను కంటకము వంటివాఁడవై
యొవరెదు మానవుం డెట్టి గుణయుక్తుల నెన్నిఁటిఁ బన్నియైన నా
మనమును మార్పలేఁడని ప్రమాణము చేసెద బుద్ధిలో దృఢత్వ!

నా ప్రయత్నమును బట్టి రావలసిన మాంసమే నాకుఁ గావలయును.

సత్యా—తీర్పును జెప్పుటకై మనస్ఫూర్తిగా సభవారిని వేడుకొనుచున్నాను.

వసు—అట్లయిన నింకేల? ఇదిగో! అతని కత్తి నీవక్షస్థలమునకు సిద్ధము చేయుము.

చార్వా—ఓహో! ఓహో! మేను న్యాయకర్త! [illegible]

వసు—పత్రములోనున్న దండనపద్ధతి శాస్త్రాభిప్రాయము [illegible] దగినట్లున్నది.

చార్వా—సత్యమే న్యాయప్రదాతా! బుద్ధిమదగ్రగణ్యా! నీయాకృతికంటె ప్రతిజ్ఞ యెంతపెద్దదిగనున్నది.

వసు—నీచొక్కా తీయుము.

చార్వా—అతని గుండెకే? పత్రములో నాలాగుననే యున్నది [illegible] ధర్మస్వరూపా? "అతని గుండెవద్దను" అని పత్రములో [illegible]

వసు—అవును. అలాగే. మాంసము తూఁచుటకు త్రాసు సిద్ధపఱచితివా?

చార్వా—నేను సిద్ధము చేసితి నిదిగో (అని త్రాసు చూపును)

వసు—తే. గీ. ప్రాణభయము రాకుండఁ [illegible]
[illegible] కట్టి కట్టును కట్టు [illegible]
చేతి సొమ్ము [illegible]

చార్వా— పత్రమందున్నా చెప్పం [illegible]

వసు—లేదు. పత్రములో లేదు. అయిన [illegible]? [illegible]

చార్వా—నాకెక్కడ [illegible] పత్రములో [illegible] లేదు.

వసు—వర్తకుఁడా? నీ [illegible] గలవా?

సత్యా—[illegible] చంద్రమౌళీ! [illegible] గౌఁగిలింపనీయుము. (అని [illegible]) [illegible]!

ఉ. [illegible]
[illegible]

డంచన తొంటి తిని నాయెటమార్చి మహోపకారమున్
గ్రందుగ భాగ్య ఐత యొనయొర్చిన దిప్పుడె చంపివేయుటన్.
నాకు దారిద్ర్యము సంభవించినపిదప నింత కఁగముగామరణమువచ్చుటమిక్కిలిమేలే.

ఉ. నీ తరుణీ లలామమును నే ప్రేమెయి నుంగూర్చిచెప్పి యే
రీ:ని నే గలించితినో ప్రేముడి నీపయి నెంత నింతునో
యీ తెఱఁగెల్ల నిక్కలుమ స్త్రీనిం దెల్పియుం జెప్పనిమ్ము సం
ప్రీతిని చంద్రమౌళికి సుమిత్రుండు గల్గెనో లేదొ కాంత నే.

నేమిత్రునిం బోగొట్టుకొంటినని నీవు విచారింపకుము. నీయప్పు నేను తీర్చితిని నేనును విచారింపను. ఇప్పు డీబాధ్యుని కత్తికొ - చెము లోతుగాం బోయినయెడల నేను హా దయపూర్వకముగా నిప్పుడే చె ంతును.

చంద్ర—సత్య శ్రీ!

ఉ. ణ సమానురాలయిన భార ను నేను వివాహమై నా
ణము భార యున్ మఱి పంచముగూడం దలంపనాకు నీ
ణముకంటె నెక్కు గు వస్తులు కావు త్యజింతు నన్ని యీ
పేసుంగుదిండి ని వ చి ట్టుటకున్ బలిరైన బ్బెటెదన్.

సు—నీభార యేయిక్కడున్నయెడల ఇట్లు చెప్పినందుకు సంతోషింపదుసుమీ.

వసం—తే.గీ. ప్రాణ మురాలు నాకు నాభా ర్యని మా
కేవలము కు యం డై కెరలు
యభిమతము మార్ప నే వేల్పునైన వేడ
నామె ఓ నైన నున్న మేలని తలంతు.

తు—ఆమె యి లేకు నంటెవికావున పరిపోయినది. లేకున్న నీ
కోరి యీపాటి గ హ ల ము కుం గానణమై పోవును.

చార — తి లో) పీ తా హిందువులు. ఇట్టివారే నాకూంతురును హిందు కాళ మ యే ప దేశ ుండు వాహమాడినను బాగుగా ను డిపోవును. (ప్ర ముగా అయా ! ... ము వ్య కాలయా నము చేయుచున్నాము. తీర్పు సాగని యు .

సు—ఆ కుని నేరమూ సము ది. శాస్త్ర మంగీకరించు చున్నది సభ రొప్పుకొ ... చున్నారు.

చార్వా- మిక్కిలి న్యాయమయిన తీర్పరి

వసు—ఆమాంసము గుండెదగ్గఱ కోయవలయును. శాస్త్రమిచ్చుచున్నది సభ వారంగీకరించుచున్నారు

చార్వా—తెలివిగల తీర్పరి. శిక్షఅయినది రా! సిద్ధముగానుండుము (అనినవ్వ కత్తిచెంతకేగి కత్తి అనుచున్నాఁడు)

వసు—కొంచెమునీవు తాళుము. ఇంకను చెప్పవలసియున్నది.

ఉ పత్రము నేరుమాంసమని స్పష్టముగా విశదీకరించుటన్

నె త్తురు బిందువైనను సిద్ధకారము లేదు గాపునం

బట్ఫలంబుగాఁగొనుము మాంసము; నెత్తురుచుక్కయైన చిందినన్

ధాత్రివిభుండు నీకొసఁగు దండనఁ నీదు చర స్థిరాస్తులన్.

వసు—మిక్కిలి తెలివైన తీర్పరి బొద్ధుఁడా! మాడు చూడు! మిక్కిలి న్యాయమైన తీర్పరి.

చార్వా—అదా శాస్త్రకలః

వసు—చట్టము నీవు చూడవచ్చును నీవు న్యాయముకై రొప్పుచుంటివి కాన నీవు కోరినదానికంటె నెక్కుడు న్యాయము కలుగఁగలదు

వసు—మిక్కిలి తెలివిగల తీర్పుకర్త మిక్కిలి న్యాయమైన తీర్పరి

చార్వా—అట్లయిన నా పత్రమునకు మూడురెట్లిప్పించి యీ పిలుచువాని విడిచిపెట్టుడు

చంద్ర—ఇదిగో నీసొమ్ము

వసు—తాళుము బొదునకు న్యాయమె తప్ప మరేమియును వద్దు తొందరపడకుము అతని దండనప నను రెం మాంసముతప్ప మరేమియు నీయఁబడదు

వసు—బొద్ధుఁడా మహా న్యాయవంతుఁడగు తీర్పరి సుమా! ఇంక నీవు మాంసము కోయుటకు సిద్ధముగా నుండుము

శా. కోయుము నేరుమాంసమునకున్ సరిపోయెడు మూర్ధనెత్తురు రా

నీయక, న్నమొత్తయిన పౌనఁ దగ్గిన పక్షగింజకున్

వేయునునేల? యొక్కతిల వెంట్రుకవాసియుఁ బ్రాసుకొన్న నీ

వాయువు నీదిమట్టమయి యాస్తి దివాణము పాలుచేసెదుంస

ం— ం వధర్మదేవతయే తీర్పుచెప్పుచున్నది బొద్ధుఁడా! నా దిక్కెవరు?

నీవు నాచేతఁ జిక్కినావురా ?

వసు—బొద్ధఁడా ! అలస్యమెందుకు ? నీపత్రపు దండుగ ప్రుచ్చుకొనుము

చార్వా—నే నిచ్చిన ఋణధనము నాకిచ్చి నన్నుఁ బోనిండు

చంద్ర—సి మగా నంచితి నిదిగో

వసు—సభలో బహిరంగముగా దిరస్కరించెను కాన తనికి కేవలము న్యాయ

ము పత్రము కావలెను

వసం—ధర్మదేవతయే బొద్ధఁడా ! నాకామాట సెర్పినందుకు నీవు నాకు గురు

సమానుఁడవు [illegible] వందనమా [illegible]

చార్వా—నే నిచ్చిన సొమ్మయినను నా కిప్పింపరా ?

వసు—నీచావున కొప్పుకొని మాంసము ప్రుచ్చుకొనవలసినదే కాని నీకు మనేమి

యు నీయఁబడదు

చారా —అదికూడా ప్రుచ్చుకొని యతనినే కాగుపడనిండు. ఇంక నే నేమియు

మాటాడక [illegible]

వసు—ఆ సము

ఉ॥ కాకుము కాకుమయ్య యిఁక కాళము పట్టెద చిక్కినావు బల్

మూళ తనానీవితని గూఢముగాఁ బహి ంగ పద్ధతిన్

గూలుప నెంచినావు సభకున్ బుజావరా ను నిన్ను జంపి భూ

పాలకుఁ డీతఁడున్ సగ్గొక భాగముఁగొందురు యావదాస్తియున్.

ఎందుచే ననఁగా.

తే॥ ఎవ్వఁడెన్నైన నొరుఁజంప నెంచినట్లు

ప్రుపపడెనేని వాఁడె — జంపఁబడును

వానియాస్తి రాజును [illegible] వాదియుఁ జెతి

స మ గొనదగు నీదేశ శాసనన

ఈ యపరా ము [illegible] రి యి అకె చె తిని. [illegible] ణము తీయబడునపే క్షమించు

ట ప్రభువువారి యు కా ము గ దు. కావున నిన్ను రక్షించుటకై పాన్టంగప

క్షమా [illegible] డికొనుము

వ ం—తే గీ వే కొనునీవు వురి పె [illegible] కొనఁగ

ఆస్తియంతయు రాజుపాలయ్యెనీకు

గతమ సురిత్రాటి కైన టికాణలేదు
ప్రభువు వేచి ంచి యురిదీయు వలయునిప్డు.

రాజు—మీ మా హృదయభేదములఁ గనిపెట్టుము నీవు కోరకయుండే నిన్ను క్షమించితిమి నీయాస్తిలో సగము సత్యకీర్తిది తక్కినసగము దివాణము పాలగను నీవు వినయముగా సంచరించితివేని ధన దండనతో సరిపెట్టుగను.

వసు—దివాణమునకు వచ్చినపాలు మీరట్లు చేయవచ్చును గాని సత్యకీర్తికి వచ్చు సభాగము మీరట్లు సేయ వలన పడదు.

భార్యా—ఇంకెందుకు. నాప్రాణము నాసర్వస్వము నైకొనుఁడు నా యపరాధము క్షమింపకుఁడు. నాయింటికాధారమయిన దాగిని ఓసివేసినప్పుడు నాయింటి కేమి దీస్కొనినట్లే. నా జీవనాధారమును మీరెప్పుడు తీసికొనిరో నాజీవముకూడఁ దీసికొనినట్లే.

వసు—సత్యకీర్తి ! నీ వేమి దయ చూపెదవు.

వస—దేవునిపేరు చెప్పి ధర్మముగా నో యురిత్రాడు జూచెదను

సత్య— . ప్రభువారికి సభవారి నే దెల్పు సంశయబు నన్నమ్మని ముచ్చెనిని
దయను నాకిచ్చిన దండుగయాస్తిలో సగము వీనికి నీయవలెనక
సగము నాయొ విశ్వాసంబుతో నుంచి యుంచియు వీనిపా నంతరము
వీ డెటుంగకయుండ వీనికూఁతునిఁ బెండ్లి చేసికొనినవాఁడు స్వంత
ఇందు కితఁడు కావలె హిందువుగను
ని దనంతరంబున వీని యాస్తి
కూఁతునకు నల్లునకు జెంద నా లమూల
మయిన దానంబు సేయంగ న లపింపు.

రాజు—అట్లు సేయుగలెను. లేదా యుదివరకు నే ను క్షమించుట రద్దుపరచి తలపి వచ్చెను.

బొద్ధుఁడా ! నీకు సమాధానమేనా ? ఏమనియెదవు.

భార్యా—నాకు సమ్మతమే.

వసు—ముసద్దీ ! దానపట్టా వ్రాయుము.

భార్యా—నాకు స్వస్థముగా లేదు. కావున నాకు సెలవు దయచేయుఁడు. ఇంటికనుండి దానపట్టాను పంపెదను. సంతకము చేసెదను.

రాజు— పోనిమ్ము. అట్లు చేయుము.

సుసం—నిన్ను హింసపెట్టగా మారుచ్చట కిట్టియు పురోహితు లుందురు. నేనే తీర్పరి కాకున్నను నీ సేవ నిన్నురి స్తంభముల కడకు గొనితేర మఱి పదిమంది నప్పగింతును.

(చార్వాకుఁడు నిష్క్రమించును)

రాజు—(వసుమతితో) నేడు మా వనమునకు విందునకై దయచేయఁగోరెదను.

వసు—నే నెంతో తొందరపనిమీఁద కాకాసురపురమునకుఁ బోవలయును. నన్ను మన్నింపుఁడు.

రాజు—మీకుఁ దీఱిక లేనందుకు విచారముగా నున్నది. సత్యకీర్తీ! ఈ న్యాయవాదినిఁ దగినట్లు సంతోషపెట్టుము. నీ వెంత యిచ్చినను చాలదనియే నా యభిప్రాయము.

(రాజు పరివారము నిష్క్రమింతురు)

చంద్రి—మహాత్మా!

తే॥గీ॥ ఇటు మూఁడువేల్మాడలు ఋణము చేసి
హానికరమైన దండుగలోఁ బడక
నేను నా స్నేహితుండును నీదు బుద్ధి
బలముచేతఁ దప్పక బైటఁబడితి మయ్య.

మరు పొందిన శ్రమకుఁ బ్రతిఫలముగా చార్వాకున కీయవలసిన మూఁడువేలమాడలు మఱే గైకొని మమ్ముఁ గృతార్థులఁ జేయుఁడు.

సత్య—ఇంతతోఁ దీరునదా? మేము నిరంతరము మీయెడల భక్తివిశ్వాసముల జూపవలసినవారమే.

సు—సంతోషమే పారితోషికము. మిమ్ము విడిపించినందుకు నాకెంతో సంతోషమైనది. నామనసు మునుపెన్నఁడిట్టి ద్రవ్యాపేక్ష కలదికాదు. నన్ను జ్ఞాపకముంచుకొనుఁడు. మీకు శుభము లగుఁగాక. నాకు సెలవు దయచేయుఁడు.

చంద్రి—మిత్రుఁడా! మిమ్ము బలవంతపెట్టవలసి యున్నది. ఈ సొమ్ము రుసుముగాఁ గాక మీయందు మమ్ము జ్ఞాపకముంచుకొనుటకైనను కృతజ్ఞతాపూర్వకముగా మే మిచ్చునది గైకొనుటకు బ్రార్థించెదను. నన్ను క్షమించి దీనిని నిరాకరింపకుఁడు.

సు—మీరు నన్నింత బలవంతపెట్టుచుండుట చేత నొప్పుకొనెదను. (సత్యకీర్తితో) మీ కౌఁగిలించుటకు మీ చేతులు దయచేయుఁడు. (చంద్రమౌళితో) మీరు దుఃఖ సంగ ప్రేమకు ఆనవాలుగ రమును దయచేయుఁడు. మీరు చేయి

వెనుకకుఁ దీసికొనియెడ లేని నాకు మరేమియు వద్దు. నాపై మీకింత ప్రేమ [illegible]
మీరు దాని నీయకపోరు.

చంద—అయ్యో! యీ యుంగరమా! ఇది మిక్కిలి స్వల్పము. దీని నిచ్చు
టకు నాకు [illegible]గుచున్నది.

వసు—నాకు దానియం దభిలాష కలదు కావున నా కదియే కావలెను. మరి
యొకటి నాకక్కర లేదు.

చంద—దీనివిలువకంటె దీనియందు వేఱొక యాధిక్యము కలదు. [illegible]
తిలో వెతకి తకి మిక్కిలి విలువయిన యుంగరము కొని తమ కిచ్చెద. ఇంతకు
నన్ను క్షమింపుడు.

వసు—వాగ్దానము చేయుటలో గల సాహసము వితరణమందు మీకు లేదు.
మీరు బలవంతపెట్టుటచే తీరా నేను నోరు తెఱచి యడుగగానే యిచ్చుటకు [illegible]
లేదంటిరి.

చంద—అయ్యో!

తే॥గీ॥ ఉంగరంబు నా సతిచేత నొసఁగఁబడియె
నామె నా వ్రేలఁ దొడగుచు నమ్మకుండ
బరుల కీయకుండఁగ సెడబాయకుండ
నెంచుకొని ప్రమాణంబు సేయించుకొనియె.

వసు—ఈమిషచే వనితలు పరుల కీయకుండఁ దప్పించుకొందురు. మీకు నా
కీయుంగర మిచ్చిన దుకు మీ భార్య మీపై పగసాధించునా? [illegible]
వివేకురాలును నా కృతజ్ఞత తెలియని గానుసై యుండదనెదను [illegible]
గా నుందురు గాక! (వసుమతి, [illegible] నిష్క్రమించును.)

సత్య—చంద మౌళీ! ఉంగర మిచ్చివేయుము. నీ [illegible]
యు, ఆతని యాజ్ఞయు, నాలోచించి నీ భార్య యొక్క [illegible].

చంద—వసంతకా! త్వరగా పరువెత్తి యాయువకుని కలుసుకొని [illegible]
రమిమ్ము. నీకు సాధ్యమయిన యెడ సత్యకీర్తి గృహమునకు [illegible]
త్వరగాఁ బొమ్ము (నిష్క్రమించును.)

సత్యకీర్తి—మన మిక్కడనుంచి పోవుదము [illegible]
వారి యూరి కేగుదము. (అందఱు నిష్క్రమింతురు.)

రంగము ౫.— వీధి

(వసుమతి, చతురిక సాధువేసములతో ప్రవేశించుచు)

వసు—చౌద్ధుని యిల్లెదో యడిగి యాతని కీ దానపట్టా చూపి సంతకము చేయించుము. నా భర్తగారు రాకముందు మనయింటికి రాత్రియే పోవుదము. ఈదాన పట్టా ప్రభాకరునకెంతో యనుకూలముగా నున్నది.

[వసంతకుఁడు ప్రవేశించును]

వసం—అయ్యా మిమ్ము బాగుగా గలిసికొంటిని. చంద్రమౌళిగారు పర్యాలోచనమీఁద నీ యుంగరము పంపినారు. నేఁడు విందునకు దయచేయ వేడినారు.

వసు—విందునకు వచ్చుటకు వీలులేదు ఈయుంగరము వందనపూర్వకముగా గ్రహించితినని నాప్రియ సంగతి యాయనతో మనవి చేయుఁడు. ఈకుర్రవానికి రూప్యమిమ్మని సెలవిచ్చుడు.

సం—అలాగే

చతు—అయ్యా! మీతో మాటలాడవలసియున్నది (వసుమతితో) ఎల్లప్పుడుం దనకొఱకై యాయనచేఁ బ్రమాణము చేయించుకొనిన యుంగరము నాకిచ్చెద రేమో చూచెదను


వసు—(చతురికతో) అలాగుననే చేయుము. ఈయుంగరములు పురుషులకే యిచ్చితిమని వారిచే బలికింపుము. వారి నెదిరించి ప్రమాణములపై ప్రమాణము చేయుదము. త్వరగా నేర్పుము. నేను నెక్కడ నేచియుందునో నీ వెఱుఁగుదువు.

చతు—చిత్తము అయ్యా దయచేయుండి. ఆయన యిల్లు చూపించుండి.

అందఱు నిష్క్రమింతురు.

ఇది ఆచంట సూర్యనారాయణరాజుచే నాంధ్రీకరింపఁబడిన

వసుమతి యను నాటకములోని చతుర్థాంకము.



శ్రీరస్తు

వ సు మ తి.

పంచమాంకము.

[ప్రదేశము—వసుమతీగృహారామము.
పద్మిని, ప్రభాకరుఁడు ప్రవేశింతురు]

ప్రభా—తే॥గీ॥ పండువెన్నెల కాయుచునుండె; మలయ
మారుత కరస్పర్శనమున భూరుహములు
చొక్కి మేను మఱచియున్న ఫక్కినవియు
చప్పుడేమియుఁ జేయక యొప్పుచుండె॥

ఇట్టిమనోహరమగు రాత్రియందె మునుపొకఁడు కోటగోడల నెక్కి గుడారమున నిద్రించుచున్న యొక కాంతామణికై నిట్టూర్పు పుచ్చెను

పద్మి—ఇటువంటి రాత్రినే యొక్క కాంతామణి సింహపుజాడఁ గని వెఱచి మంచుబిందువులచే దడిసిన పచ్చికపై పరుగెత్తినది.

ప్రభా—ఇటువంటి రాత్రియందు తన విటకాని సంకేతస్థలమునకు రమ్మని సముద్రపుటొడ్డున నిలిచి గడ్డిపరకతో నొకకాంత సంజ్ఞచేసెను.

పద్మి—ఇట్టిరాత్రులయందే వృద్ధుఁడగు భర్తను తరుణవయస్కునిఁ జేయుటకు మూలికల నొక కాంత పాకము చేసెను

ప్రభా—తే॥ ॥ పద్మినీకాంత తన భాగ్యవంతుఁడైన
తండ్రి నెడబాసి యిలువీడి ధర్మపురిని
దాఁటి మోహవార్ధి మునింగి దొంగవలెను
నరయ నిట్టిరాత్రి మహేంద్రపురినిఁ జేరె॥

పద్మి—ఇటువంటిరాత్రియందే ప్రభాకరుఁడామెకడ నెన్నో బాసలుచేసి యింగదీసికొని మాయచేసి మ్రుచ్చిలిపోయెను.

ప్రభా—తే॥గీ॥ పద్మినీకాంత గయ్యాళివలెనె తనదు
నధిపతినిజూచి యుల్లసమాడుచుండ
గౌరవముతోడ దానిని కాదటంచు

ప్రీతి క్షమియించె నీ రాత్రినె వెలంది

పద్మి—ఎవ్వరును రాకుండిన నిట్టి సరససల్లాపములతో తెల్లవారనిత్తురుగా ఎవ్వరో వచ్చుచున్నట్లున్నది.

[భద్రుఁడు ప్రవేశించును]

ప్రభా—ఇంత నిశ్శబ్దముగానున్న రాత్రి నింతత్వరతో వచ్చువారెవ్వరు?

భద్రు—ఒక మిత్రుఁడు.

ప్రభా—మిత్రుండా! ఏమిత్రుఁడా! నీపేరేమి మిత్రుఁడా?

భద్రు—నాపేరు భద్రుఁడందురు. పుణ్యస్థలములఁ సేవించి సాష్టాంగనమస్కారములు చేసి నాయమ్మగారు తెల్లవాఱకమునుపే యిచ్చట నందురని వార్త తెచ్చితి.

ప్రభా—ఆమెతో నెవ్వరువత్తురు?

భద్రు—ఎవ్వరులేదు. ఒక సన్యాసినియు, ఆమె చెలికత్తెయు. అయ్యగారు వచ్చినారా?

ప్రభా—అయనరాలేదు. ఆయనగూర్చి వర్తమానములేదు. పద్మినీ! లోని బోవుదము. గృహయజమానురాలు వచ్చుచున్నది కాన గౌరవార్థముగా నిం నలంకరింతము.

[గోపాలదాసు ప్ర॥]

గోపా—ఓరీ! ఒరీ! హాం! హాం! ఓరీ!

ప్రభా—ఎవ్వరు?

గోపా—ఓరేయి! పద్మినీప్రభాకరులనుఁ జూచితివా?

ప్రభా—ఆ కేక లెందుకు? యిక్కడ నే నున్నాను.

గోపా—ఒరేయి ఎక్కడ?

ప్రభా—ఇక్కడ!

గోపా—మంచి వర్తమానములతో నాయజమానుడుగారి వద్దనుండి నౌకరు వచ్చినాడని చెప్పు. తెల్లవారకమును పాయన యిక్కడుందురు. (నిష్క్రమించును

ప్రభా—ప్రియురాలా! లోనికిఁ బోయి వారిరాక నిరీక్షించి యుండ నవసరము లేదు. లోని కేల బోవలయును? ఈభద్రుఁ డేగి యజమానురాలు వచ్చుచున్న దని చెప్పి సంగీతమునకుఁ దగిన సాధనములఁ గొని తెచ్చును.

(భద్రుఁడు నిష్క్రమించును

ఈవెన్నెల యొంతో మనోహరముగానున్నది. మన మిక్కడనే కూర్చుండి శ్రవ
ణానందకరముగా వాద్యముల విందము ఈచక్కని రాత్రియు ఈనిశ్శబ్దత్వమును సం
గీతమునకు వాద్యమునకు మఱింత వన్నె తెచ్చుచున్నవి పద్మినీ ఇక్కడనుండి చూడుము

తే॥గీ॥ ఇందనంపుబంగారున గూర్చినట్టి
మేలుజాతి వజ్రములు మెఱయునట్లు
చదునుగానున్న చక్కని చదలునందు
మెఱుపు కాంతుల తారలు మెరయుచుండె.

కాంతామణీ! కొందఱి మతానుసారముగా మనము చూచుచుండు గ్రహములు
మిచుట్టును పరిభ్రమణము సేయునపుడు పాడెడు సంగీతము నిర్జరులగు దేవతలు
వణానందకరముగా విని యానందింతురు. కాని కేవలము నాశనాకరమగు దేహాగా
రమగు మనము విని యానందింపలేము.

[వాద్యగాండ్రు ప్రవేసింతురు]

రండి చంద్రాధిదేవతను స్మరింపుడు మాయజమానురాలికి వినంబడునట్లు వాద్య
లు వాయించి మంగళధ్వనులతో నామెను లోనికిం గొనిరండు.

పద్మి—ఎంతటిమనోహరమగు గానము విన్నను నాకు సంతోషము పుట్టదు.

ప్రభా—నీవును సంగీతమును విడిచిపెట్టుటయే కారణము. పోత్రపు పసుపం
నుగాని మచ్చికచేయబడని గుఱ్ఱపుపిల్లనుగాని చూడుము. వానినిం గట్టిన అంకె
వేయుచు సకిలించుచు గందరగోళము చేయును అట్టివానికైనను, వాద్యధ్వనిగాని
సంగీతముగాని చెవినింబడిన కదలక శ్రవణానందకరముగా విని మోటుతనము వీడి
సాధుత్వము వహించును. ఇదే సంగీతమందలి మంచిశక్తి. కాళిదాసంతటి కవిశ్రేష్ఠు
లు, పర్వతములను, ప్రవాహములను నున్నవి యున్నట్లుగా వర్ణింపంగలరుగాని నా
సృష్టినే మార్చును.

క॥ గానము పాడక యుండను
గానముచే మనసోకిం కరుగకయున్నన్
ఓ నలినాక్షీ యాతడె
తానిపుణుడు ద్రోహచౌర్య తంత్రంబులకున్॥

వానియొాచన లంధకార బంధురమగు రాత్రినలె నింపుగా నుండవు. వానిప్రేమ
తుచ్ఛమైయుండును, అట్టివాని నెవ్వరు నమ్మరు ఆహా సంగీతము వినుము.

[దూరముగా వసుమతీ చతురికలు ప్రవేశింతురు].

వసు—ఆదీపము మా భవనమున వెలుగుచున్నది. దాని వెలుతు రెంతదూరము వ్యాపించుచున్నది! ఇట్లే దుష్టప్రపంచములో మంచికార్యము కూడ ప్రకాశించును.

చతు—వెన్నెలకాయుచుండిన దీపప్రశోభ యేమి యుండును?

వసు—నిజమే. అట్లే గొప్పమహిమ తక్కువదాని మఱుగుపఱచును. రాజప్రతినిధి రాజుచెంత లేకున్నంతవఱకు రాజువలెనే ప్రకాశించును. పిదప వాని పని యుత్త్రదే చిన్ననది సముద్రములో కలిసి నశింపదా? ఆహా! సంగీతము.

చతు—దేవీ! అది నీగృహమందు వాయింపఁబడు వాద్యమే.

వసు—అభినవేశములేనిది యేదియు నింపుగా నుండదు. ఆగానము పగటివేళకంటె రాత్రి మఱింత యింపుగా నున్నదనుకొనియెద.

చతు—దేవీ! నిశ్శబ్దత్వముచే దాని కాయందము వచ్చినది.

వసు—శ్రద్ధగా వినకున్న భరతపక్షికూఁత వలెనే కాకికూఁతయు నుండును. పగలన్ని పిట్టలతో బాటు పిగిలిపిట్ట కూసినను శ్రావ్యముగా నుండదు. కాలానుగుణముజట్టియు స్థితిగతులనుబట్టియు నేకార్యమునకైన వన్నెవచ్చి స్తుత్యర్హమగును. ఉండుండుము. చంద్రుఁడు గ్రుంకుచున్నాఁడు (సంగీతము మానివేసెదరు.

ప్రభా—వసుమతీ కంఠనాదమువలె నున్నది. లేక పొరపాటుపడితినా?

వసు—కోయిల కంఠస్వరము గ్రుడ్డివాఁడైన గుర్తెఱుఁగునట్లు ప్రభాకరుఁడు నన్నెఱుఁగును.

ప్రభా—దేవీ! నీకు స్వాగతము.

వసు—మాయుభయుల భర్తల క్షేమమునకై ప్రార్థించుచుంటిమి. మావాక్యముల ప్రకారము జరుగును గాక! వారు వచ్చినారా?

ప్రభా—లేదు కాని వారు వచ్చుచున్నారని దూఁత చెప్పినాడు.

వసు—చతురికా! లోని కేగి మన ఏకులతో మన మిక్కడలేని సంగతి బయలుపు రాచ ఫ్ఫుము ప్రభాకరా? ... పద్మినీ నీవుకూడ.

(తెఱలో ్వనులు)

ప్రభా—అమ్మా! నీభర్త చ్చుచున్నాఁడు గో నగారమ్రోత. మేము కొం

డెదము ప్పను, భ ము

వసు—మబ్బువేన పగటిపూటవలె రాత్రి యున్న.

[వసంతకుఁడు, చంద్రమౌళి, సత్యకీర్తి అనుచరులు ప్రవేశింతురు]

చంద్ర—ఆ॥ వె॥ స్వచ్ఛకాంతి వెలయు భానుఁడు గ్రుంగంగ
రా త్రియనఁ జాల జిత్రముగను
భామ ! నిన్నుఁ జూడఁ బశ్చిమగోళార్థ
రాసులకును బోలెఁ బగలె మాకు॥

[ఆ॥ వె॥ నెలకు నొక్కనాఁడు వెలుగును చంద్రుండు
పూర్ణకళలతోడఁ బొలుపుమీఱ
భామ నిన్నుఁ జూడఁ బ్రతిరాత్రియును మాకు
పున్నమవలెఁ దోఁచి చెన్నుమీఱు॥]

వసు—మీకాానందాస్పదురాల నయినను చులకనగా జూడకుందురు గాక! చుం...
కగుణముగల భార్య భ ...కు భారముగా నుండును. మీకట్లు నే నెప్పు డుంపకుండు...
నుగాక! మీకు స్వాగతము నాథా ?

చంద్ర—ప్రాణేశ్వరీ!

ఆ. వె. శుభము కలుగు గాక సుందరీ ! యీతఁడె
సత్యకీర్తి ప్రాణ సఖుఁడు నాకు
నెంతొ ప్రేమ తోడ నితనిఁ జూచుచునుందు
గౌరవింపవలయు ఘనముగాను.

వసు—ఆయన మీ నిమిత్తము చిక్కులుపడిరి కావున మీ రాయన కెంతయైన
...ద్ధులే.

సత —అవి యన్నియుఁ దొలంగినవి కావున నింక వాని నెంచనేల ?

వసు—అయ్యా ! తమరాకచే మాగృహము పావనమయినది. కార్యములలోఁ
గాన్పింప వలయునుగాని మాటలతో నేమి ప్రయోజనము.

(వసంతకు డు చతురిక వేరుగా మాటలాడుదురు)

వసం—చంద్రుని తోడుగ ఁ జెప్పుచున్నాను. న్యాయవాది లేఖరి కిచ్చితిని.
...న్న న్యాయముగా నెపపెట్టుచున్నావు నీ యుంగర మిచ్చినందుకు నీమనసు చాల
నొ... నది కావున నా యుంగరము గైకొనినవాఁడు గతించినను నేను చింతింపను.

వసు—అప్పుడే కలహామా ? సమాచారమేమి.

వసం—తే. గీ. "నన్నుఁ బ్రేమించు న న్విడ నాడఁబోకు"

మనుచుఁ బైని జెక్కఁబడియు నామెచేత
నొసఁగఁ బడిన బంగారంపు టుంగరమునకుఁ
బోలుచున్నది పుట్టమె మునిఁగినట్లు

చతు—దానిపై వ్రాయఁబడిన వ్రాతకా? దాని విలువకా? నేను దానిమీకిచ్చి నప్పుడు ఆమరణాంతము దానిని మీరు ధరించి తుదకు సమాధిలోఁ బెట్టుకొనుటకై ప్రమాణము జేసితిరే, నానిమిత్తము కాకపోయినను మీరు చేసిన ప్రమాణముపై నయిన నాదరముంచవలదా? న్యాయవాద లేఖరి కిచ్చినారా? లేదు. దైవమెఱుంగ-డా మొగముపై నెన్నఁటికి శ్మశ్రువుదయింపని లేఖరికిచ్చితిరి.

వసం. ఆతనికి వయస్సు వచ్చి పెద్దవాఁడయినచో నవి రాఁగలవు,

చతు—ఆ! స్త్రీ పురుషుఁడయి .

వసం—ఆకుఱ్ఱవానికి నా చేతితోనే నిచ్చితిని. పొట్టికుఱ్ఱవాఁడు. నీయంత పొడుగుండును. న్యాయవాది లేఖరి రుసుముగా నడుగఁగా నివ్వకుండ నుండలేక పోతిని.

వసు—మోమోటమి లేకుండఁ జెప్పెదను నీదే తప్పు నీభార్య నీకిచ్చిన ప్రథమాభరణము నీ శరీరమునకు నీయొద్ద నుండవలసినదే. ఎన్నఁటికి కెడబాయకుండునట్లు ప్రమాణము చేయించుకొని నా ప్రాణేశ్వరున కొక యుంగరమిచ్చితిని. ఇక్కడనే యున్నారు అడుగుము ఈ ప్రపంచమంత ధారపోసినను దానిని విడుతురా? వసంతకా? నీవు నిష్కారణము నీభార్యకు మనోవ్యాధి తెచ్చిపెట్టితివి నాకే యిటులట్టు మయినచోఁ బిచ్చియెత్తిపోవుదు.

చంద్ర—(తనలో) నాయెడమచేయి కోసివేసికొని యుంగరమును రక్షించుకొనుటలోఁ దెగిపోయినదని తప్పించుకొన్న బాగుగా నుండిపోవును.

వసం—చంద్రమౌళిగారు తన యుంగరము న్యాయవాది కిచ్చిరి నిజముగా దానికిఁ దగినవాఁడు. ఆయన లేఖరి కొంతవాసిగాఁడు గనుక రుసుముగా నాయుంగరమిచ్చితిని ఆయుంగరములు తప్ప మఱి వేనిని వారు కోరరైరి.

వసు—నాథా! ఏయుంగర మిచ్చినారు? నేనిచ్చినది కాదుగద,

చంద్ర—తే. గీ. నేను చేసితి తప్పు దానికిని లేదు
గానొక యసత్యమునుఁ జేర్పఁ గలుగునెడల
నే నదేమి యెఱుఁగనని నిబ్బరముగ

జెప్పవలసియుండను సభసీగహాక్షి.

నీవు చూచుచుంటివి. వ్రేలిని యుంగరములేదు.

వసు—నీది నిజమయిన హృదయము కాదు. నాయుంగరమునుఁ జూచునటుల నేను మీభాగ్యము గాను.

చతు—(వసంతకునితో) నాయుంగరముఁ జూచుదాఁక నేనును మీకటులే.

చంద్ర—వసుమతీ కాంతారత్నమా?

సీ. ఈవెతింగినయెడ నేమహోత్సవము నే నొసఁగియున్నాడనో యుంగరంబు
ఈవెతింగినయెడ నెవ్వాని కొఱకు నే నొసఁగియున్నాఁడనో యుంగరంబు
ఈవెతింగినయెడ నేమి కార్యార్థమే నొసఁగియున్నాఁడనో యుంగరంబు
ఈవెతింగినయెడ నెంతయిష్టములేక యొసఁగియున్నాఁడనో యుంగరంబు
అల్ల యుంగరమేతప్పు నన్యమేది
వద్దు వద్దని యాన్యాయ వాది యనుట
నీవెతింగిన యెడనింత నీకు నిపుడె
కినుక నాపైనిఁ దగ్గకుండు నెలతాంగి.

వసు—ఆయుంగరము యొక్క యోగ్యతమీ రెఱింగి యున్నను ఆయుంగర మిచ్చిన కాంతయొక్క యోగ్యతతో సగమైన మీ రెఱిగి యున్నను, ఆయుంగరము ధరించిన మీకు గలుగు మర్యాద నెఱింగియున్నను, ఆయుంగరము మీరు విడువకయే యుందురు. వివాహ సమయములో భార్యచే నొసఁబగఁబడిన యుంగరము మీరు పట్టుదల గానీయ నప్పుడే మూర్ఖుఁడు దానినే యిమ్మని యడుగఁగలఁడు? దేనిని నమ్మవలయునో చతురిక తెలిపినది. నాప్రాణముతోడు. నిజముగా నాఁడుదే యా యుంగర మందుకున్నది

చం. ద—కోమలీ!

తే. గీ. ప్రాణ మిత్రుని కాతఁడు ప్రాణమిచ్చి

పాఠాంతరము.

ఉ. ఎవ్వానిఁగూర్చి యెవ్వనికి నెందుకు నుంగర మిచ్చినాడనో
యవ్వర దీబబుండు తనకాభటు వేయిడఁ బట్టు పట్ట నే
నెవ్విధి నీయ కెంతటి యనిష్టముతో భటువిచ్చినానో నీ
వవ్విధి యంతవిన్న జల జానన కోపము వీడఁ దగ్గెడున్,

న్యాయవాది నిరుత్సాహుఁ డైచనంగ
నొకట భటువీయ నన్నను పిదపసిగ్గు
పడి కృతఘ్నుఁ డనుజడిసి పంపినాఁడ.

చ తొలుత నొసంగకుండినను తోయరుహానన మూడు వేల మా
డలుగల మూటనీయఁగఁ గడంగిన వద్దని న్యాయవాది కా
వలయును నాకు నుంగరమని పట్టును బట్టఁగ విచ్చినాఁడ నే
కలికికి నీయలేదు మృష కాదిది చెప్పెద నాత్మసాక్షిగన్.

ప్రియసఖీ! నేను కృతఘ్నుఁడనైన నీయుంగరము నాచేతనుండదే. కాని నే నట్లొ పించుకొనుట నాగౌరవమునకుఁ దగినది కాదు. నన్ను క్షమింపుము. దీపపు వెలుతురు సాక్షిగాఁ జెప్పుచున్నాను నీవే యక్కడనుండినయెడల న్యాయవాది కా యుంగ మిమ్మని ప్రోత్సహించి యుందువు.

వసు—ఆ న్యాయవాది నాయింటికి కెన్నఁడును రావద్దు. నానిమిత్తము దాల్చెద నని మీరు ప్రమాణము చేసిరి, దానిని నే నెంతో ప్రేమించితిని. దానినే యాతఁ గైకొనెను. మీవలె నేనును సాహసికు రాలనగుదును, నాదగ్గఱ నుండునదేది కోరిన లేదనను.

చతు—వాని గుమస్తాను నేను నన్ను మీరేలాగు నారక్షకు నన్నె విడుతురో జాగ్రత్తగా ఆలోచించుకొనుఁడు.

వసం—ఆలాగు చేసెదవా? ఆగుమస్తాను నాకుఁ దొరకనీయకుము. దొఱ నట్లయిన నాతని వాని చారిత్ర భంగము చేసినవాని నగుదును.

సత్య—ఈతగు లన్నిఁటికిఁ గారకుఁడను నేను.

వసు—అయ్యా! మీరు చింతింపకుఁడు. మీ రెప్పుడును సమ్మానార్హులే.

చంద్ర—చ సరియగు సూక్ష్మరూపమున స్పష్టము నాదగురూపుదాల్చి సుం
దరముగు నీ శా నయన బులుతోడు ప్రమాణవైఖరిన్
వరసఖు లింతమ ది వినఁ బల్కెదఁ బ్రోద్భల కారణంబుగా
చేగిన యట్టి నేరము ప్రసన్నమతిన్ క్షమియింపుమానినీ.

వసు—ఆదియే ప్తి నుంచుకొనుఁడు. నారె డుకన్నులలో మీరు రెండువి మాలుగా గన్పించుచున్నా . ంటి కొ రూపుగా గాన్పింతు . మీమీఁ నే యొ పెట్టుకొనుఁడు. మంచిప్రమాణమగును.

చంద్ర—అదికాదు వినుము. ఈతఫు నుక్షమియింపుము. ఇంక ముందెన్నఁడును
ోఁ జేసిన ప్రమాణము తప్పనని యా...సాక్షిగాఁ బ్రమాణము సేతును.

సత్య—(వసుమతితో)

క ఈతని ఋణముఁ బునకు నే
బ్రీతిని నామేను కొదువఁ బెట్టితి సుమ్మీ
యోతరుణీ భటువుఁ గొనిన
యాతని మూలమున గాని హానియొకఁ లగుఁజే.

నీప్రియవల్లభుఁడీసారి యుద్దేశపూర్వకముగా బ్రమాణము మీఱకుండుటకై నాప్రా
మే కొదవ పెట్టితిని.

వసు—అలాగయిన నీసారి మీరు పూఁచీపడి యీయుంగరమిచ్చి మొదటిదాని
ంటె నెక్కుడు జాగ్రత్తగా నుంచుకొమ్మనుండు

సత్య—చంద్రమౌళీ! ఈయుంగరము జాగ్రత్తగా నుంచుకొనుటకుఁ బ్రమాణ
సేయుము.

చంద్ర—దైవసాక్షిగా (ఆశ్చర్యముతో నేను దీనినే నా యువాది కిచ్చితిని.

వసు—నాథా క్షమింపుము. అతఁడు ని నాకిచ్చినాఁ

చతు—(వసం తునితో) నన్ను క్షమింపుము. ఆనా యువా కడ నుండు బొట్టె
ఁడగు లేఖరి నా ది యిచ్చెను.

వసు—మీరంద ఆశ్చర్య మగ్నులయిరి. ఇదిగో యుత్తరము, మీకు దీటికకలి
నప్పుడు చదువుకొనుఁడు వాచాలుఁడుగారు పంపిరి. అందు వసుమతియే నా యు
దియనియు చతురిక లేఖరియనియు మీరు గ్రహింతురు. ఈయంశమును ప్రభా రుఁ
ధ్రువపఱచును. మీవెనువెంటనే నేనును బయలుదేఱి మీకంటెముందుగావచ్చితిని
ింకను లోనికి పోనేలేదు సత కీర్తి! మీకు మేలగుఁగాక. ఈయుత్తరము త్వరగాఁ
ంచుకొనుఁడు. మీ శుభవ ానము గలదు. మీయోడలు మూడు మాతాత్తుగా
ముతో నాకారత స్థానముఁ జేరినవని యిందు వ్రాయంబడియె. ఈయుత్తరము
చేతిలో నెట్లుపడెనో మీకుఁ దెలుపను.

సత్య—నాకు నోట మాటరాకున్నది.

చంద్ర—నీవేనా న్యాయవాదివి పోల్చుకొన లేకపోతిని.

వసంత—నీవేనా లేఖరివి. నేను పోల్చుకొనలేదు.

సత్య—తే. గీ. చాన! నీదు ప్రజ్ఞావిశేషంబుచేత
ప్రాణ జీవనఁబులు నాకుఁ బ్రాప్త యెన్యె
నోడ్డుచేరె నౌకలనుచు సు రము
వ్రాయఁబడియు డెఁ చదివితి ప్రమదమునను.

వసు—ప్రభాకరా? నాలేఖరి కొక సువార్త తెలుపును.

చతు—రుసు మక్కఱలేకయే వార్త తెలిపెదను చార్వాకుఁడు గతించినపిదప

వానికంటు యావదాస్తియు నీకును నీప్రియసతికి నిచ్చుటకు వ్రాసియిచ్చిన దాన పత్రమిదిగో.

ప్రభా—కాంతా! మంచులాదా? ఆకలిగొన్నవారికి మృష్టాన్న భోజనమిడితి.

వసు—ఉచితము మాసుచున్నది జరిగిన యంశములు మిమ్మాశ్చర్య మగ్నులగా జేయుటచే నమ్మజాలకుండిరి. మామలలోని కేసుచుముఠంబు మీసందేహముల నడుగు మేము విశ్వాసపాత్రముగా నుత్తరము లిత్తుము

వసం—మంచిది ఇంక నేను బ్రతికి నంతకాలము చతురికాదత్తమగు నుంగరమును జాగ్రత్తగా దాచుటకు తప్ప మఱి దేనికి భయపడను.

× చ. అనని పసుస్తజంతువుల యాయువు కొల్చెను కంచమోయనన్
భువిని సమస్త జీవములు పుట్టుటకున్ బెరుగన్ నశింప హే
తువగుట దర్శనంబున గుతూహలమిచ్చెడు దైవమోయనం
గవరలు లోకబాంధవుడు కన్నుల పండువుగాంగ దోంచెను.

చంద్ర పరంగ సమస్తజంతువులు సాంధులుకాగ నశించునా సుమే
సరకుగ చెల్లిదంపు నలి చాయయె ముందుగ వచ్చుధూమమే
పసిగిడు కాలమా జాగబండికి గట్టిన యంత్రమోయనన్
బరగెడు సూర్యుడు ఙగముల పండువుగా నుదయించెదూర్పునన్.

సత్యా. ఇంతలును గ్రమ్మిలోకముల కెంతో చీకాకుగ నుండునట్టి రాతిరి గలియింప భానుండూలు తేజముతో నుదయించు మన్నలున్
వివిధ నానొక్క మొగి పెక్కువిపత్తులు రాంగగల్గు దుర్భరమగు వేదనాభరము బాయుమురం బుదయించు చుండెడిన్.

ఇది ఆచంట సూర్యనారాయణరాజుచే సాంధ్రీకరింపబడిన
వసుమతీ నాటకములోని పంచమాంకము

× గ్రంథమున లేనివి.



సమాప్తము.

